WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం, మార్చి 25, 2024 | సంపుటి - 20 | సంచిక 194 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



## ఉత్తర తెలంగాణలో ఎండల తీవ్రత

### అడుగంటుతున్న భూగగర్భ జలాలు

ఆదిలాబాద్, నినాదం న్యూస్ :
ఎండల తీవ్రత పెరుగుతుండటంతో... ఉత్తర తెలంగాణ ప్రాంత వాసులు ఎండలకు భయపడుతున్నారు. పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ప్రజలు వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. మరోవైపు ఎండలు మండుతుండడంతో భూగర్భ జలాలు ఆవిరవుతున్నాయి.

## కత్తులు నూరుతున్న పార్టీలు

తెలంగాణలో టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దూకుడుగా తమ రాజకీయాలకు పదును పెడుతున్నాయి. ఎవరికి వారు పరస్పర విమర్శలతో వ్యూహ రచనలకు పూను కుంటున్నారు. ప్రత్యర్థులకు ఆలోచనలకు అందకుండా వ్యూహాలు రచించేస్తున్నారు.

02

### పరస్పర విమర్శలతో వేడెక్కిన తెలంగాణ

### రేవంత్ పాలనాతీరుపై ప్రజల్లో భరోసా

**హైదరాబాద్:** బిఆర్ఎస్ లక్ష్యంగా బిజెపి, కాంగ్రెస్ విమర్శలకు దిగుతున్నారు. గతంలో పదేళ్ల బిఆర్ఎస్ పాలనా పాపాలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అదే అస్త్రం కాబోతున్నది. అయితే గత వందరోజుల పాలన తీరు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంది.



## ఎన్నికల వేళ ఖాకీ పెద్దల పహారా

### పలు సరిహద్దు జిల్లాల బాధ్యుల ప్రత్యేక సమావేశం

**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి, మార్చి24(నినాదం న్యూస్):**

తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆయా రాష్ట్రాల ప్రభావిత సరిహద్దు జిల్లాల పోలీసు బాసులు అలర్టయ్యారు. మహారాష్ట్ర, తెలంగాణ, ఛత్తీస్ ఘడ్ పోలీసులు ఆయా రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులతో మహారాష్ట్రలోని గడ్చిరోలి ఎస్పీ క్యాంపు ఆఫీసు నందు ఐజి అంకిత్ గోయల్ , గడ్చిరోలి, సిపి రామగుండం, ఐజి, ఎం శ్రీనివాస్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా మావోయిస్టుల కదలికలు, సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి, ముఖ్యంగా మావోయిస్టుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి సంబంధిత సమాచారాన్ని పరస్పరం చేరవేర్చుకోవాలని నిర్ణయించారు. ఫలితంగా మావోయిస్టులను కట్టడి చేయడం సులభతరమవుతుందని తద్వారా ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించవచ్చని సంబంధిత అధికారులతో చర్చించి తగిన సూచనలు చేసారు . రామగుండం పోలీస్ కమిషనర్ , భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే , ఆసిఫాబాద్ ఎస్పి , మంచిర్యాల డీసీపీ రామగుండం నుండి హెలికాప్టర్ ద్వారా సమావేశానికి హాజరయ్యారు.

తరువాయి 2లో..

## వన్యప్రాణుల వేటగాళ్లకు ఆట

### యమపాశాలవుతున్న విద్యుత్ తీగలు

### వేటగాళ్ల ఆగడాలకు బలవుతున్న అమాయకులు - వన్యప్రాణులకు కరవైన రక్షణ

వేటగాళ్ల అత్యాశ ప్రజలకు ప్రాణ సంకటంగా మారుతోంది. అధికారుల నిఘా లోపాన్ని అసరాగా చేసుకుని వేటగాళ్లు సాగిస్తున్న అక్రమ కార్యకలాపాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. వన్యప్రాణుల వధ కోసం వేటగాళ్లు వేస్తున్న విద్యుత్ తీగలు ప్రజల పాలిట యమపాశాలుగా మారుతున్నాయి. వన్యప్రాణులతో పాటు మనుషుల, పశువుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి.





కాటారం అడవుల్లో మృతిచెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్

**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి24 (నినాదం న్యూస్):**

వన్యప్రాణుల వేటను వృత్తిగా చేసుకున్న కొందరు అడవి దొంగల ఆకృత్యాలకు ఎక్కడెప్పుడు ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని దుస్థితి నెలకొన్నది. వేటగాళ్ల ఆగడాలపై నియంత్రణ లోపంతో ఇప్పటికే ఎందరివో ప్రాణాలు గాలిలో కలిశాయి. ఏదైనా సంఘటన జరిగినప్పుడే పోలీస్, అటవీ శాఖల అధికారులు హడావిడి చేయడం తర్వాత షరా మామూలే అన్నట్లుగా మారుతుంది. కరీంనగర్, వరంగల్, అదిలాబాద్,నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పరిధిలో దట్టమైన అడవులుండగా జింకలు, కొండగొర్లు, దుప్పులు, మెకాలు, కుందేళ్లు, నెమళ్లు, తదితర వన్యప్రాణులు అధిక సంఖ్యలో ఉన్నాయి. వన్యప్రాణుల మాంసానికి ఉండే డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని వేటగాళ్లు సంపాదన యావలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. వన్యప్రాణుల సంచారం ఉన్న అటవీ ప్రాంతాలు, నీటి తావులు, వ్యవసాయ క్షేత్రాలను ఎంచుకుని వాటి ఉసురు తీసేందుకు విద్యుత్తు తీగలను వినియోగిస్తున్నారు. సమీపంగా ఉన్న విద్యుత్తు లైన్ల నుంచి నేరుగా ఇన్సూలేషన్ లేని తీగెలను నేలకు

తరువాయి 2లో..

## ఐఐటీ విద్యార్థి ఉగ్రవాద గ్రూపులో..

### దేశవ్యాప్తంగా భారీ విధ్వంసానికి కుట్ర!




**గౌహతి:**
ఐఐటీలో చదువుతున్న ఓ విద్యార్థి ఐసిస్ ఉగ్రవాద గ్రూపులో చేరి దేశవ్యాప్తంగా భారీ విధ్వంసానికి కుట్రపన్నాడనే విషయం సంచలనం సృష్టిస్తోంది. ఎట్టకేలకు అతన్ని పట్టుకుని పోలీసులు విచారిస్తున్నారు. అసోంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐఐటీ గౌహతికి చెందిన విద్యార్థి బయోటెక్నాలజీలో చదువుతున్నాడు. ఇటీవల అతను అకస్మాత్తుగా అదృశ్యమయ్యాడు.

తరువాయి 2లో..

## యూట్యూబ్ ఛానెళ్లకు కేటీఆర్ వార్నింగ్

హద్దులు మీరితే పరువునష్టంతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరిక



02

## భారీ ప్రచారానికి కాంగ్రెస్ నిర్ణయం

### అచ్చొచ్చిన తుక్కుగూడలో బహిరంగ సభ

### ఇక్కడే కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల



02

**హైదరాబాద్:** లోక్ సభ ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధమవుతోంది. తెలంగాణ నుంచే దేశ వ్యాప్తంగా ప్రచారం ప్రారంభించనుంది. ఏప్రిల్ మొదటి వారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రచార సభకు రానున్నారు. ఈ సందర్భంగా తుక్కుగూడలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు కాంగ్రెస్ నేతలు కసరత్తు చేస్తున్నారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు.

## పెట్రో ధరలకు విరుగుడు ఎలక్ట్రిక్ వాహనాలు

### తయారీదారులను ప్రోత్సహించనున్న ప్రభుత్వం - విద్యుత్ ఛార్జింగ్ సెంటర్ల ఏర్పాటే అసలు సమస్య




**న్యూఢిల్లీ, నినాదం న్యూస్ :**

ప్రస్తుతం అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోతున్నపెట్రోల్, డీజిల్ ధరలతో వాహనదారులకు మరింత భారంగా మారుతోంది. ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాల్సిన ఆగత్యం ఏర్పడిరది. ఎలక్ట్రిక్ వాహనాల ఆవశ్యకత పెరిగింది. ముఖ్యంగా వాహనాల ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పలు వాహనాల తయారీ కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. దీంతో వాహనదారులు కూడా ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. తయారీదారులను ప్రోత్సాహించాని కేంద్రం కూడా ఆలోచిస్తోంది. ఇది అమల్లోకి వస్తే రానున్న రెండు మూడేళ్లలో ఈ తరహా వాహనాలకు గిరాకీ పెరగగనుంది. ఇక చమురు ధరలు పెరిగిపోతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కాలుష్యానికి కారణమవుతున్న పెట్రోల్, డీజిల్ వాహనాలను తగ్గించి కేవలం ఎలక్ట్రిక్ వాహనాలనే నడపాలని భావిస్తోంది. ఇందుకోసం ఓ భారీ ప్రణాళిక సైతం రచించింది. ఇప్పటికే చాలా మంది పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతుండటంతో ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేస్తున్నారు. ముందుగా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అందుబాటులోకి రాగా, కార్లు కూడా వచ్చేస్తున్నాయి.

తరువాయి 2లో..

## కవితకు షాక్!



బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితను ఈడీ ఇప్పట్లో వదిలేలా లేదు.!. లెక్కలు తేల్చాల్సిందేనని గట్టిగానే ఉన్నారు అధికారులు. ఇప్పటికే ఈడీ సమన్లు ఇవ్వడం, విచారణ, అరెస్ట్.. కస్టడీ.. మళ్లీ సోదాలు ఇలా వరుస షాకులిచ్చిన అధికారులు త్వరలో మరో కీలక పరిణామంతో తెలంగాణలోకి రాబోతున్నట్లుగా తెలుస్తోంది.

# ఎన్నికల వేళ ఖాకీ పెద్దల పహారా

**మొదటిపేజీ తరువాయి**

ఈ సందర్భంగా సమావేశం లో అధికారులు మాట్లాడుతూ... మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలు సజావుగా సాగేలా కృషిచేయాలన్నారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు, మూడు రాష్ట్రాల పోలీసులు పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకొంటూ సాఫీగా ఎన్నికలు సాగేలా చూడాలని అన్నారు. తెలంగాణ తో పాటు ఇతర రాష్ట్రాల తో సరిహద్దులో ఉన్న సమస్యాత్మకమైన గ్రామల పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎన్ బి డబ్ల్యూ వారెంట్స్ ల విషయం లో మూడు రాష్ట్రాల పోలీసులు ఒకరి ఒకరు సహకరించుకోవాలని, సరిహద్దుల వద్ద భద్రతా చర్యలు పటిష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. నేరాల కట్టడి, కేసుల విషయంలో ఒకరికొకరు సహకరించుకుందామని కోరారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవా ల్సిన చర్యలపై ఇరురాష్ట్రాల అధికారులు చర్చించారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా పూర్తయ్యేలా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై సమావే శంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు.

**సమావేశంలో**

నిఖిల్ పింగళే, ఎస్పీ గోండియా, కె . సురేష్ కుమార్, ఎస్పీ ఆసిఫాబాద్, అశోక్ కుమార్, డీసీపీ మంచిర్యాల, కుమార్ చింత, ఏడీ ఎస్పీ, గడ్చిరోలి (అడ్మిన్) యతీష్ దేశ్ముఖ్, అదనపు ఎస్పీ. గడ్చిరోలి (ఆపరేషన్స్). ఎం . రమేష్, అదనపు ఎస్పీ. అబే, వైభవ్ బంకర్,అదనపు ఎస్పీ. బీజాపూర్ (ఆపరేషన్స్), సందీప్ కుమార్ పటేల్, ఎస్పీ, భానుప్రతాపూర్ (కంకేర్). రాబిన్సన్ గురియా. నారాయణపూర్. తాజేశ్వర్ దివాన్, మొహల్లా–మన్పూర్, అజీత్ ఓగ్రే, రాజ్నంద్గావ్. సుబాస్ షిండే, ధనోరా, విశాల్ నాగర్గోజే,, గడ్చిరోలి, రవీంద్ర భోసలే, కుర్ఖెడ, సూరజ్ జగ్తాప్, గడ్చిరోలి, జగదీష్ పాండే, పెంధారి, చైతన్య కదం, ఎటపల్లి,. యోగేష్ రంజన్కర్, హెదారి, అజయ్ కోకాటే, అబేరి.అమ్మర్ మోహితే, భామ్రాగడ్, శశికాంత్ దుసుర్కర్, జిమలగట్ట, సందేశ్ నాయక్ , సిరోంచ.తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర తెలంగాణలో ఎండల తీవ్రత

**మొదటిపేజీ తరువాయి**

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గతేడాది సమృద్ధిగా వర్షాలు కురవడం, కాళేశ్వరం జలాలతో మిడ్ మానేరు ప్రాజెక్ట్, అనంతగిరి ప్రాజెక్టులోకి నీటిని ఎత్తిపోయడం వంటివాటితో జలకళను సంతరించుకున్నాయి. వీటితోపాటు చెరువుల్లోకి నీరు చేరింది. ఎటుచూసినా నీటి సవ్వడితో రైతులు సంబరపడ్డారు. ఈసారి ఏప్రిల్, మేలో తీవ్రం కావాల్సిన ఎండల ప్రతాపం మార్చి ప్రారంభంలోనే మొదలు కావడంతో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. మరోవైపు కరీంనగర్ జిల్లాలోని శ్రీరాజరాజేశ్వర మిడ్ మానేరు ప్రాజెక్ట్, అన్నపూర్ణ ప్రాజెక్టులో కూడా నీటి మట్టం తగ్గింది. చెరువులు, కుంటల్లోనూ నీటి మట్టాలు తగ్గడంతో పాటు జిల్లాలో కొన్ని చోట్ల బోరు బావుల్లో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. దీంతో కొన్ని చోట్ల రైతులు పంటలు రక్షించుకోవడానికి ట్యాంకర్ల ద్వారా నీటిని పోస్తున్నారు.. ఎండల తీవ్రత పెరగకముందే భూగర్భ జలాలు తగ్గుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పలుచోట్ల రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని పోస్తూ పొలాలను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. మొక్కజొన్న, వరి ఇతర పంటలకు నీరు అందక, ఎండ తీవ్రతకు పంటలు వాడిపోతున్నాయి. ఎండలు ముదిరితే పంటల పరిస్థితి ఎలా ఉంటుందోననే రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలకు నీటి అవసరం పెరుగుతున్న క్రమంలో భూగర్భ జలాలు తగ్గడం అందోళన కలిగిస్తోంది.

# పెట్రో ధరలకు విరుగుడు ఎలక్ట్రిక్ వాహనాలు

**మొదటిపేజీ తరువాయి**

ఇక రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాలు ధరలు తగ్గనున్నాయని కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. అలాగే ఛార్జింగ్ స్టేషన్లు కూడా అధిక మొత్తంలో ఏర్పాటు అయ్యేందుకు అనుమతులు కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలో పెట్రోల్, డీజిల్ వాహనాలకు సమానంగా ఎలక్ట్రిక్ వాహనాల ధరలు ఉంటాయని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు పెద్దగా లేవు. ధరల విషయంలో పలు డిస్కౌంట్లు, ఆఫర్లు చేస్తోంది ప్రభుత్వం. భారత్‌లో భారీ మొత్తంలో ఎలక్ట్రిక్ వాహనాలను తీసుకువచ్చేందుకు అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. దీంతో ఎలక్ట్రిక్ వాహనాల ధరలు దిగి వస్తాయని మంత్రి తెలిపారు. ఇక ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులోకి వస్తుండటంతో ఛార్జింగ్ స్టేషన్లు కూడా భారీగా ఏర్పాటు కానున్నాయి. ఫేమ్ ఇండియా స్కీమ్ ఫేజ్ 2 కింద 16 జాతీయ రహదారులు, 9 ఎక్స్‌ప్రెస్‌వేలపై 1576 ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్‌లను మంజూరు చేసింది కేంద్ర మంత్రిత్వశాఖ. జాతీయ రహదారుల వెంట ఇరు వైపులా ప్రతి 25 కిలోవిూటర్ల దూరంలో ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు కానుంది. అలాగే హెవీ డ్యూటీ వెహికిల్స్ కోసం జాతీయ రహదారులపై ప్రతి 100 కి.మీలకు ఇరు ఒక ఛార్జింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తోంది. వీటిలో 266 ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లను ఏపీలోని రహదారులపై, తెలంగాణలో 138 స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్టు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ గతంలోనే ప్రకటించింది. ఇందులో భాగంగా 25 రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 68 నగరాలలో 2,877 ఛార్జింగ్ స్టేషన్‌లు మంజూరు చేసింది. ఇవి పక్కాగా అమలు చేస్తే ఇంధనల ధరలపై పెట్టుబడులు పెట్టాల్సిన ఆగత్యం ఉండదు. అలాగే ధరల భయం కూడా ఉండదు.

# భారీ ప్రచారానికి కాంగ్రెస్ నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి**



సార్వత్రిక సమరంలో గెలుపే లక్ష్యంగా ఆరోజు మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత కాంగ్రెస్ ఏర్పాటు చేస్తున్న మొదటి సభ ఇదే కావడంతో ఆ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సభ సక్సెస్ చేయడానికి నేతలు కష్టపడుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రులు తుక్కుగూడ మైదానాన్ని సందర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు మందు కూడా తుక్కుగూడలో సోనియా తదితరులతో భారీ బహిరంగ సభ నిర్వహించి ఆరు గ్యారెంటీలను ప్రకటించారు. ఈ క్రమంలో అదే సెంటిమెంటుతో తెలంగాణ కాంగ్రెస్ ఏప్రిల్ మొదటి వారంలో తుక్కుగూడలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీతోపాటు పలువురు ఏఐసీసీ ముఖ్యనాయకులు హాజరవుతారని పార్టీ వర్గాలు వెల్లడిరచాయి. ఇటీవల ఏఐసీసీ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోను తెలుగులో ఇక్కడ మల్లికార్జున ఖర్గే విడుదల చేస్తారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత ఏర్పాటు చేస్తున్న ఈ సభ నుంచే ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టనున్నట్టు కాంగ్రెస్ వర్గాలు వెల్లడిరచాయి. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇతర ముఖ్య నాయకులు కలిసి నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

# వన్యప్రాణుల "వేట"గాళ్లకు ఆట

**మొదటిపేజీ తరువాయి**

అడుగు ఎత్తులో వందల మీటర్ల దూరంగా తీగెలు అమర్చి విద్యుత్ షాక్ తగిలి చనిపోయేలా చేస్తున్నారు. గతంలో బల్లెం, బరిసెలు, ఉరులు, బ్యాటరీ లైట్ల సాయంతో వేట సాగించారు. కానీ వన్య ప్రాణులు చిక్కుతాయనే గ్యారెంటీ లేకపోవడంతో వేటగాళ్లు విద్యుత్ తీగెల వేటను కొనసాగిస్తున్నారు. ఏటా వేసవిలో వన్యప్రాణుల వేట అధికమవుతుంది. అడవుల్లో నీరు దొరక్క మైదాన ప్రాంతాలకు వన్యప్రాణులు వస్తుంటాయి. దీన్ని అవకాశంగా తీసుకుని వేటగాళ్లు వన్యప్రాణులను హతమార్చేందుకు విద్యుత్ తీగలు అమర్చుతున్నారు. నీటి తావులు, వన్య ప్రాణులు సంచరించే ప్రాంతాలను ఎంచుకొని తమ పని సులువు చేసుకుంటున్నారు. దుప్పులు, జింకలు, కొండగొర్లు, కనుజులు, కుందేళ్ల ను హతమార్చి వాటి మాంసం, ఇతర విడి భాగాలు ( చర్మం, కొమ్ములు) అమ్ముకుంటున్నారు. ఒక్క వన్యప్రాణిని హతమార్చితే రూ. వేలల్లో ఆదాయం రావడంతో కొందరు వేటను వృత్తిగా చేసుకుని కార్యకలాపాలు సాగిస్తున్నారు. నిరాటంకంగా సాగుతున్న వేటతో వన్యప్రాణుల సంతతి క్రమేనా తగ్గిపోతుంది. అటవీ శాఖ అధికారుల నిఘా లోపించడంతో వేటగాళ్ల ఆగడాలకు అంతే లేకుండా పోతుంది. వేసవి దృష్ట్యా వన్యప్రాణుల వేట అధికమయ్యే అవకాశం ఉంది. అధికారులు దీనిపై దృష్టి సాధించాలని ప్రజలు కోరుతున్నారు.

### తీగలు తగిలి.. ప్రాణాలు వదిలి

వన్యప్రాణుల కోసం అడవులు, వ్యవసాయ క్షేత్రాల సమీపంలో వేసిన విద్యుత్ తీగలు తగిలి వరంగల్,కరీంనగర్, అదిలాబాద్,నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పరిధిలో గత నాలుగైదు ఏళ్లలో చాలామంది ప్రాణాలు కోల్పోయారు. గత ఫిబ్రవరి 12న జయశంకర్ జిల్లా కాటారం మండలం నస్తూర్ పల్లి అడవుల్లో వన్యప్రాణుల కోసం వేసిన విద్యుత్ తీగ తగిలి గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ ప్రవీణ్ మృతి చెందారు. అదే రోజు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం దుంపెల్లి గూడెంలో రమేష్ అనే యువ రైతు వన్యప్రాణుల కోసం వేసిన విద్యుత్ తీగలకు బలయ్యాడు. గత జనవరి 10న ములుగు జిల్లా పెగడపల్లికి చెందిన సాంబయ్య అనే వ్యక్తి కూడా వేటగాళ్లు వేసిన తీగలకు తగిలి మృతి చెందాడు. ఇవి ఉదాహరణలు మాత్రమే . గడిచిన నాలుగైదేళ్లలో ఇలాంటి సంఘటనలు సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, అసిఫాబాద్, మంచిర్యాల, కామారెడ్డి జిల్లాలో లెక్కలేనన్ని జరిగాయి. వన్యప్రాణుల కోసం వేసిన తీగలకే తగిలి వేటగాళ్లు మృతి చెందిన సంఘటనలు పలుచోట్ల జరిగాయి. 2021 డిసెంబర్లో కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం రంగాచారి గూడినికి చెందిన తండ్రీ కొడుకులిద్దరూ ఇదే కోవలో చనిపోయారు. మరోవైపు అడవుల్లో మేత కోసం వెళ్ళిన పశువులు విద్యుత్ తీగలు తగిలి మృతి చెందిన సంఘటనలు కోకొల్లలు. వేటగాళ్ల ఆగడాలపై నిఘా వేయడంలో అటవీ శాఖ అధికారులు దృష్టి సారించాలి.



# కత్తులు నూరుతున్న పార్టీలు

**మొదటిపేజీ తరువాయి**

ప్రజల్లో కూడా సానుకూలత ఏర్పడిరది. దీంతో ఆ పార్టీ అత్యధిక ఎంపి సీట్లు గెల్చుకునేందుకు వ్యూహం పన్నుతోంది. మరీ ముఖ్యంగా సిఎం రేవంత్ రెడ్డి పాలనాతీరు ప్రజల్లో బాగా నాటుకు పోయింది. ఆయన పట్ల ప్రజల్లో ఆరాధనా భావం ఏర్పడుతోంది. ఏదైనా చేయగలడన్న నమ్మకం ఏర్పడిరది. అలాగే మోడీ పాలనా వైఫల్యాలను కూడా కాంగ్రెస్ ప్రచారంలో ఎండగట్టబోతున్నది. మరోవైపు ఎన్నికల్లో అభ్యర్థులను దింపడమే కష్టంగా మారిన తరుణంలో కెసిఆర్ వ్యూహం ఎలా ఉంటుందో చెప్పడం కష్టం. ప్రజల్లో ఆదరణ కోల్పోవడంతో ఆ పార్టీకి ఎంపి సీట్లు గెలవడం గడ్డుగా మారింది. ఇప్పటికే బిజెపి, కాంగ్రెస్ లక్ష్యంగా కెసిఆర్ మెల్లగా విమర్శలకు దిగుతున్నారు. కేజ్రీవాల్ అరెస్టుపై తొలిసారిగా స్పందించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రస్తుతం తెలంగాణ బిఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌లతో పాటు ఇతర పార్టీలు ఉన్నా.. తారాస్థాయి పోరుమాత్రం కాంగ్రెస్, బీజేపీల మధ్యనే ఉండబోతోంది. ఇటీవల చేసిన కొన్ని సర్వేల్లో బిజెపి,కాంగ్రెస్‌లకు మాత్రమే పోటీ ఉంటుందని సర్వేలు చెబుతున్నాయి. దీంతో ఆయా రాజకీయ పార్టీలు తమ నమ్మకమైన సంస్థలతో సర్వేలు చేయించుకుంటున్నాయి. సర్వేల్లో వచ్చిన ఫలితాలకు కూడా ప్రాధాన్యత ఇస్తూ.. తమతమ పార్టీల బలోపేతానికి కృషి చేసే ఆలోచనల పడ్డారు అగ్రనేతలు. పార్లమెంటులో గెలవడం ఈ మూడు పార్టీలకు అవసరం. అందుకే ఆచితూచి అడుగులు వేస్తున్నారు. బీజేపీ నేతలు సైతం తమ సర్వే ఫలితాల్లో పార్టీ ఏ చోట బలహీనంగా ఉంది.. ప్రజలు దృష్టిని ఆకర్షించేందుకు వేయాల్సిన ఎత్తుగడలేంటని కసరత్తు మొదలెట్టారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బిఆర్ఎస్‌కు ప్రత్యమ్నాయంగా నిలిచింది. టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి నియామకమైన నాటి నుంచి తనదైన శైలిలో ముందుకు పోతున్న విషయం తెలిసిందే. రేవంత్ రెడ్డి అధ్యక్ష పదవిని చేతబూని.. అంపశయమీద ఉన్న తెలంగాణ కాంగ్రెస్‌కు ఊపిరి పోశారని రాజకీయ విశ్లేషకులు అప్పుడే చెప్పారు. సిఎంగా బాధ్యతలు చేపట్టాక అందరినీ కలుపుకోని వెళ్తున్నట్లు ఉన్న రేవంత్ రెడ్డికి.. పార్లమెంట్ ఎన్నికల్లో సీట్లు సాధించడం సవాల్ లాంటిదే. సర్వేల్లో చూస్తే..




కాంగ్రెస్‌పై ప్రజల్లో నమ్మకం ఉంది.. ఎన్నికల నాటికి సిద్ధమయ్యేందుకు అన్ని పార్టీలు వ్యూహాలు పన్నుతున్నాయి.

# బిజెపిలో చేరిన ఆరుగురు బహిష్కృత ఎమ్మెల్యేలు

**న్యూఢిల్లీ:** రాజ్యసభలో ఎన్నికల్లో క్రాస్ ఓటు వేసిన ఆరుగురు కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యేలు శనివారం బీజేపీలో చేరారు. వీరితో పాటు ముగ్గురు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు కూడా కేంద్రమంత్రి అనురాగ్ సింగ్ ఠాగూర్ సమక్షంలో ఖాషాయం కండువా కప్పుకున్నారు. ఆరుగురు రెబల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సుధీర్ శర్మ, రవిఠాకూర్, రాజిందర్ రాణా, ఇందర్ దత్ లఖన్ పాన్, చైతన్య శర్మ, దేవిందర్ కుమార్ భుట్టోలపై ఫిబ్రవరి 29 న అనర్హత వేటు పడిరది. దీంతో ఎన్నికల సంఘం ఆయా నియోజకవర్గాలకు ఉప ఎన్నికలను ప్రకటించింది. ఈ తొమ్మిది మంది ఎమ్మెల్యేల మద్దతు కారణంగా రాష్ట్రంలోని ఏకైక రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖూ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఫిబ్రవరి నెలల సంక్షోభంలోపడిరది. సుఖూ ధైర్యసాహసాలు ప్రదర్శిస్తున్నటికీ అతని ప్రభుత్వానికి తక్షణ ముప్పు లేనట్టు కనిపించినా.. ఆ స్థానాలకు ఉపఎన్నికల విజయాలతో, మరికొంత మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలను లాక్కోవడం ద్వారా సుఖూ సర్కార్ ను దించాలని చూస్తోంది. ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంతో ఇప్పుడు 62 మంది సభ్యులన్న అసెంబ్లీలో అధికార పార్టీ బలం 39 నుంచి 33 కి పడిపోయింది.అసలు బలం 68.బీజేపీకి 25 మంది సభ్యులున్నారు. బలపరీక్షలో టై అయినప్పుడు మాత్రమే ఓటు వేయగల స్పీకర్ కాంగ్రెస్ కు అనుబంధంగా ఉన్నారు. ముగ్గురు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు రాజీనామా చేయడంతో అసెంబ్లీ బలం మరింత తగ్గింది.

# కవితకు షాక్!

**మొదటిపేజీ తరువాయి**

ఇప్పటి వరకూ హైదరాబాద్ వేదికగా కవిత ఇంట్లో, బంధువుల ఇళ్లలో వరుస సోదాలు నిర్వహించిన ఈడీ.. కీలక పత్రాలు స్వాధీనం చేసుకోవడం, కస్టడీలో జరిగిన విచారణలోనూ కీలక సమాచారం సేకరించినట్లుగా తెలుస్తోంది. తవ్వేకొద్దీ కవితకు సంబంధించిన లింకులన్నీ ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఇక మరింత స్పీడ్ పెంచి నిజామాబాద్‌పై ఫుల్ ఫోకస్ ఈడీ ఫోకస్ పెట్టిందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. నిజామాబాద్‌లో కవితకు ఉన్న ఆస్తులెన్ని..? ఏయే వ్యాపారాల్లో భాగస్వామిగా ఉన్నారు..? కవిత బినామీలు ఎవరు..? ఇలా అన్ని కోణాల్లోనూ ఈడీ సోదాలు జరపబోతున్నట్లు లీకులు వస్తున్నాయి. అయితే.. ఈ మధ్య జరిగిన సోదాలతో నిజామాబాద్‌కు లింకులు ఉన్నాయని తెలియవచ్చింది. దీంతో కవిత ఆస్తుల వ్యవహారాలపై సెంట్రల్ ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఇది పూర్తవ్వగానే.. కవితకు ఎక్కడెక్కడ వ్యాపారాలు ఉన్నాయని ఆరా తీసేందుకు ఈడీ రంగం సిద్ధం చేసిందట. అంతేకాదు.. కవిత భర్త, బంధువులు, కవితకు సన్నిహితంగా ఉండే వారి వివరాలను సైతం వెలికితీస్తున్నారు. ఇప్పటికే కవిత మేనల్లుడు మేక శరణ్ పేరు తెరపైకి రావడం.. విచారణలో అతనెవరు అని అడిగితే ఎలాంటి సమాధానం రాకపోవడంతో ఈడీ అధికారులకు మరిన్ని సందేహాలు వస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే మళ్లీ సోదాలు షురూ చేయాలని ఈడీ అధికారులు భావిస్తున్నారట. మొత్తానికి చూస్తే.. కవిత త్వరలోనే మరో ఝలక్ తగలనుందని స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు.

# ఐఐటీ విద్యార్థి ఉగ్రవాద గ్రూపులో.. దేశవ్యాప్తంగా భారీ విధ్వంసానికి కుట్ర!

**మొదటిపేజీ తరువాయి**

ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు. అంతకుముందు సోషల్ మీడియా అకౌంట్లలో తాను ఉగ్రవాద సంస్థలో చేరాలనుకుంటున్నట్లు పోస్ట్ చేశాడు. అయితే అదృశ్యమైన విద్యార్థిని హాజోలో పట్టుకుని విచారిస్తున్నారు. విద్యార్థి తన ఈమెయిల్‌లో ఐసిస్‌లో చేరాలనుకుంటున్నట్లు పోస్ట్ చేశాడని పోలీసులు తెలిపారు. అతన్ని పట్టుకుని ఎస్టీఎఫ్ కార్యాలయానికి తీసుకువచ్చారు. అతని నుంచి కొన్ని వస్తువులను స్వాధీనం చేసుకున్నామన్నారు. అంతకుముందు మార్చి 20న ఐసిస్ ఇండియా హెడ్ హారీస్ ఫరూఖీ అలియాస్ హరీష్ అజ్మల్ ఫరూఖీ అతని సహచరులలో ఒకరైన అనురాగ్ సింగ్ అలియాస్ రెహాన్‌ను అస్సాంలోని ధుబ్రిలో అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఐఐటీ విద్యార్థి అదే ప్రాంతంలో దొరకడం అనుమానాలకు తావిస్తోంది. విద్యార్థి హాస్టల్ గదిలో ఐసిస్ మాదిరిగానే నల్లజెండా ఒకటి లభ్యమైందని పోలీసులు వివరించారు. అతను టెర్రరిస్టులతో కలిసి దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఐఈడీ బాంబులతో విధ్వంసానికి ప్రణాళికలు రచించినట్లు పోలీసులు చెప్పారు. ఐసిస్ అనేది అమెరికా, యూకే, ఈయూ, భారత్ తదితర దేశాలు నిషేధించిన ఉగ్రవాద సంస్థ.

# బిజెపి తీరుపై మండిపడ్డ ఆప్

### తమ కార్యాలయానికి తాళం వేయడంపై ఆగ్రహం

**న్యూఢిల్లీ:**

మద్యం విధానంతో ముడిపడిన మనీలాండరింగ్ కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ అరెస్టయినప్పటి నుంచి దేశ రాజధానిలో రాజకీయ వేడి రాజుకుంటోంది. తమ అధినేతను అక్రమంగా అరెస్టు చేయడమే కాకుండా.. పార్టీ ప్రధాన కార్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం మూసి వేయించిందని ఆప్ నేతలు మండిపడుతున్నారు. దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఓ జాతీయ పార్టీ కార్యకలాపాలను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని ఆప్ మంత్రి ఆతిశీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్రం అరాచకంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని 'ఎక్స్' వేదికగా వెల్లడిరచారు. కేంద్రం వ్యవహరిస్తున్న తీరు రాజ్యాంగం నిర్దేశిరచిన హద్దులు దాటి ప్రవర్తించడమేనని ఆతిశీ మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు అనుమతి కోరామని, నేరుగా వెళ్లి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఐటీవోలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లేందుకు అన్ని మార్గాలను కేంద్ర ప్రభుత్వం మూసివేయించిందని మరో ఆప్ మంత్రి సౌరవ్ భరద్వాజ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న సమయంలో ఇలా వ్యవహరించడం నిరంకుశత్వమేనని దుయ్యబట్టారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌లోని ఐటీఓ సమీపంలోని ఆప్ కేంద్ర కార్యాలయాన్ని అధికారులు శుక్రవారం మూసివేశారు. ఇక్కడికి సమీపంలోనే భాజపా కార్యాలయం ఉంది. కేజీవ్రాల్ అరెస్టుపై నిరసన తెలిపేందుకు ఆప్ నేతలు పిలుపునిచ్చిన నేపథ్యంలోనే అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. మరోవైపు కేజీవ్రాల్‌కు రౌస్ అవెన్యూ కోర్టు ఈనెల 28 వరకు ఈడీ కస్టడీకి అనుమతిచ్చిన సంగతి తెలిసిందే.

# యూట్యూబ్ ఛానెళ్లకు కేటీఆర్ వార్నింగ్

హైదరాబాద్:

హద్దుమీరే యూట్యూబ్ ఛానెళ్లకు సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన కొన్ని యూట్యూబ్ ఛానెళ్లు అడ్డగోలుగా అసత్యాల్ని ప్రసారం చేస్తున్నాయని, కుట్రపూరిత చర్యలకు పాల్పడుతున్నాయని.. వాటిపై పరువునష్టం వేయడంతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకుంటామని.. ఎక్స్ వేదికగా గట్టిగా హెచ్చరించారు. ‘‘బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన కొన్ని యూట్యూబ్ ఛానెళ్లు.. ఎలాంటి ఆధారాలు లేకుండా అడ్డగోలుగా, అసత్యాలను పదేపదే ప్రసారం చేస్తున్నాయి. ప్రజలను తప్పుదోవ పట్టించేలా థంబ్‌నైల్స్ పెడుతూ.. వార్తల పేరుతో శుద్ధ అబద్ధాలను చూపిస్తున్నాయి. గుడ్డి వ్యతిరేకత వల్లో లేక అధికార పార్టీ ఇచ్చే డబ్బులకు ఆశపడో.. ఇలాంటి నేరపూరితమైన, చట్టవిరుద్ధమైన వీడియోలను, ఫేక్‌న్యూస్‌లను ప్రచారం చేస్తున్నాయి. ఇది వ్యక్తిగతంగా నాతోపాటు, మా పార్టీని దెబ్బతీయాలన్న కుట్రలో భాగంగానే జరుగుతోందని భావిస్తున్నాం. కేవలం ప్రజలను అయోమయానికి గురి చేసి, తప్పుదోవ పట్టించేందుకు చేస్తున్న చర్యగా అనుమానిస్తున్నాం. గతంలో మాపై అసత్య ప్రచారాలను, అవాస్తవాలను ప్రసారం చేసిన, ప్రచురించిన మీడియా సంస్థపై కూడా న్యాయపరమైన చర్యలు ప్రారంభించాం. ఇప్పుడు కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ చేస్తున్న ఈ దుర్మార్గపూరిత, కుట్రపూరిత చర్యలను చట్టబద్ధంగా ఎదుర్కుంటాం’’ అని కేటీఆర్ ట్వీట్‌లో రాసుకొచ్చారు. అంతేకాదు.. అసత్యాలను అదేపనిగా ప్రచారం చేసి, అడ్డమైన థంబ్‌నైల్స్‌తో వార్తల పేరిట ప్రాపగండకు పాల్పడుతున్న యూట్యూబ్ ఛానళ్లపైన పరువు నష్టం కేసులు నమోదు చేస్తామని, క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామని కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. అలాగే.. ఆయా యూట్యూబ్ ఛానెళ్లను నిషేధించాలని యూట్యూబ్‌కి అధికారికంగా ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. ఇప్పటికైనా తమ తీరు మార్చుకోవాలని కేటీఆర్ విజ్ఞప్తి చేస్తూనే.. కుట్రపూరితంగా వ్యవహారం నడిపే యూట్యూబ్ ఛానెళ్లు చట్ట ప్రకారం తగిన శిక్ష ఎదుర్కునేందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. అయితే.. ఆ యూట్యూబ్ ఛానెళ్ల పేర్లను మాత్రం కేటీఆర్ వెల్లడించలేదు.

# ఘనంగా తెప్పోత్సవ – డోలోత్సవం

## వేల సంఖ్యలో స్వామిని దర్శించుకున్న భక్తులు..



**ధర్మపురి, (జగిత్యాల) మధు సౌజన్య (నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మో త్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ రోజు బ్రహ్మపుష్కరిణి ( కోనేరు) లో శ్రీ యెరీగానంద నారసింహునికి తెప్పోత్సవం, డోలోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ప్రత్యేక హంస వాహనం మీద స్వామివారిని ఆసీనుల చేసి బ్రహ్మపుష్కరిణి లో తెప్పోత్సవం నిర్వహించి అనంతరం ఊయలలో డోలోత్సవం నిర్వహించారు. రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల ప్రజలేకాకుండా మహరాష్ట్ర లోని నాందెడ్, పూణే ప్రాంతాల భక్తులు ఈ బ్రహ్మోత్సవాలలో స్వామిని దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు దేవస్థానం తరపున అన్ని రకాల సదుపాయాలతో పాటు టీటీడీ ధర్మశాలలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. ఈ తెప్పోత్సవ డోలోత్సవం లో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎం ఎల్ ఏ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , మున్సిపల్ చైర్పర్సన్ సంగి సత్తెమ్మ, ఆలయ ఉత్సవ కమిటీ బాధ్యులు జక్కు రవీందర్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు ధర్మపురి బ్రహ్మోత్సవాలకు నిజామాబాద్ జిల్లా దొంకేశ్వర్ గ్రామం నుండి దర్శనార్థం విచ్చేసిన వెంకటేష్ కుమారుడు వేల్పురి శ్రేయాన్స్ (2) బాలుడు తప్పిపోగా పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా తెలిపి బాలుడిని తల్లితండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా జాతరకు వచ్చే తల్లిదండ్రులకు ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామ్ నర్సింహారెడ్డి పలు సూచనలు చేసారు. తల్లితండ్రులు వారి పిల్లలని ఖచ్చితంగా ఎవరో ఒకరు బాధ్యతగా తీసుకొని దర్శనాన్ని ప్రశాంతంగా చేసుకొని అందరు సురక్షితంగా ఇంటికి చేరాలని సూచించారు. కుటుంబ సభ్యులు ఒకరు కాకుండా ఒకరు చూసుకుంటారన్న నిర్లక్ష్య ధోరణితో పిల్లలు జాతరలో తప్పిపోవడం జరుగుతుంది అలా కాకుండా కచ్చితంగా పిల్లలపైన దృష్టి పెట్టి అందరూ ప్రశాంతంగా దర్శనం చేసుకుని వారి వారి పిల్లలు ఈ జాతరలో తప్పిపోకుండా చేసుకోవాలని పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి చేసారు.

## విలేకరులను బెదిరించిన ఎస్సైపై చర్యలు తీసుకోవాలి

### ఆర్మూరు ఘటనపై టి.డి.డబ్ల్యూ. జెఎఫ్ తీవ్ర ఆగ్రహం



**హైదరాబాద్ 24(నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లాకు చెందిన సిసిఎస్ ఎస్సై రవీం దర్ తీరుపై తెలంగాణ డిజిటల్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాతర్ల మహేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆర్మూరుకు చెందిన పలువురు విలేకరులను బెదిరించిన ఎస్సై రవీందర్ శెట్టి పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభు త్వాన్ని డిమాండ్ చేసారు. వృత్తిలో భాగంగా సదరు జర్నలిస్టులు ఓ అక్రమంపై ప్రశ్నిస్తే ఆ ప్రాంతంతో సంబంధం లేని పక్క జిల్లా ఎస్సై సదరు జర్నలిస్టులను దూషించటం సరికాదన్నారు. వారితో పాటు వారి కుటుంబసభ్యుల్ని సైతం ఉద్దేశించి సదరు ఎస్సై వాడిని బూతుపురాణం సభ్యసమాజం సిగ్గుపడేలా ఉందని అభిప్రా యపడ్డారు. వెంటనే ఎస్సై రవీందర్ ను విధులనుండి తొలగించి అతనిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదుచేయాలని ప్రభుత్వాన్ని మహేష్ డిమాండ్ చేసారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

## నిరుపేద ఆదివాసి బిడ్డకు జయశంకర్ ఫౌండేషన్ భరోసా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 24 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భాస్కర్ గడ్డకు చెందిన నిరుపేద ఆదివాసి అయిన కాల్నేని రమేష్ కూలి పని చేసుకుంటూ భార్యను మరియు వారి పిల్లల్ని పోషించుకునేవాడు వీరికి ఉండడానికి ఇల్లు తినడానికి తిండి కూడా లేని పరిస్థితి విరిది రమేష్ కూలి పనికి వెళ్తే గాని ఆరోజు వారి ఇల్లు గడవని పరిస్థితి వారిది దురదృష్టశత్తు రమేష్ ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం జరిగింది నిరుపేద కుటుంబం కావడంతో ఈ బుధవారం రోజున చేసే 11వ రోజు దినకర్మ కు కూడా డబ్బులు లేని పరిస్థితి నెలకొనడంతో జయశంకర్ ఫౌండేషన్ గురించి తెలుసుకొని వారిని ఆశ్రయించడంతో వెంటనే స్పందించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ వారి ఇంటికి వెళ్లి వారికి నేనున్నాననే భరోసా కల్పించి మీ భర్త దినకర్మ నేనే చేయిస్తా అమ్మ అని మీ పిల్లల్ని కూడా నేనే చదివిస్తానని మీ కుటుంబానికి స్వంత అన్న లాగా అన్ని విధాలుగా అండగా ఉంటానని వారి కుటుంబానికి భరోసా కల్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న, యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు, పిడుగు ఓదెల్, గణపతి, తదితర సభ్యులు పాల్గొన్నారు

## హోలీ ప్రశాంతంగా జరుపుకోవాలి: సిఐ రవి రాజా...



**పరకాల మార్చి 24 (నినాదం న్యూస్) :** పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజానీకం హోలీ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పరకాల సిఐ రవిరాజా అన్నారు. యువకులు, పిల్లలు చెరువుల్లో బావుల్లోకి ఈతకు వెళ్ళొద్దని, ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్డు పై, హోలీ పండుగ జరుపుకోవద్దని సీఐ సూచిం చారు. అదే విదంగా మద్యం సేవించి వాహనాలు నడప కూడదని సూచించారు. ఈ సందర్భంగా సీఐ రవి రాజా పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు.


## మీరు చేసిన పాపాలకు, అన్యాయలకు ప్రజలు మిమ్ములను రాళ్ళతో కొట్టాలి



**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 24 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ పత్రికకు ఇచ్చిన ఒక ప్రకటనలో మాట్లాడుతూ హరీష్ రావు జనగామా పర్యటనలో భాగంగా నువ్వు మాట్లాడిన మాటలు వింటే ప్రజలు నవ్వుకుంటున్నారు. ఇంకా మీరు ఎవరిని మభ్య పెడుదామని, ఈ కల్లి బొల్లి మాటల్లు మాట్లాడుతూ మీరు తిరుగుతున్నారు ..? కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులు కూడా కాలేదు అప్పుడే మాపై నిలదీస్తున్నారు. మీరు అధికారంలో ఉండి 10 సంవత్సరాలు ఉండి చేసింది ఏంటో చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మూడు నెల్లల్లో 120 మంది చనిపోయారని అంటున్నావు, నువ్వు ఎవ్వరిని రెచ్చ గోడుతున్నావు..? తెలంగాణా ఉద్యమంలో విద్యార్థులను రెచ్చగొట్టి వారి ప్రాణాలు తీసుకున్నది నీవు కాదా..? 120 మంది ప్రాణాలు పోయినావు అంటున్నావు చూపిస్తావ ఎవరివి ప్రాణాలు పోయినవి ఎక్కడ పోయినవో..? గత ప్రభుత్వ పాలకుల వైఫల్యం వల్ల జరిగిన పాపం, మీ మరదలు కల్వకుంట్ల కవిత ఏ ఉద్యమంలో పాల్గొన్నది ..? ఏం సమాజ సేవ చేసిందని ధర్నాలు చేసారు ప్రజలకు తెలవడం లేదా..? మందు సీసాలు అమ్ముకున్నందుకు ధర్నాలు ఉద్యమాలు చేయనుండేనా..? మీరు ఇంకా అధికారంలో ఉన్నారు అనుకుంటున్నారా..? తెలంగాణాలో వేల కోట్ల అప్పులు పెరిగాయంటే అది కేవలం మీ ప్రభుత్వం వల్లే, మీ ప్రభుత్వం చేసిన పాపాలకు కుటుంబం కుటుంబం జైల్లో ఉండాలి. ఏం మాట్లాడుతున్నావ్ హరీష్ రావు 100 రోజుల్లో ఆరు గ్యారంటీ పతకాలు అమలు కాలేదం టావా..? కండ్లు ఉండి చూడలేని కబోదివి నీవు, నీ కండ్లకు అగుపడటం లేదా మహిళలు బస్సుల్లో తిరగడం లేదా..? గృహ జ్యోతి, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్లు ఇవేమీ నీకు కనబడటం లేదా..? మీ మీద మీ ప్రభుత్వం మీద నమ్మకం లేకనే ఈ రోజు మిమ్ములను ప్రజలు పక్కకు నెట్టేశారు. మీరు పదేళ్ళలో చూపించనది మేము మూడు నెల్లల్లో చూపించాం. హరీష్ రావు మీ మామ మీ బావ, వరంగల్ కు వచ్చి చేసిన వాగ్దానాలు మర్చిపోయావ..? వరంగల్ జిల్లాను మీరు ఆరు ముక్కలుగా చేసి వరంగల్ అభివృద్ధిని మర్చి పోయావు. ఈ రోజు సమ్మక్క సారలక్క, వేయి స్థంబాల దేవాలయం, రామప్ప లాంటి కాకతీయ రాజులు పరి పాలిన్చినటువంటి ఓరుగల్లు వరంగల్ ను బ్రిడ్జి కింద నుండి పోయే విధంగా చేసావు. వరంగల్ జిల్లలో ఉన్నటువంటి ఆస్తులను కుదవపెట్టి దోచుకో పోయింది మీ మామ కేసిఆర్ కాదా..? కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరు మీద లక్షల కోట్లు దోచుకున్నది మీరు కాదా..? తమ ఉనికిని కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీ పై బురద జల్లితే తాము చేసిన పాపాలు ఎక్కడ పోతాయనే ఉద్దేశంతో ఇష్టం వచ్చినట్టుగా మాట్లడితే ఊరుకుంటామ అనుకుంటున్నావా..? ఈ రోజు మీరు రైతుల పంటల గురించి మాట్లాడుతున్నారా..? రైతుల పంటల పాపం మీది కాదా..? మా ప్రభుత్వాన్ని మెచ్చుకోకున్నా ఫరవా లేదు కాని, మా మాపై అభాండాలు వేయడం సరికాదు. అసలు తెలంగాణ ద్రోహులు మీరు..? తెలంగాణాను దోచుకు తిన్నది మీరు..? మీరు చేసిన పాపాలకు, ప్రజలకు మీరు చేసిన అన్యాయలకు ప్రజలు మిమ్ములను రాళ్ళతో కొట్టాలని పత్రికా విలేఖరులకు ఒక ప్రకటనలో తెలియ చేసారు.

## నీళ్లు ఇస్తామంటేనే రైతులు పంటలు వేశారు

- పంటలకు నీరు ఇవ్వకుండా కాంగ్రెస్ రైతాంగాన్ని మోసం చేసింది
- ఒక్కో రైతు 25 నుండి 30 వేల పెట్టుబడి పెట్టి ఆగమయ్యారు
- గత ప్రభుత్వాన్ని అభాసు పాలు చేసేందుకు రైతాంగానికి నీళ్లు ఇవ్వడం లేదు
- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గారు డిమాండ్



**కోదాడ,మార్చి 24 (నినాదం న్యూస్):** ప్రభుత్వమే మాట ఇచ్చి ప్రజలను మోసం చేసిన ఘటన చరిత్రలో ఏనాడు లేదని, మాట ఇచ్చి రైతన్నల నడ్డి విరిచిన అపకీర్తి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని కోదాడ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ మండిపడ్డారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ అవగాహన లోపం కారణంగా ఎండిపోయిన పంటలను మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పరిశీలించారు. ఎండిపోయిన పంటలను పరిశీలించాలని రైతన్నల కన్నీటి ఆహ్వానం మేరకు మేతే మండలం రాఘవపురం ఎక్స్ రోడ్, మోతే గ్రామాలలో ఎండిన పొలాల పరిశీలించిన ఆయన రైతుల ఇబ్బందులను చూసి చలించి పోయారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం వెంటనే పంట పొలాలకు నీటిని అందించాలని ఆయన డిమాండ్ చేశారు.



## ఖబర్దార్ కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో

### మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు ఎగ్గటి సదానందం



**జమ్మికుంట, మార్చి 24 (నినాదం న్యూస్):** హుజురాబాద్ ఎమ్మెల్యే శనివారం కరీంనగర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే పై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఒళ్ళు,నోరు జాగ్రత్తగా పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని జమ్మికుంట మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు ఎగ్గేటి సదానందం హెచ్చరించాడు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నాకు ఓటు వేయకపోతే నా కుటుంబం మొత్తం సూసైడ్ చేసుకుంటానని ప్రజలను బెదిరించి ప్రలోభాలకు గురిచేసి గెలిచిన కౌశిక్ రెడ్డి విద్యార్థి దశ నుండి కష్టపడుతూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ ఎదిగిన మంత్రి పొన్నం ప్రభాకర్ ను విమర్శించే స్థాయి నీకు లేదని ఇది పద్ధతి కాదని వారు అన్నారు. గతం లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా ఒకసారి పోటీ చేసి డబ్బులకు,పదవికి ఆశపడి పార్టీ మారిన కౌశిక్ రెడ్డి నికార్సైన తెలంగాణ ఉద్యమ కారుని విమర్శించడం అంటే దయ్యాలు వేదాలు పలికినట్లు ఉంటుందని కనుక కాంగ్రెస్ నాయకుల పైన ప్రభుత్వం పైన అనుచిత వ్యాఖ్యలు చేసినట్లయితే నియోజకవర్గంలో తిరిగే పరిస్థితి ఉండదని, రానున్న ఎలక్షన్ లో టిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేస్తామని హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మేకమళ్ళ అశోక్. సీనియర్ నాయకులు సాంబశివరెడ్డి.ఎగేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ గవర్నమెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, గురుగ్రామ్, హర్యాణ
పరిమిత బాధ్యత భాగస్వామ్య చట్టం, 2008లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (3) విషయంలో మరియు పరిమిత బాధ్యత భాగస్వామ్య నియమాలు, 2009లోని 17వ నిబంధన
పరిమిత బాధ్యత భాగస్వామ్య చట్టం, 2008లోని సెక్షన్ 13(3) మరియు అట్టికస్ కన్సల్టెంట్స్ LLP, రిజిస్టర్డ్ ఆఫీస్: ఫ్లాట్ నెం. 301, నెం. 3-5-141/5/E/1/301, 3వ అంతస్తు, దుక్కిటి అపార్ట్మెంట్స్, హైదరాబాద్ G.P.O., తెలంగాణ, ఇండియా-500001లో కలిగియున్నది.
...పిటీషనర్
పరిమిత బాధ్యత భాగస్వామ్య చట్టం, 2008లోని సెక్షన్ 13(3) ప్రకారం "హైదరాబాద్" రాష్ట్రం నుండి "గురుగ్రామ్, హర్యానా" రాష్ట్రానికి రిజిస్టర్డ్ కార్యాలయాన్ని మార్చడానికి అనుమతి కోరుతూ LLP కంపెనీల రిజిస్ట్రార్, హైదరాబాద్‌కు ఒక పిటీషన్‌ను దాఖలు చేయాలని ప్రతిపాదిస్తున్నట్లు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వబడింది.
LLP రిజిస్టర్డ్ కార్యాలయం యొక్క ప్రతిపాదిత మార్పు ద్వారా ప్రభావితం అయ్యే అవకాశం ఉన్న ఎవరైనా అతని/ఆమె అభ్యంతరం యొక్క స్వభావాన్ని తెలిపే అఫిడవిట్ ద్వారా అతని/ఆమె అభ్యంతరాలను నేరుగా తెలుపవచ్చును లేదా పంపిణీ చేయవచ్చును లేదా ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 21 (ఇరవై ఒక్కటి) రోజులలోపుగా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్‌కు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపుతూ, అట్టి కాపీని LLP యొక్క రిజిస్టర్డ్ కార్యాలయముకు పంపవచ్చును.
అట్టికస్ కన్సల్టెంట్స్ LLP
కోసం మరియు తరపున
సం/- (దీపు కుమార్)
తేది: 22.03.2024 నియమించబడిన భాగస్వామి
ప్రదేశం: హైదరాబాద్ DIN: 10441458

## ప్రభుత్వ విప్ కు హెూలీ శుభాకాంక్షలు తెలిపిన కాడే



**ధర్మారం మార్చి 24 (నినాదం న్యూస్):** ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఈరోజు ధర్మపురి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ధర్మారం మండల కేంద్రానికి చెందిన కాడే సూర్యనారా యణ ఓరెమ్ చిరంజీవి, అయ్యప్ప దేవాలయ వ్యవస్థాపకుడు తాటిపల్లి ఈశ్వర్, హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొండగట్టులో ఎమ్మెల్యే సత్యం వాహన పూజ

**మల్యాల, మార్చి 24(నినాదం న్యూస్)** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం ఆదివారం తన కొత్త వాహానానికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించారు. అర్చకులు ఆయనకు శ్రీ స్వామి వారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మల్యాల మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## మున్సిపల్ జవాన్ కామ్రేడ్ సుధాకర్‌కు ఘన నివాళి



**అల్వాల్, మార్చి 23 (నినాదం న్యూస్):** అల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే జవాన్ కామ్రేడ్ సుధాకర్ ఇటీవల ఆకస్మికంగా మరణించారు. ఆదివారం అల్వాల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ స్వామి, అర్ ఐ సాయి, ఆఫీస్ మహేందర్, జవాన్ మహేందర్, రాజు, ఎస్ ఎఫ్ ఏ లు వెంకటేష్, విష్ణు, సాయన్న, సతీష్, మునిసిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

## తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టరీత్యా చర్యలు..

### హెచ్చరించిన రాజ్యసభ సభ్యుడు సంతోష్

**హైదరాబాద్ ,(నినాదం న్యూస్) :** తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని.. చట్టరీత్యా చర్యలు తీసుకుంటానని రాజ్యసభ సభ్యుడు సంతోష్‌రావు హెచ్చరించారు. స్థలాన్ని కబ్జా చేశారన్న ఆరోపణలతో బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదవగా.. ఆయన స్పందించారు. తాను ఎలాంటి కబ్జాకు పాల్పడలేదని.. తాను కొనుగోలు చేసిన భూమిపై ఎవరైనా విచారణ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ఇది రాజకీయ దురుద్దేశంతో నమోదు చేసిన కేసని.. 32 సంవత్సరాలుగా వివాదంలో లేని భూమి ఇప్పుడు ఎలా వివాదంలోకి వచ్చింది ? ప్రశ్నించారు. న్యాయపరమైన అంశాలుంటే ముందుగా నోటీసులు ఇవ్వాలని.. ఫోర్జరీ చేశానని నేరుగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. మా పార్టీపై, నాపై రాజకీయ కక్షతో బురద జల్లాలని చూస్తే సహించేది లేదన్నారు.

# సంపాదకీయం

## తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల జోష్ జోష్

సార్వత్రిక ఎన్నికల నగారా మోగడం ఆలస్యం..బిజెపి రంగంలోకి దూకింది. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో మోడీ పర్యటనతో జోష్ నింపింది. ఏకకాలంలో రెండు రాష్ట్రాల్లో మోడీ సభలు విజయవంతం అయ్యాయి. మల్కాజిగిరిలో రోడ్ షోతో మొదలు, నాగర్ కర్నూలు, జగిత్యాలలో భారీ బహిరంగ సభలు నిర్వహిం చారు. అలాగే ఎపిలో కూడా మోడీ శంఖారావం పూరించారు. టిడిపి`జనసేన కూటమితో కలసి తొలిసారిగా ఎన్నికల రంగంలోకి దిగారు. మోడీ రాకతో బిజెపి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. అలాగే చేరికలను కూడా బిజెపి ప్రోత్సహిస్తోంది. ఇతర పార్టీల నుంచి వచ్చి చేరేవారితో బిజెపి కొంత బలం పుంజుకుంది. మోడీ గ్యారెంటీ పేరుతో ఎక్కడికి వెళ్లినా ప్రధాని మోడీ మార్మోగిస్తున్నారు. జైభారత్, జాశ్రీరామ్ నినాదాలు మోగిస్తున్నారు. ప్రజలు కూడా మోడీపట్ల సానుకూలతనే ప్రకటిస్తున్నారు. స్థానికంగా బిజెపికి ఎలాంటి బలం లేకున్నా మోడీ మేనియా ఉందనడంలో సందేహం లేదు. ఇకపోతే సార్వత్రిక ఎన్నికలకు ముందు జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికలతో బిజెపి తీరుగలేని ఆధిపత్యం సాధించింది. బిజెపికి ప్రత్యామ్నాయం అంటూ తొడగొట్టిన పార్టీలన్నీ చతికిల పడ్డాయి. మోడీ, అమిత్ షాల వ్యూహం ముందు ఇప్పుడు ఎవరి వ్యూహం పనిచేయడం లేదు. ఈ క్రమంలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో విపక్షాలు ఎలాంటి వ్యూహం అనుసరిస్తాయన్నదే ముఖ్యం. ఎందుకంటే మోడీ వ్యూహం ఇప్పటికే సిద్దం అయి ఉంటుంది. అది ఏంటన్నది త్వరలో బయటకు రానుంది. కాంగ్రెస్‌తో కలసి ఉమ్మడి ప్రధాని అభ్యర్థిని ప్రకటించే విషయంలో ఏ ఒక్క పార్టీ కూడా ఇప్పటికీ ప్రయత్నాలు మొదలు పెట్టలేదు. ప్రత్యామ్నాయ వేదిక ఏర్పాటు చేస్తామని ప్రకటించిన కెసిఆర్ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో చలతికిల పడ్డారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు తరవాత అనూహ్యంగా బీహార్ సిఎం నితీశ్ కుమార్ మరోమారు ఎన్డీఎ గూటికి చేరడంతో ఇండియా కూటమి బలహీనపడిరది. ఎపిలో జగన్ ప్రభుత్వం తీరుపై మోడీ తొలిసారిగా ఘాటు విమర్శలు చేశారు. తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం హయాంలో జరిగిన అవినీతిపైనా మోడీ విమర్శలు గుప్పిం చారు. ఈ క్రమంలో మరోసారి పీఠమెక్కడానికి బిజెపి సిద్ధమవుతోంది. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ రాజకీయ వేదికకు ఇదే సరైన సమయం అయినా అది గట్టిగా నిలబడలేక తంటాలు పడుతోంది. ఎన్నికల్లో ఎన్‌డిఎకు గట్టి పోటీ ఇస్తారా లేదా అన్నది చూడాలి. విపక్షాలు ఐక్యతకు కూడా ఇదో పరీక్ష. ఇక్కడి నుంచే ఇక ఉమ్మడి ఎజెండాతో ముందుకు సాగితే సానుకూల అవకాశాలు ఉంటాయి. మోడీని ఎన్నికల్లో మాత్రమే ఎదరించకుండా..మోడీ విధానాలను ఎదరించేందుకు ఇక నిరంతరంగా శ్రమించాల్సిన బాధ్యతను తీసు కుంటే తప్ప ప్రజలు నమ్మరు. అందుకు ప్రాంతీయ పార్టీలు అనుసరించే వ్యూహం ఏంటన్నది ముమ్మందు బయటపడనుంది. ఇదిలావుంటే లోక్‌సభ ఎన్నికలు తెలంగాణలోని మూడు ప్రధాన పార్టీలకూ విషమ పరీక్ష గా ఉండబోతున్నాయి. దశాబ్దం తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సుస్థిరంగా కొనసాగాలంటే ఆ పార్టీ కనీసం ఓ పది లోక్‌సభ సీట్లు గెలవగలగాలి. లేకుంటే కష్టమే కాగలదు. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదగాలంటే ఇప్పుడు ప్రధాన ప్రతిపక్ష స్థానాన్ని కొట్టేయాలని చూస్తున్న భారతీయ జనతా పార్టీ, తన ఆకాంక్ష నెరవేరాలంటే కనీసం ఐదారు స్థానాలు గెలుచుకోవాలి. మూడు నెలల క్రితం అధికారాన్ని కోల్పోయిన భారత రాష్ట్ర సమితి విచిత్రమైన పరిస్థితిలోకి జారిపోయింది. లోక్‌సభ ఎన్నికల్లో కనీసం రెండు మూడు స్థానాలైనా గెలుచుకొని సగం పైగా స్థానాలలో ద్వితీయ స్థానంలో నిలబడని పక్షంలో ఆ పార్టీ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది. ప్రస్తుత అంచనాల ప్రకారం భారత రాష్ట్ర సమితి ఒకటి రెండు స్థానాలైనా గెలుస్తుంది అన్న ప్రశ్న రాజకీయ పరిశీలకుల నుంచి వినిపిస్తోంది. ఎందుకంటే ఆ పార్టీలో ఇప్పుడు పోటీకి అభ్యర్థులు వెనక్కి తగ్గారు. దక్షిణ తెలంగాణలోని కొన్ని స్థానాలలో ఆ పార్టీ ద్వితీయ స్థానానికే పరిమితం కావడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రధాన పోటీ కాంగ్రెస్`బీజేపీ మధ్యనే కేంద్రీకృతం అయిందన్న అభిప్రాయం బలంగా వ్యాపిస్తోంది. మరోవైపు బిఆర్‌ఎస్ నుంచి ఎంపిలు, ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. అలాగే సిట్టింగ్ ఎంపీలు కొందరితో పాటు మాజీ ఎంపీలు సైతం పార్టీని వదిలి బీజేపీలో చేరుతున్నారు. ఎన్నికల వరకు ఎమ్మెల్యేలు అందరూ ఐక్యంగా పార్టీకి అండగా ఉంటారా? అన్న సందేహాలు కూడా మొదలయ్యాయి. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ముఖ్యులతో టచ్‌లోకి వెళ్లారు. దానం లాంటి వారు అడుగేశారు. కాంగ్రెస్ గేట్లు తెరిచిందని సిఎం రేవంత్ ప్రకటించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను తమవైపు తిప్పుకొనే విషయంలో ఇంతకాలం విముఖంగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాజాగా మనసు మార్చుకున్నట్టు తెలిసింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రభుత్వం సుస్థిరంగా ఉండాలంటే పార్టీ బలాన్ని పెంచుకోవాల్సిన అవసరాన్ని ఆయన గుర్తించారు. గతంలో కేసీఆర్‌కు కూడా ఇలాగే వ్యవహరించి తోవచూపారు. ఇకపోతే జగన్ సర్కార్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన తొలి సభ సక్సెస్ అయ్యింది. ఏపీ సీఎం జగన్ అధికారం, డబ్బు అండతో విర్రవీగుతున్నారని మూడు పార్టీల నేతలు విరుచుకుపడ్డారు. టీడీపీ, బీజేపీ, జనసేన ఆధ్వర్యంలో చిలకలూరిపేట మండలం బొప్పూడిలో ఏర్పాటు చేసిన 'ప్రజాగళం' బహిరంగ సభకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రాబోయేది కూటమి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఇసుక తవ్వకాలతో సీఎం జగన్ బినామీలు రూ.40 వేల కోట్లు దోచేశారు. రాష్ట్రం డ్రగ్స్ కు రాజధానిగా మారింది. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి దిగజారిపోయింది. ఏపీకి రావాల్సిన ఎన్నో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. ఇలా జగన్ అవినీతి వల్ల ఎపి అభివృద్ధి వెనక్కి పోయిందని విరుచుకుపడ్డారు. మొత్తంగా టిడిపి కూటమిలో మోడీ రాకతో జోష్ నిండిరది. రెండు రాష్ట్రాల్లో మోడీ మేనియా ఏ మేరకు పనిచేస్తుందో చూడాలి.

# కష్టజీవి కన్నీటి చిరునామా.. "మత్తడి

దునికిన కోపుల నీళ్లు" నవల.

సాహిత్య ప్రక్రియలలో కథలు, వ్యాసాలు మరియు నవలలకు ప్రత్యేక స్థానం ఉంది. వివరంగా చెప్పాలనుకున్న ప్రతి విషయాన్ని కూలంకషంగా విశ్లేషించడం నవలల ద్వారానే సాధ్యమవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

"పేదవాడిగా పుట్టడం నీ తప్పు కాదు, పేద వాడిగా చనిపోవడం నీ తప్పు" అన్నఅబ్దుల్ కలాం మాట అక్షర సత్యం. సమస్యలను సాకుగా చూపుతూ విజయం సాధించలేకపోయామని వాపోయే చాలా మంది యువత మనకు నిజ జీవితంలో తారసపడుతుంటారు. మరి కొందరు మాత్రం తమ తల్లిదండ్రుల మాటలను ఆదర్శంగా తీసుకుని ఎన్ని ఆటంకాలు, అవమానాలు ఎదురైనా అనుకున్న లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. లక్ష్యం ముందు లక్ష సవాళ్లనైనా ధీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నవారే లక్ష్యాన్ని సాధిస్తారనేది జగమెరిగిన సత్యం. నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన ఎంతో మంది విద్యార్థులు తమకంటూ ఓ ఆశయం పెట్టుకుని సమాజంలో ఎదురైన అవమానాలను అవకాశాలుగా మలచుకొని ఉన్నత ఉద్యోగాల్లో రాణిస్తున్నారు. అయితే వారిలో కొందరు తమ లక్ష్యసాధనలో ఎదుర్కొన్న ఆటుపోట్లను భావి తరాలకు లేదా ప్రస్తుత యువతకు ఎలాంటి సందేశాన్ని అందించలేకపోతున్నారు. కాగా మరి కొందరు తమ స్వీయాను భావాలను రచనలు, నవలల రూపంలో నేటి యువతకు స్ఫూర్తిగా అందిస్తున్నారు.

కొందరు రచయితలు ఇప్పటివరకు అనేక అంశాలపై నవలలు వెలువరించినా యువతను ఉత్తేజపరిచే అంశాలతో వెలువడిన నవలలు చాలా తక్కువే. ఈ నేపథ్యంలోనే భారత డైనమిక్ లిమిటెడ్ (బీడీఎల్) చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ "డాక్టర్ వెన్నం ఉపేందర్ (IPoS)" కలం నుండి జాలువారింది యువతకు స్ఫూర్తి దాయకమైన నవల "మత్తడి దునికిన కోపుల నీళ్లు". రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన వెన్నం ఉపేందర్ గారి స్వగ్రామం సూర్యాపేట జిల్లా, మద్దిరాల మండలం లోని మారుమూల పల్లె గుమ్మడవెల్లి. ఆయన జీవితంలో తినడానికి తిండి లేక పస్తులున్న సందర్భాలెన్నో. కాలే కడుపుకి కాసిన్ని నీళ్లు, సలిపించే గాయానికి కాసింత పశుమూత్ర పూత అన్నట్లుగా ఆయన ఆకలి ఆర్తనాదానికి కాసిన్ని నీళ్ళే ఊరట, పేదోడికి గాయాలైతే గాయం నొప్పి కన్నా పైసల కోసం తండ్లాడె నొప్పి ఎక్కువ. పైసలు లేక పశు మూత్రం తో గాయంపై రాసుకుని ఉపశమనం పొందిన జీవితం ఆయనది. అలా ఎన్ని ఆటంకాలు ఎదురైనా, ఆశయం కోసం ఆకలిని అదిమిపెట్టి, ఆశయమనే నిచ్చెన మెట్లు ఎక్కి తీరాలనే అకుంఠిత దీక్షతో పుస్తకాల పురుగయిండు. పేద జీవితం గట్టెక్కాలంటే చదువే మార్గమని భావించాడు. ఉపేందర్ చూపు చదువుపైనా, ఆకలి అటక పైనా సాగిన ఆయన జీవన ప్రస్థానం ఇతివృత్తంగా అక్షరీకరించిన నవల ఈ "మత్తడి దునికిన కోపుల నీళ్లు". సాధారణంగా కొన్ని నవలల్లోఒకే అంశాన్ని విశ్లేషించి రాస్తారు. కానీ వెన్నం ఉపేందర్ నవలలు మాత్రం భిన్నంగా ఉంటాయి. పాఠకులకు కృతజ్ఞతా భావాన్ని కలిగించేలా మరియు వారి హృదయాలను కదిలించేలా చాలా అంశాలు అద్భుతంగా వివరించబడ్డాయి. ఈ నవలలోని ఇతివృత్తాలు అక్షరీకరించబడిన జీవితం, అనాథల జీవనం – చితికిన పసితనం, హైస్కూల్ చదువులు – ఆమ్లపు చినుకుల స్పర్శలు, సినిమా చూద్దామా – అయ్యో శని మామా, మా ఊరు మా ఇల్లు – ఎప్పటికి ఒడవని ముచ్చట. తెగి అతికిన ఇంటర్–కంట అలుగు పోసిన కన్నీరు, కలలతో ములాకాతు, రంగులు వెలిసిపోయిన ఓ తాత కల, కుండ పలిగిన కల, చెదిరిన పెళ్లి పల్లకి కల, చచ్చి మర్లబతికిన కల, మా నాయన ఖాలినపడ్డ కల, తెలిగిపోతున్న తల్లివేర్ల కల, మా జీవితాలే అప్పు పడ్డయి, ఆయన వెలువరించిన "అక్షరీకరించబడిన జీవితం" ఇతివృత్తం ద్వారా గ్రామీణ యువతకు అమూల్యమైన సందేశాన్ని అందించారు. గ్రామీణ యువత ఎదగాలంటే, ఒదిగి చదువుకోవాలని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా చదువును నిర్లక్ష్యం చేయొద్దని, "నీ వల్ల గాదన్న నిచ్చెన మెట్లు ఎక్కి తీరాలి. ఆకలి భౌతికం – ఆవేదన మానసికం" అని ఈ నవలలోని నేపథ్యం పాఠకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అంతేకాకుండా అమ్మతనంలో ఉన్న కమ్మతనాన్ని ఒక కవిగా వర్ణించిన తీరు అత్యద్భుతం. అమ్మతనం ఆగి పోవద్దు – భార్య అని మనం అనుకుంటాం కానీ. భార్య అమ్మ రూపంలో అమ్మే భార్య (స్వప్న) అని పాఠకుల హృదయాలను కదిలించారు. "హైస్కూల్ చదువులు – ఆమ్లపు చినుకుల స్పర్శలు" ఇతివృత్తాన్ని పరిశీలించగా ఆయన స్వగ్రామంలో 8 వ తరగతి లేకపోవడంతో చదువు కోసం కాలినడకన రోజుకు 16 కిలో మీటర్లు ప్రయాణిస్తూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని చదువును కొనసాగించిన తీరు పాఠకుల హృదయాలను ద్రవింపచేస్తుంది. ఆ సమయంలో జరిగిన కొన్ని సంఘటనలను గుర్తుచేసుకుంటూ పాఠకులకు తన బాల్య స్మృతులను పరిచయం చేస్తూ అక్షరీకరించారు. ఆయనది చెప్పులు కొనలేని పరిస్థితి, ఎవరికి చెప్పుకోలేని దుస్థితి. ఆయన నడక ప్రయాణంలో కాలికి కసితీరా




దామోదర్



ఉపేందర్

గుచ్చుకున్న తుమ్మ ముండ్లు , అపుడప్పుడు బాటకు అడ్డంగా ఎదురయ్యే తాసుపాములు, రోజుకోసారి వచ్చిపోయే ఎర్రబస్సు లను చూస్తూ సాగిన హైస్కూల్ సదువు ఆమ్లపు చినుకుల సుఖాన్ని తెలియజేసినట్లుగా పేర్కొన్నారు. పూట గడవని పరిస్థితి వారిది. 8 వ తరగతిలో చేరిన కొన్ని నెలలకే హాస్టల్ సీట్ వచ్చినప్పటికీ గొడ్ల కొట్టంతో కూడిన హాస్టల్ లో సాయంకాలమైతే పక్కనే పశువుల మంద, హాస్టల్ చుట్టూ దోమలు స్వైరవిహారం చేస్తుండేవి. ప్రతిరోజు పచ్చిపులుసు, వంకాయ, గోంగూర కూరలు. సుఖమెరగని హాస్టల్ జీవితం. హాస్టల్ లో పురుగులు పడిన అన్నం తిని తిని నెలకోసారి జ్వరం. హాస్టల్ కి నాయన తెచ్చిన పుస్తకాన్ని అతిమధురమైన జ్ఞాపకంగా గుర్తించుకోవడం గొప్ప విషయం. ఒకరోజు వాళ్ళ నాన్న రెండు కోరికలు కోరిండు. ఒకటి ఆకాశంలో ఎగురుతున్న విమానాన్ని చూపిస్తూ "నువ్వు ఇలాంటి గాలిమోటార్లల్ల తిరగాలి అది నా కల. రెండోది నువ్వు ఇంగ్లీష్ లో గల గల మాట్లాడుతుంటే చూడాలనుందని. నాయనంటే ఏడాదికోమారు వికసించే జ్ఞాపకం. నాయనంటే అనుభవాల అక్షయపాత్ర. నాయనున్నపుడు జుర్రుకోవాలన్న సోయి లేదు – జారిపోయాక జాడ లేదు అని చమత్కారమైన సూక్తులతో పాఠకుడిని కంటతడి పెట్టించే విధంగా తన హృదయాంతరాలలో గూడుకట్టుకున్న భావాలకు జీవం పోశారు. నాయన బతికుండగా నా చదువు నాయనకు అన్నం పెట్టడానికి పనికి రాలేదు కానీ అప్పు పత్రాలు రాయడానికి మాత్రం పనికొచ్చిందని తన బాధను వ్యక్తం చేశారు. ఈ ప్రపంచంలో అమ్మ కష్టం ముందు ఏది సరితూగదు అనే విషయాన్ని తన అమ్మ పడిన కష్టాన్ని "కలలతో ములాకాతు" లో ఎంతో వివరంగా విశ్లేషించారు. ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగకు అందరిలాగే తన అమ్మ కూడా గునుగు పూలు, బంతి పూలతో బతుకమ్మ పేర్చడం చూసేది కానీ చెరువు దగ్గరకు బతుకమ్మ ఆడేందుకు వెళ్లడం ఎప్పుడూ చూడలేదు. పేర్చిన బతుకమ్మ ఇంటి పక్కన వారికి ఎవరికో ఇచ్చేది ఒక రోజు అమ్మను అడిగాడు "అమ్మ నువ్వు ఎందుకు బతుకమ్మ పట్టుకొని చెరువు దగ్గరకు రావు అని





అడగగా అడగగా ఓ రోజు అమ్మ చెప్పిన సమాధానం "బోసి మెడ, కాళ్లకు మెట్టెలు లేవు యెట్లా రాను కొడుకా" అది విన్న కొడుకు కళ్ళలో మత్తడి దూకిన కోపుల నీళ్లు లాగా కళ్లలో నీళ్లు దునికినాయి. లోకమంతా సదువు బందు చేసి, నాలుగు రూపాయలు వచ్చే పని చేయమన్నప్పుడు అమ్మ ఒక్కతే నువ్వు చదువుకోవాలి బిడ్డ, నువ్వు సదివి సదివి పెద్ద కొలువులు జెయ్యాలి నీ కష్టాలు నష్టాలు నేను చూసుకుంటా బిడ్డ అని అమ్మ చెప్పిన మాటలను అక్షరీకరించి పాఠకులను ఉద్వేగానికి గురి చేశారు.

కష్టపడని తనముంటే కష్టాలను నిందించకు!
కలం రాయలేకుంటే కాగితాన్ని నిందించకు!

ఈ సృష్టిలో ప్రతి మనిషికి ఆటంకాలు ఎదురవడం సహజమే కానీ, ఆశయం దిశగా అడుగులు వేస్తూ, అడ్డంకులను అవకాశాలుగా మార్చుకున్నప్పుడే విజయం మీ వద్దకు చేరుతుందనేది అక్షర సత్యం. చదవాలనే కోరిక బలంగా ఉండి, చదవడానికి డబ్బు లేని నిరుపేద యువతకు ఈ "మత్తడి దునికిన కోపుల నీళ్లు" ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందడంలో ఎలాంటి సంశయం లేదు. వెన్నం ఉపేందర్ రచనలు కర్రు పుట్టింది, నారుమడి, నివేదనగా కవిత్వం, నెమలిక బరువు, ఎండమావి, కొన్ని వెలుగు నీడలు, మహాత్మాగాంధీ మంచి మాటలు ప్రతి రచనలో కూడా పాఠకుడిని ఆకర్షించే నవరసాలు చొప్పించడం వెన్నం ఉపేందర్ రచన నైపుణ్యానికి కలికితురాయిగా నిలుస్తుంది. వాస్తవిక ఘటనలను కథావస్తువుగా ఎంచుకుని తనలోని భావాలను కథలోని పాత్రల ద్వారా పాఠకుల గుండెల్లో గుచ్చుకునేలా చెప్పిన తీరును అభినందించడానికి మాటలు సరిపోవు అనడం ఎంత మాత్రం అతిశయోక్తి కాదు. నేటి యువతకు ఉపయోగపడే మరిన్ని నవలలు వెన్నం ఉపేందర్ కలం నుండి జాలువారాలని ఒక పాఠకుడిగా నా ప్రగాఢ ఆకాంక్ష.

కోట దామోదర్
: 9391480475

# భూటాన్ తో విడదీయరాని బంధం

ఒక భారతీయ ప్రధాన మంత్రి కి విదేశీ అత్యున్నత బిరుదు రావడం చరిత్రలోనే అపూర్వం. భారత్ లో భారత రత్న అంటే ఎంత క్రెజొ ' ఆర్డర్ ఆఫ్ ది డ్రుక్ గ్యా గ్యాల్పో ' అంత క్రెజ్ ఉంది. దక్షిణ ఆసియాలో భూటన్ కు పెద్ద దిక్కు భారత్. ఎన్నో సహాయ సహకారాలు అందిస్తూవుంది. ఈ ప్రక్రియ ఆగదు. కోవిడ్ సమయంలో తీవ్రంగా నష్టపోయిన దేశాలలో భూటాన్ ఒకటి. అటువంటి విపత్కర సమయంలో భారత్ నే ఉన్నానంటూ చేయూత అందించింది. దాదాపు ఐదు లక్షల కోవిడ్ వ్యాక్సిన్ లు అందించి పెద్ద మనసు చాటుకుంది. ఒక విదేశీ దేశానికి చేసిన ఈ సహాయం విశ్వం లో మరే దేశం చేయలేనిది. అందుకు గాను భూటన్ లోనే ప్రతిష్టాత్మమైన పురస్కారం భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నా0గ్యేల్ వాంగ్ చుక్ అందించారు. ఈ సందర్భంగా భూటాన్ రాజు మాట్లాడుతూ 'రెండు దేశాలు బేషాజాలు లేకుండా ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. జరిగిన ఒప్పందాలలో వ్యవసాయం, పర్యావరణం, పర్యాటక రంగాలు లో గణనీయమైన అభివృద్ధి సాధించాలి. భారత్ సహకారం వున్నంత వరకు భూటాన్ కు వచ్చిన ముప్పేమి లేదు. భూటాన్ లో భారత్ నిధులతో ఓ ఆసుపత్రి నిర్మించడం అపూర్వం. అక్కడి ప్రజలకు భారత్ అంటే ఎంతో అభిమానం. భారత్ ను వారు అక్కున చేర్చుకుంటారు మోదీ విమానం దిగగానే అక్కడ గార్బ నృత్యం తో స్వాగతం పలికారు. అక్కడి ప్రధాని తెర్సింగ్ టో బే గే మోదీని ఆలింగనం చేసుకుని అభినందించటం, కరచా లనం చేయటం అబ్బురం. మోడీకి ఇచ్చిన పురస్కారం చూసి మోదీ పలికిన మాటలు ఇది భారతీయులకు అంకితం అని చెప్పటం దేశ ప్రతిష్టను పెంచింది. ఈ అవార్డు ఇప్పుడు ప్రతి భారతీయునిది. మోదీ, భూటాన్ పర్యటనకు రావడం మూడవసారి. భూటాన్ లో శక్తి వంతమైన బౌద్ధ మతం సందర్శన కొత్త అనుభూతిని ఇచ్చింది అని ప్రశంసించటం గమనార్హం. భారత్ లో పుట్టిన మతం భూటాన్ లో ఆదరించటం, చాలా మంది బౌద్ధం స్వీకరించడం తెలిసిందే. మోదీ భూటాన్ లో వున్నంత సేపు అక్కడి రాజు, ప్రధాని వారి బృందం, దేశ ప్రజలు మాకు భారత ప్రధాని మోదీ ఓ ఆత్మీయుడు అని కొనియాడటం గొప్ప విషయం. ప్రపంచంలో ఏ దేశ ప్రధానికి ఇటువంటి ఆధారన, అభిమానం ఉండదు. అందుకే భూటాన్ రాజు మోదీ, భారత్ మాకు పెద్దన్న అని కొనియాడాడు. భారత్ లో ప్రభుత్వాలు మారినా భారత్ మాకు ఎప్పుడు అండగానే ఉంటుంది. భారత్ ను మేము ప్రేమిస్తాం అని భూటాన్ పేర్కొనడం ఇరు దేశాల మధ్య ఎటువంటి దౌత్య బంధం ఉందొ అర్థం చేసుకోవచ్చు. ధింపు, న్యూ ఢిల్లీ మధ్య సంబంధాలు ఎన్నటికీ తెగిపోవు, అది పటిష్టం అని రెండు దేశాలకు తెలుసు. అటువంటి బలమైన బంధం ఎప్పటికి సమసి పోకుండా ఉండాలని, ఒకరికొకరు సహాయ, సహకారాలు అందించుకోవాలని కోరుకుందాం.

కనుమ ఎల్లారెడ్డి, ఆస్టిన్, టెక్సస్ స్టేట్, అమెరికా,93915 23027.

# త్యాగశీలి "హోలిక"

హోలీని రంగుల పండుగగా మనమంతా గుర్తుంచుకుంటాం. ఈ పండుగ వెనుక ఒక పౌరాణిక కథ ఉంది. పురాణాల ప్రకారం హోలి పండుగకు ఒక ప్రాశస్త్యం ఉంది. హిరణ్యకశిపుని సోదరి అయిన హోలిక దగ్ధమైన వృత్తాంతానికి ప్రతీకగా హోలీ వ్యాప్తిలోకి వచ్చిందనే కథనం ప్రచారంలో ఉంది. దైవభక్తి కలిగిన వారిని కష్టాలనుంచి కాపాడి ఎల్లవేళలా వారికి దేవుడు రక్షణగా ఉంటాడనే... ప్రహ్లాదుని ద్వారా అందిన సందేశమే హోలిక కథలో ఉన్నదని హేమాద్రికాండ, భవిష్యత్ పురాణం, ధర్మసింధు, నిర్ణయసింధుల్లో ఉంది. హోలిక రాక్షస వర్గానికి చెందినదిగా భావిస్తున్నా... వాస్తవానికి ఆదిమ జాతి సంతతిలో పుట్టి, తనకంటూ ఒక విశిష్టతను కలిగి వుండటం విశేషం. రావణాసురుడు ఎంత గొప్ప శివభక్తుడో హోలిక కూడా అంతటి భక్తితో బ్రహ్మదేవుని



మెప్పించి మాయా వస్త్రాన్ని పొందినదని చెబుతారు. హోలిక హిరణ్యకశిపుని సోదరి. కుమారుడైన ప్రహ్లాదుడు విష్ణు భక్తి పరాయణుడు కావడంతో ఆగ్రహించిన తండ్రి హిరణ్య కశిపుడు, అతడిని ఎలాగైనా సరే మార్చాలని లేదంటే వధించాలని అనేక ప్రయత్నాలు చేస్తాడు. పదే పదే నారాయణ మంత్రం జపిస్తున్న ప్రహ్లాదుడు విష్ణుమూర్తి అనుగ్రహం వల్ల క్షేమంగా ఉంటాడు. చివరకు హిరణ్యకశిపుడు ఒక ఉపాయం ఆలోచిస్తాడు. బ్రహ్మదేవుడి వరం వల్ల హోలిక పొందిన మాయా వస్త్రం ఎంతటి భయంకరమైన అగ్ని స్పృశించినా తట్టుకుంటుంది. ఆ వస్త్రాన్ని ధరించిన వారిని అగ్ని ఏమి చేయలేదు. హోలికను ఆ వస్త్రాన్ని ధరించమని చెప్పి, ప్రహ్లాదుడిని ఆమె ఒడిలో కూర్చో బెట్టి, భటుల చేత నిప్పు అంటింప జేస్తాడు హిరణ్యకశిపుడు. అయితే విష్ణు మాయ వలన హోలిక కప్పుకున్న ఆ వస్త్రం గాలికి ఎగిరిపోయి ఆమె దగ్ధమవుతుంది. ప్రహ్లాదుడు మాత్రం క్షేమంగా బయట పడతాడు. ఈవిధంగా హోలిక దగ్ధమైన వృతాంతానికి ప్రతీకగా హోలీ పండుగ వ్యాప్తిలోకి వచ్చిందని చెబుతారు. అరణ్యవాసం తర్వాత రాముడు సీతపై నీలాపనిందలు వేసి అగ్ని పరీక్ష పెడితే ఆమె భర్త మాట జవదాటలేదు కదా అలాగే హోలిక ప్రమాదం పొంచి ఉన్నదని తెలిసి కూడా తన సోదరుడు హిరణ్యకశిపుని ఆజ్ఞను కాదనకుండా తన మేనల్లుడైన ప్రహ్లాదునితో కలిసి అగ్ని ప్రవేశానికి పూనుకున్న త్యాగధనురాలు. ఆత్మ బలిదానానికైనా వెనకాడలేదు అంటే హోలిక నిస్వార్థమైన త్యాగధనురాలు అని చెప్పవచ్చు. ఆదిమ జాతులైన మూలవాసుల ఔదార్యం, ఆత్మ త్యాగాలు పురాణాలను బట్టి పూర్వకాలం నుంచి నేటి కాలం వరకు కొనసాగుతున్నవే కదా !

గుమ్మడి లక్ష్మి నారాయణ,
- ఆదివాసీ రచయితల వేదిక,

## హోలీ ఆనందాల రంగుల కేళీ

మనిషి జీవితం రంగుల మయం కావాలి
రాగ ద్వేషాలకు అతీతంగా
జీవితం రంగులమయమని
తెలిపేది హోళీ
కుల మత బేధం లేకుండా
ధనిక పేద మధ్య తరగతి తేడా లేకుండా
ప్రజలంతా ఆనందోత్సావాలతో
జరుపుకునే పండుగ
హోళీ చిగురించే ఆకులు
వికసించే పుష్పాలు
వసంత రుతువు ఆగమనం
ప్రకృతి రంగులమయ మైనట్లు
మనిషి జీవితం సుఖ దుఃఖాల కలబోత
మనిషి జీవితం రంగుల మయం కావాలని
ప్రకృతి ఇచ్చే సంకేతానికి హోళీ
ప్రతీక కావాలి
వయసుతో నిమిత్తం
లేకుండా అన్ని వయసుల వారు సందడి
చేసేది హోళీ
చెడు మీద మంచి సాధించిన
విజయానికి ప్రతీక హోళీ
మనలో ఉన్న చెడును దహనం చేసి
ప్రేమ అనురాగం
ఆప్యాయత అభిమానం
అనుబంధాల వికాసానికి హోళీ ఆలంభణ
కావాలి
హోళీ రోజు చల్లుకునేవి
రంగులు కావు
అనురాగ ఆప్యాయతలు
కలిసిన పన్నీటి రంగుల జల్లులు
జీవితంలో నిర్మలత్వం
స్వచ్ఛమైన మనసుతో
సమాజంలో ప్రేమను
పెంచి పంచడమే హోళీ పరమార్థం కావాలి
హోళీ అందరి జీవితాలలో నూతన
వెలుగులు నింపాలి
హోళీ మన జీవితంలో తేవాలి సుఖ శాంతి
సౌభాగ్య విజయాలను
హోళీ మన జీవితంలో నింపాలి ఆనంద పరి
మళాలు

నేదునూరి కనకయ్య
రాష్ట్ర అధ్యక్షుడు తెలంగాణ ఎకానమిక్ ఫోరం
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక

## శుభకార్యానికి హాజరైన విజయ్ రామ్ రెడ్డి




**కుత్బుల్లాపూర్, మార్చి 24 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని సిటీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో డివిజన్ బీఆరెఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు పత్తి శ్రీనివాస్ కూతురి వివాహ ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో లో డివిజన్ బీఆరెఎస్ అధ్యక్షులు డి. విజయ్ రామ్ రెడ్డి హాజరై శుభాశీస్సులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకరి శివ ముదిరాజ్, డాక్టర్ శోబాన్ బాబు, మల్లికార్జున్, విజయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సొంటి రెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, మార్చి 24 (నినాదం న్యూస్) :** లక్ష్మణ్ నాయుడు, సరస్వతి కుమార్తె విజయలక్ష్మి నాగభూషణ్ ల రిసెప్షన్ కార్యక్రమానికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంటిరెడ్డి పున్నారెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## మిథిలా నగర్ కల్చర్ల అసోసియేషన్ నిర్వహించిన 3 కేరన్‌లో పాల్గొన్న కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, మార్చి 24 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మిథిలా నగర్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 3కే రన్/ నడక పోటీలలో డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ఔత్సాహికులతో కలిసి పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కల్చర్ల అసోసియేషన్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిరుపేద ముస్లింలకు నిత్యవసర సరుకులను పంపిణి చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, మార్చి 24(నినాదం న్యూస్) :** డా"ఏఎస్ రావు నగర్ లోని జామా మజిద్ ఏ మహుమ్మదీయ లో లయన్ మహమ్మద్ రియాజ్ ఏర్పాటు చేసిన నిరుపేద ముస్లింలకు బియ్యం తో పాటుగా నిత్యవసర సరుకుల పంపిణి కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని నిరుపేద ముస్లింలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం సోదరులు ముప్పై రోజులు కఠిన ఉపవాస దీక్షలు చేస్తూ ఎంతో నిష్టగా రంజాన్ మాసాన్ని జరుపుకుంటారని, ముస్లిం సోదర సోదరీ మనులందరికీ రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, మైనార్టీ అధ్యక్షుడు బద్రుద్దీన్, డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, ఎస్ ఏ రహీమ్, గిరి బాబు, మహేష్ గౌడ్, స్థానిక కాలనీ వాసులు, మైనారిటీ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ మోడల్ స్కూల్ వార్షిక వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**కాప్రా, మార్చి 24(నినాదం న్యూస్):** ఏ ఎస్ రావు నగర్ బ్రాంచ్ కాప్రా లోని ఎర్రలలిత గార్డెన్ లో ఏర్పాటు చేసిన గౌతమ్ మోడల్ స్కూల్ వార్షిక వేడుక కి ముఖ్య అతిథిగా గౌరవ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో స్కూల్ యాజమాన్యం డైరెక్టర్ అశ్విని, డీన్ గౌతమ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు, తదితరులు పాల్గోన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం జయప్రదం చేద్దాం

## కోలన్ హనుమంత రెడ్డి





**కుత్బుల్లాపూర్, మార్చి 24 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజవర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈనెల 26 మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజవర్గం లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయుటకు సమన్వయంతో పనిచేయాలని కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి తెలిపారు. ఈ సన్నాహక సమావేశానికి మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి మంత్రివర్యులు రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి హా జరుగుతున్నారని పేర్కొన్నారు. ఆ సమావేశం విజయవంతం చేయడం కోసం ఆదివారం కుత్బుల్లాపూర్ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై సమాలోచన చేశారు.ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ 26న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి నియోజకవర్గంలో ప్రతి ఒక్క కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యేలా నాయకులు సమన్వయము చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రావణ్ కుమార్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి, దుండిగల్ ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి, బాచుపల్లి కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కృష్ణ రెడ్డి, మైనారిటీ చైర్మన్ అంజద్, కాంగ్రెస్ నాయకులు సంజీవ రెడ్డి, శివ కుమార్, ఎల్లయ్య కాకా, డివిజన్ నాయకులు ఎండి.లాయక్, నరేందర్ రెడ్డి, పండరి, పెరికె శివ, సంతోష్, శ్రీధర్ రెడ్డి, జాకీర్, రాధాకృష్ణ, బేకు శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, జక్కుల మహేష్ యాదవ్, మహిళా నాయకులు కౌసల్య, గంగుల అంజలి యాదవ్, ఎస్.కె. రఫియా బేగం, సుజాత యాదవ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, యూత్ నాయకులు, ఐ ఎన్ టి యు సి నాయకులు పాల్గొన్నారు.

### శ్రీరామనవమి వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరుకావాలని

## మేయర్ దంపతులకు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, మార్చి 24 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఏప్రిల్ 17 శ్రీరామనవమి వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరుకావాలని మేయర్ దంపతులు కొలను నీలా గోపాల్ రెడ్డికి ప్రత్యేక ఆహ్వానం అందజేశారు. ఆదివారం మేయర్ దంపతులు కొలను నీలా గోపాల్ రెడ్డిలను కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ కార్పొరేటర్,ఆలయ కమిటీ చైర్మన్ ఆగం రాజు ముదిరాజ్, స్థానిక డివిజన్ అనుబంధ కమిటీల సభ్యులు,నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా వచ్చే నెల 15న కౌసల్య కాలనీ శ్రీ వెంకట శివ రామాలయం లో వారి ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ సీతారామాంజనేయ,శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర శ్రీ శివపంచాయతన శ్రీ లలితా పరమేశ్వరి నవగ్రహ ప్రతిష్టా,మహా కుంభాబిషేక మహోత్సవ వేడుకకు అదే విధంగా 17న నిర్వహించే శ్రీ రామ నవమి వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కాగలరని ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం,సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్,స్థానిక డివిజన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి,యూత్ ప్రెసిడెంట్ బద్రి,అనుబంధ కమిటీల సభ్యులు,నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు,ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థి కఠోర శ్రమతోనే... విప్లవాత్మకమైన మార్పులు

- దేశ వ్యాప్తంగా నిర్వహించిన సైనిక్, ఆర్ఎంఎస్ పరీక్షల్లో క్రాంతికీన్ విద్యార్థుల హవా
- దేశ పరిపాలన విభాగాల్లో సైనిక్, ఆర్ఎంఎస్ యువతే అధికం
- సైనిక్, ఆర్ఎంఎస్ పరీక్షల్లో క్రాంతికీన్ విద్యార్థుల హవా
- క్రాంతికీన్ అకాడమీ శిక్షణ అభినందనీయం




**దమ్మాయిగూడా మార్చి24 (నినాదం న్యూస్) :** ఉత్తమ శిక్షణతోనే ఉన్నతమైన చదువుల్లో రాణిస్తారని, దేశ మనుగడలో సైనిక్, ఆర్ఎంఎస్ సూల్స్ విద్యార్థులు ప్రత్యేకత కనబర్చుతారని, క్రాంతికీన్ అకాడమీ శిక్షణ అభినందనీయమని టీపీసీసీ రాష్ట్ర అధికారప్రతినిధి డాక్టర్ రియాజ్ అన్నారు. దేశ వ్యాప్తంగా నిర్వహించిన సైనిక్, ఆర్ఎంఎస్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన క్రాంతి కీన్ అకాడమీ విద్యార్థులకు దమ్మాయిగూలోని క్రాంతికీన్ అకాడమీలో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ లావణ్య ఆధ్వర్యంలో సన్మానం చేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ రియాజ్, డీఆర్డీవో పద్మజారాణి, ఎన్సీఈఆర్టీ మెంబర్ సీహెచ్ ఉమాలు హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ విద్యార్థి దశే... జీవిత దశ అవుతుందని, ఆధునిక కాలంలో నైపుణ్యంతో కూడిన చదువు ల్లో విద్యార్థులు ప్రతిభ కనబర్చాలని సూచించారు. సైనిక్, ఆర్ఎంఎస్ పాఠశాల్లో విద్యార్థులు చదువుతోపాటు, క్రీడలు, సమాజం పై పూర్తి అవగాహన కలుగుతుందని, దేశ పరిపాలన విభాగంలో విద్యార్థులే కీలకం అవుతున్నారని అన్నారు. విద్యార్థులు విషయాన్ని అర్థం చేసుకొని చదివే విధానం అలవాటు చేసుకోవాలని, చదువే విద్యార్థికి మూలమని పేర్కొన్నారు. క్రాంతికీన్ పాఠశాలలో చదవిన విద్యార్థులు పోటీ పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధిస్తున్నారని పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ లావణ్య. ప్రిన్సిపల్ కళ్యాణి అన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష లో 44వ ర్యాంకు, తెలుగు రాష్ట్రాల్లో మూడో ర్యాంకు అద్వైత్ రెడ్డి సాధించారని, అభిరాంరెడ్డి, విజయ్ విహాన్, విజేత ఉత్తమ ర్యాంకులు సాధించారు. 32 మంది విద్యార్థులు 5వేల ర్యాంకులు సాధించారని తెలిపారు. సైనిక్, ఆర్ఎంఎస్ పోటీ పరీక్షల్లో ఉత్తమ శిక్షణను అందించి విద్యార్థులను ఉత్తమ ర్యాంకులు సాధించేలా ప్రోత్సాహించిన క్రాంతికీన్ పాఠశాల బృందాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. జేఈఈ మెయిన్స్ లో 98.6 శాతం మార్కులు క్రాంతికీన్ అకాడమీ పూర్వ విద్యార్థి సృజన్ రెడ్డిని అభినందించారు. అనంతరం క్రాంతికీన్ అకాడమీలో విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించినందుకు సన్మానం చేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## చాకలి ఐలమ్మ పోరాటస్ఫూర్తిని మహిళలు, యువకులలో నింపుదాం



**మల్కాజిగిరి, మార్చి 24(నినాదం న్యూస్):** చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటితరం మన పిల్లలలో, మహిళలలో, యువకులలో నింపుదామని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జ్యోతి నగర్ దోబీ ఘాట్ లో మల్కాజిగిరి రజక సంఘం, వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చాకలి ఐలమ్మ (పాత విగ్రహాన్ని కొంత మంది మొన్న ధ్వంసం చేశారు) నూతన విగ్రహానికి శుద్ధి కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలోనే మినీ ట్యాంక్ బండ్ పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందామని, రజక సోదరుల అభివృద్ధికి మల్కాజిగిరిలోని వివిధ పార్టీల నాయకులు కట్టుబడి ఉన్నారని, కొంతమంది చేసిన దుందుడుకు చర్యలు తీసుకోవాలని, ఏ నాయకులను, వర్గాలను నిందించొద్దని, స్థానికంగా అందరం కలిసి మెలిసి ఈ సమస్యను పరిష్కరించుకుందామని, మల్కాజిగిరి లో త్వరలో అఖిలపక్షం సంబంధిత అధికారులను కలిసి, దోబీ ఘాట్ అభివృద్ధికి సహకరించమని కోరదామన్నారు. కరణం గోపి, వగ్గు చంద్రశేఖర్, కృష్ణమూర్తి, సతీష్, అఖిల భారత ధోబి సంఘం నాయకులు శంకర్, సంపత్, సత్యనారాయణ, దుర్గాప్రసాద్, జైశ్రీరామ్ కిరణ్, శ్రీకాంత్, తిరుపతి, సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

- బియ్యం విలువ రూ.4లక్షల90వేలు
- తొర్రూరు ఎస్సై జగదీష్




**తొర్రూరు, మార్చి 24(నినాదం న్యూస్):** ప్రభుత్వం పేద ప్రజలకు అందజేస్తున్న పిడిఎస్ బియ్యాన్ని లారీ లో అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు తొర్రూరు ఎస్సై జగదీష్ తెలిపారు. ఆదివారం తొర్రూరు పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ డివిజన్ కేంద్రం లోని వరంగల్- ఖమ్మం జాతీయ రహదారి తనిఖీలు చేస్తుండగా దుబ్బ తండా వద్ద మహబూబాబాద్ నుండి మహారాష్ట్రకు వెళ్లే ఎంహెచ్ 37 టి 2176 గల లారీలో తనిఖీ చేయగా సుమారు 24. 5 టన్నుల పీడియోస్ బియ్యాన్ని గుర్తించడం జరిగిందన్నారు. బియ్యం విలువ సివిల్ సప్లై అధికారుల అంచనా ప్రకారం రూ.4 లక్షల 90వేలు ఉంటుందని, గూడూరు, నెక్కొండ మండలాల లోని గ్రామాలలో చిన పీడియోస్ బియ్యం మహారాష్ట్రకు తరలిస్తున్నారని తెలిపారు. లోడ్ చేసిన వ్యక్తి, మహారాష్ట్ర లో దిగుమతి చేసుకునే వ్యక్తి ఇద్దరిని గుర్తించడం జరిగిందని, వీరిద్దరి ఫోన్లు స్విచ్ ఆఫ్ వస్తున్నాయని అన్నారు. లారీ డ్రైవర్ మనోజ్ ధర్మదాస్ గులాడే పై నమోదు చేయడం జరిగిందని తెలిపారు. బియ్యం అక్రమ రవాణా పై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని రెండు మూడు రోజుల్లో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. ఈ తనిఖీల్లో ఎస్సై రాజు, సిబ్బంది మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు

- మీ జీవితాల్లో రంగుల వెలుగులు నిండాలి
- ప్రశాంతమైన వాతావరణంలో హెూలీ ఆడుకోండి
- కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్



**జమ్మికుంట, మార్చి 24 (నినాదం న్యూస్):** మీ జీవితాల్లో రంగుల వెలుగులు నిండాలని ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణం లో హెూలీ పండుగను జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ అన్నారు. అన్ని రంగుల కలయికలాగా మన జీవితాల్లో కూడా కష్టసుఖాలు ఉంటాయని వాటిని స్వాగతిస్తూ జీవితాన్ని ముందుకు సాగించాలని ఆయన అన్నారు. హెూలీ పండుగను ప్రజలందరూ కూడా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా యువకులు హానికరమైన రసాయనాలను చల్లుకోకుండా హెూలీ పండుగను సరదాగా జరుపుకోవాలని మీరు ఇబ్బంది పడి ఎదుటివారిని ఇబ్బంది పెట్టకుండా సంతోషంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత పేద ప్రజలకు ముఖ్యంగా మహిళలకు ప్రభుత్వం ప్రకటించిన పథకాలను అందిస్తూ వారి సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలకు మరిన్ని పథకాలను అందించడానికి సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. హుజరాబాద్ నియోజకవర్గం ప్రజలు ధైర్యవంతులని వారు ఎప్పుడు ఏది చేయాలో అది చేస్తారని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించి నిజమైన హెూలీ పండుగను అప్పుడు జరుపుకోవాలని ఆయన అన్నారు. మరొకసారి నియోజకవర్గ ప్రజలకు ఆడబిడ్డలకు అన్నదమ్ములకు అక్కచెల్లెళ్లకు అందరికీ పేరుపేరునా హెూలీ శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.

## ఫంక్షన్ హాల్స్ నందు చోరీలకు పాల్పడుతున్న దొంగలు అరెస్ట్



**కరీంనగర్, మార్చి 24(నినాదం న్యూస్ ):** కరీంనగర్ ఖాన్ పురా కు చెందిన మహమ్మద్ రహీం బొమ్మకల్ ఫ్లైఓవర్ దగ్గరలోని అమ్మనిష్ సెంటర్ నందు జిమ్ ట్రేట్కనర్గా పనిచేయగా, అట్టి సెంటర్ కు ఈత నేర్చుకోవడానికి వెళ్లిన 12 సంవత్సరాల చిన్న బాలుడి తో పరిచయం ఏర్పడగా, ఇద్దరూ తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు సులువుగా సంపాదించాలని ఉద్దేశంతో ఫంక్షన్ హాల్స్ నందు దొంగతనాలు చేయుటకు నిర్ణయించుకొని, ఫంక్షన్స్ జరిగే ఫంక్షన్ హాల్స్ యొక్క సమాచారాన్ని రహీం తన స్నేహితుడైన ఆటో డ్రైవర్ మైసన్ బిన్ హది తో తెలుసుకొని, అట్టి ఫంక్షన్ హాల్స్ కు రహీం, చిన్న బాలుడిని తన బైక్ పై తీసుకొని వెళ్లి, అట్టి హాల్స్ ముందు రహీం బైక్ పై బయటే ఉండగా, చిన్న బాలుడు ఫంక్షన్ హాల్స్ లోపలికి వెళ్లి, ఆజాగ్రత్తగా పెట్టిన వారి హ్యాండ్ బ్యాగ్స్ నుండి బంగారాభరణాలు, నగదు దోచుకుని బయటకు వచ్చి రహీంతో కలిసి బైక్ పై పారిపోయేవారు. అలా కరీంనగర్, బొమ్మకల్ , అలుగునూర్ హుజురాబాద్ లలోని పలు ఫంక్షన్స్ హాల్స్ నందు దొంగతనాలకు పాల్పడి బంగారు ఆభరణాలు, లాప్ టాప్, డబ్బులు చోరీ చేసినారు. అలా చోరీ చేసిన బంగారు అభరణాలలో కొన్నిటిని అమ్మడానికి గాను నిన్నటి రోజున వరంగల్ కు చిన్న బాలుడు మై సన్ బిన్ హాది లు కలిసి బైక్ పై వెళ్తుండగా, ఎల్ఎండి కాలనీ ఎస్సై బి. చేరాలు సిబ్బందితో కలిసి వారిని పట్టుకుని అరెస్టు చేసి వారి నుండి నాలుగు గ్రాముల బంగారు ఉంగరాలు, రెండు సెల్ ఫోన్లు , ఒక లాప్ టాప్ మోటార్ సైకిల్ ను స్వాధీన పరుచుకొని నిందితులు ఇద్దరినీ జైలుకు పంపినారు. ఆ తరువాత ముఖ్య నేరస్తుడైన మహమ్మద్ రహీమ్ ను పట్టుకోవడానికి గాను, కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి టాస్క్ పోర్స్ సిఐ రవీందర్, ఎస్బిఐ సృజన్ రెడ్డి, కొత్తపెల్లి ఎస్సై సాంబమూర్తి ఎల్ఎండి కాలనీ ఎస్సై చేరాలు ఆధ్వర్యంలో 4 బృందాలను ఏర్పాటు చేయగా, ముఖ్య నిందితుడైన మహమ్మద్ రహీం దొంగిలించిన బంగారు సొత్తు తో ఏక్కడికైనా పారిపోదామని కరీంనగర్ బస్టాండ్ కు వస్తుండగా జిల్లా పరిషత్ కరీంనగర్ ఆఫీస్ ముందు పోలీసులు పట్టుకొని అతడి దగ్గర నుండి 150 గ్రాముల బంగారు ఆభరణాలను రెండు సెల్ఫోన్లను స్వాధీన పరుచుకొని రిమాండ్ కు తరలించారు. ముగ్గురు దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎల్ఎండి కాలనీ ఎస్సై బి. చేరాలు, కొత్తపెల్లి ఎస్సై సాంబమూర్తిని, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు కానిస్టేబుల్ శ్రీనివాస్ టాస్కోఫర్స్ సిబ్బందిని కరీంనగర్ సిపి ప్రత్యేకంగా అభినందించినారు.

ఇల్లందు నినాదం కథనానికి స్పందన

## దళారులను నమ్మి మోసపోవద్దు : జిఎం


నినాదం
Ninadam Telangana - 24 Mar 2024 - Page 6
ఓసిలో ఉద్యోగాల పేరిట దళారుల చేతివాటం.?
- 21.24 ఏరియాకు చెందిన వ్యక్తులు కాంట్రాక్టర్స్ అవతారం..
- మెడికల్ పేరిట రూ.3 వేలు వసూల్..

**ఇల్లందు, మార్చి24(నినాదం న్యూస్):**
త్వరలో సింగరేణి ఏరియా ఇల్లందు జెకె ఓసిలో ఎక్స్టెన్షన్ పేరిట ప్రారంభం కానున్న పూసపల్లి ఓసిలో ఉద్యోగాలంటూ కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగుల నుంచి డబ్బులు దండుకుంటున్న తరుణంలో ఆదివారం నినాదం దినపత్రికలో ప్రచురించిన "ఓసిలో ఉద్యోగాల పేరిట దళారుల చేతివాటం..?" కథనానికి ఏరియా జిఎం జాన్ ఆనంద్ స్పందించి ప్రకటన విడుదల చేశారు.ఇప్పటివరకు నూతన ఉపరితల గనికి సంబంధించిన ఎటువంటి ఉద్యోగ నియామక ప్రక్రియను చేపట్టలేదని,దానికి సంబంధించిన అటవీ ఇతర అనుమతులు రావాల్సి ఉందని,కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లయితే ఇల్లందు ఏరియా సింగరేణి సంస్థ అధికారికంగా ప్రాజెక్టు పరిసర ప్రాంత నిరుద్యోగ యువత యువకులకు పత్రిక ప్రకటన ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు.నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు దండుకునే దళార్ల వివరాలను సింగరేణి మేనేజ్మెంట్ దృష్టికి తీసుకొస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదేవిధంగా అధికారులకు దళారులతో ఎటువంటి సంబంధం లేవని స్పష్టం చేశారు.నిరుద్యోగులు దళారుల మాట నమ్మి మోసపోవద్దని సూచించారు.

## ఇక లోకల్ అవసరాలకు ఇసుక ఉచితం

- మండలంలో ఇకనైనా ఈ అక్రమ ఇసుకకు చెక్ పడేనా
- ఇక లోకల్ అవసరాలకు ఇసుక ఉచితం
- వాగుల నుంచి తీసుకునేందుకు అనుమతి
- కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ



**ముదిగొండ 24 (నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఇసుక కొరత రావద్దన్న ఉద్దేశంతో స్థానిక అవసరాలకు, సొంత ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా వాడుకునేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఇసుక లభ్యత లేదన్న కారణంతో ఇంటి నిర్మా ణాలు ఆగిపోరాదని పేర్కొంది. ఇందు కోసం స్థానికంగా ఉండే వాగుల్లోంచి ఇసుకను ఉచితంగానే తీసుకెళ్లేందుకు అవకాశం కల్పిస్తూ మైనింగ్ డిపార్ట్ మెంట్ సెక్రటరీ మహేష్ దత్ ఎక్కా శనివారం ఉత్తర్వులు జారీచేశారు. గ్రామాల్లో నిర్మాణాలకు ఆటంకం లేకుండా స్థానిక అవసరాలకు సమీపంలోని వాగుల నుంచి ఇసుకను ఉచితంగా తీసుకెళ్లవచ్చని, అవసరమైనవారు ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లలోనూ రవాణా చేసుకోవచ్చని వెల్లడించారు. ప్రభుత్వం మంచి ఉద్దేశంతో ప్రజల అవసరాలు దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకుందని, ఈ అవకాశాన్ని దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా ముదిగొండ మండలంలోని పెద్దమండవ, గంధసిరి గ్రామాలకు మున్నేరు ఆనుకొని ప్రవేశించటంతో ఇసుక పుష్కలంగా ఉంటుంది. దీంతో అక్రమ ఇసుక రవాణ కూడా అధికారుల నిర్లక్ష్యంతో పుష్కలంగానే జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారలు అక్రమ చెక్ పెట్టి, ఈ ఉచిత ఇసుకనైనా మండల ప్రజలకు సక్రమంగా అందిచేనా అనే సందేహాలు మండల ప్రజలకు పోలేదు.

## ఎన్నికల నిబంధనలు అతిక్రమించవద్దు : డిఎస్పి చంద్రభాను



**ఇల్లందు,మార్చి24(నినాదం న్యూస్):**
రానున్న పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయ పార్టీ నేతలు ఎన్నికల నిబంధనలను అతిక్రమించవద్దని డీఎస్పీ ఎన్.చంద్రభాను తెలిపారు.ఆదివారం పట్టణంలోని స్థానిక ఐతా ఫంక్షన్ హాల్లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సూచన మేరకు ఎస్ హెచ్ ఓ టి.కరుణాకర్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీ నేతలతో పార్లమెంట్ ఎన్నికల కోడ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ మేరకు డిఎస్పీ ఎన్.చంద్రభాను ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు,ఘర్షణ వాతావరణం,పార్టీ తగాదాలాంటి వివిధ అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చట్టారీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా ఎన్నికలకు ప్రజలు సహకరించాలని కోరారు.అనంతరం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తికి సిపిఆర్ తో ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ నాగరాజును శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## హిందూ వాహిని ఆధ్వర్యంలో ఘనంగా కామ దహనం



**జగిత్యాల, మార్చి 24(నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం రాత్రి గడియారం వద్ద హిందూ వాహిని ఆధ్వర్యంలో కామ దహన కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా మొదటగా ప్రత్యేకంగా కట్టెలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి కామ దహన కార్యక్రమానికి హిందు వాహిని సభ్యులు బిజెపి నాయకులు పట్టణ ప్రజలు పాల్గొని కామ దహనం చుట్టూ తిరుగుతూ భక్తిశ్రద్ధలతో శ్రీరామనామ భజనలతో దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని సభ్యులు వేముల సంతోష్, ఉద్దిబర్తి సంతోష్ చారి, అంకార్ సుధాకర్, కిశోర్ సింగ్, వీరబత్తిని అనిల్, హిందు వాహిని సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న మతాల సాంప్రదాయమే రంగుల హెూలీ పండుగ






**మణుగూరు మార్చి 24 ( నినాదం న్యూస్) :**
విభిన్న మతాల సంప్రదాయమే రంగుల హెూలీ పండుగ ప్రత్యేకత సంతరించుకుంటుంది. మతాలకతీతంగా భావాలను విడనాడి ఐక్యమత్యంతో జరుపుకోవాలని హెూలీ పండుగ ప్రత్యేకత. ఈ పండుగ ప్రతి ఏడాది పాల్గొన్న మాసంలో పూర్ణిమ రోజున జరుపుకుంటారు. పండగ యొక్క ప్రత్యేకత పురాణ కాలంలో హిరణ్యకశిని అనే రాక్షసుడు ప్రజలపై ఆకృత్యాలకు పాల్పడుతూ ప్రజలను నానా ఇబ్బందులు పాలు చేసేవాడు. తన సొంత పుత్రుడైన ప్రహ్లాదుడు విష్ణు భక్తుడు అది నచ్చ క కొడుకు అయినా ప్రహ్లాదుడిని అనేక రకాల ఇబ్బంది పెడుతూ బెదిరిస్తూ ఉండేవాడు ప్రహ్లాదుడు విష్ణు దేవుని పూజించేవాడు. కొడుకు ప్రవర్తనపై విసుగు చెందిన తన తండ్రి హిరణ్యకశిపుడు మరణించాలని నోట్లో విషం పోసిన అది అమృతంగా మారిపోయింది. అంతకి ఊరుకోక ఏదైనా కాసిప్పుడు ఏనుగులతో తొక్కించి ప్రహ్లాదులను వధించాలని బటులను ఆదేశించాడు. కానీ ప్రహ్లాదుడికి విష్ణుమూర్తి దయతో ఎటువంటి హాని జరగలేదు. అంతటితో ఆగని ఈరన్న కాష్ ఇప్పుడు కొడుకు పై కక్ష పెంచుకొని విష సర్పాలున్న గదిలో వేసి హింసించిన ప్రహ్లాదుడికి ఎటువంటి హాని జరగలేదు. చివరకు హిరణ్యకశిపుడు తన సోదరి హోలిక అనే రాక్షసిని శితిమంటల్లో కూర్చోవాలని ఆజ్ఞాపించాడు. మంటల నుండి రక్షించే సాలువను ఆమె ధరించిన, ఆమెకి ఎటువంటి హాని జరగదు. ఆమెకు మంటనుండి రక్షించే ఈ శాలువా ఆమె ప్రాణాలను కాపాడుతుంది. అనంతరం ప్రహ్లాదుని ఆదేశించాడు నీవు కూడా వెళ్లి మంటల్లో కూర్చోవాలని ఆదేశించాడు దీంతో ప్రహ్లాదుడు ఆశ్చర్యాన్ని గురై శివనామ స్పందనాన్ని స్మరించాడు. మంటలు ప్రారంభమై అందరూ చూస్తుండగానే హోలుక పైనున్న శాలువా గాలికి లెగిసిపోయి ప్రహ్లాదుడు పై పడటంతో ఎటువంటి ప్రమాదం లేకుండా ప్రహ్లాదుడు ప్రాణాలతో బయటపడ్డాడు. సాలు అను కోల్పోయిన హోలిక రాక్షసి మంటల్లో ఖాళీ మృతి చెందింది. కాలిక అనే రాక్షసి మృతికి చిహ్నంగా ప్రజలు రంగులు చల్లుకుని హెూలీ పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.కామ దహనం: హెూలీ పండుగకు మరో కథ ఉంది పురాతన కాలం గ్రంథాలను బట్టి మరో అద్భుత ఘట్టం బయల్పడింది. పార్వతికి శివుని పెళ్లి చేసుకోవాలని సహాయంగా శివుని తపస్సును భంగపరచడానికి అతనిపై పూలబాణం వదిలిన కామదేవుని శరీరాన్ని శివుడు నాశనం చేశాడు. తరువాత శివుడు తన త్రినేత్రాన్ని తెలిసి కామదేవుని శరీరాన్ని బూడిద పాలు చేశాడు. కామ దేవుని భార్య రతిక కోరిక మేరకు శివుడు కామదేవుడు నా మరలా బ్రతికిస్తాడు. కానీ భౌతిక కామం కంటే నిజమైన ఉద్దేకపూరితమైన ప్రేమ ఆధ్యాత్మిక ను తెలియజేసే మా నసిక ప్రతిరూపం మాత్రమే బతికిస్తాడు. హెూలీ విశ్వ వ్యాప్తంగా ప్రకాశించే పండుగ దీని తేజం యొక్క వివిధ తరంగాలు విశ్వవ్యాప్తంగా పయని స్తాయి. అక్కడ వివిధ రంగులు ఉత్పత్తి అయ్యే వృద్ధి పొంది వాతావరణంలో దాతు పూర్తి సంపూర్ణ ధర్మాన్ని కలిగి ఉంటాయి.

## వెంకట్యా తండాలో ఘనంగా హెూలీ సంబరాలు





- గ్రామాల్లో అంబరాన్నంటిన హెూలీ వేడుకలు
- హెూలీ పండుగ సందడి చేసిన యువకులు,మహిళలు
- గ్రామంలో హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన లైవ్ జిల్లా ఇన్చార్జి బాలునాయక్



గ్రామాల్లో హెూలీ పండుగలో భాగంగా మహిళలు బంజార నృత్యాలు ఆలరించారు. దప్పు చప్పుళ్లకు నృత్యం చేశారు. లంబాడీల ఐక్యవేదిక (లైవ్) జిల్లా ఇన్చార్జి బాలునాయక్ హెూలీ పండుగను పురస్కరించుకొని గ్రామంలోని నాయకులకు, యువకులకు, మహిళలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని నాయక్, కార్భారీ లు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు..

**కారేపల్లి, మార్చి 24 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీలో ఆదివారం హెూలీ సంబరాలు అంబరాన్నంటాయి. పండగ సందర్భంగా వెంకట్యా తండాలో లంబాడి సాంప్రదాయ పద్ధతులకు అనుగుణంగా మహిళలు దప్పు నృత్యాలు చేసుకుంటూ రంగులు చల్లుకుంటూ ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా హెూలీ వేడుకలు జరుపుకున్నారు. ఇకపోతే చిన్నారులు, యువకులు రహదారులపై నడుచుకుంటూ కేరింతలు కొడుతూ నృత్యాలు చేస్తూ తమ ఆనందోత్సవాలు రంగ రంగ వైభవంగా జరుపుకున్నారు.యువత వీధుల్లో తిరుగుతూ సవాసగాళ్లను రంగుల్లో ముంచెత్తారు. బైక్ ల మీద కేరింతలు చేస్తూ యువకులు సందడి చేశారు. పండుగ సందర్భంగా గిరిజన తండాల్లో హెూలీ సంబరాలు హెూరెత్తించాయి.

## పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ఏ ఒక్క కాల్వ కూడా తవ్విన దాఖలాలు లేవు

- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్
- పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు, మార్చి 24(నినాదం న్యూస్):**
పది సంవత్సరాల అధికారం లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఏ ఒక్క కాల్వ కూడా తవ్విన దాఖలాలు లేవని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. ఘనపూర్ రిజర్వాయర్ నుండి చెన్నూరు రిజర్వాయర్ వరకు.. రైతులు బాగుపడాలన్న ఉద్దేశం తోటి కాలువలు తవ్వించింది కాంగ్రెస్ ప్రభుత్వం.. కానీ కమీషన్లకు కక్కుర్తి పడి పది సంవత్సరాల నుండి కూడా చెన్నూరు రిజర్వాయర్ ను ఓపెన్ చేయకుండా రైతులను ముంచింది బిఆర్ఎస్ ప్రభుత్వం.. ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆనాడు రైతులు బాగుండాలని కాలువలు తవ్వించింది కాంగ్రెస్ ప్రభుత్వమే.. ఈరోజు రైతులను ఆదుకునేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. నోరు ఉంది కదా అని విమర్శించుకుంటు పోతే ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బుద్ధి చెపుతారని అన్నారు. మూడు సార్లు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా, 5 సంవత్సరాలు రాష్ట్ర మంత్రి పదవి అనువబించి పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులు ఎందుకు పూర్తి చెయ్యలేదో చెప్పాలని డిమాండ్ చేసారు.. ఇప్పుడు ఫోటోలకు ఫోజులిస్తూ రైతుల కోసం ముసలి కన్నీరు కారవడం విడ్డురంగా ఉంది అని వాపోయారు.ఎర్రబెల్లిని ఒక్కటి అడుగుతున్న రైతులపై అంత ప్రేమ ఉంటే 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు రిజర్వాయర్ పనులు ఎందుకు పూర్తి చెయ్యలేదో ప్రజాక్షేత్రంలో తెలపాలి అని డిమాండ్ చేశారు.రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని అనడం దయ్యాలు వేదాలు పలికినట్టుగా ఉందని.. మీ ప్రభుత్వంలో నష్టపోయిన రైతులకు ఎంత నష్టపరిహారం అందించారో తెలపాలని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పెదగాని సోమయ్య, కాకిరాల హరిప్రసాద్, నిరంజన్ రెడ్డి, సోమ రాజశేకర్, కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్త లు తదితరులు ఉన్నారు.

## అడ్లూరికి హెూలీ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**ధర్మారం, మార్చి24(నినాదం న్యూస్):**
ధర్మారం మండలం కాంగ్రెస్ నాయకులు ధర్మపురి క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాడే సూర్యనారాయణ,ఓరెం చిరంజీవి,అయ్యప్ప దేవాలయ వ్యవస్థాపకులు తాటి పెల్లి ఈశ్వర్ పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు మృతికి ప్రగాఢ సంతాపం





**మణుగూరు మార్చి 24 ( నినాదం న్యూస్) :** స్వార్థం పెరిగిపోయిన ఈరోజుల్లో తోటి మిత్రుడు సహచర జర్నలిస్టు ప్రాణాలను కాపాడే ప్రయత్నంలో ప్రాణదాత అన్వేషంలో మరో ఇద్దరు జర్నలిస్టులు సత్యంబాబు పూజారి చందు చివరి క్షణం వరకు చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని పలు నేతలు అభివర్ణించారు. వీరి సేవలను అభినందిస్తూ పలు రాజకీయ పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి మణుగూరు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు జగన్నాథరాజు తీవ్ర అస్వస్థ తో భద్రాచలం హాస్పిటల్ లో జాయిన్ అవ్వగా ఊపిరితిత్తులు పూర్తిగా పాడైపోయినట్టుగా డాక్టర్లను నిర్ధారించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో వైద్యుల సలహా మేరకు హైదరాబాద్ మెడికో హాస్పిటల్ కి తరలించారు. సుమారు రెండు నెలలు మృత్యువుతో పోరాడి ఆదివారం ఉదయం తుది శ్వాస విడిచారు పేద కుటుంబంలో జన్మించిన జగన్నాథరాజు ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకొని తోటి సహచర జర్నలిస్టులు తమ బాధ్యతగా భుజానేసుకుని దాతలు నుంచి భారీగా విరాళాలు సేకరించి బాధితుడికి అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఎవరు ఎక్కడ పోతే తమకు ఎందుకులే అని ఈరోజుల్లో ఎదుటివారి బాధను తమ బాధగా భావించి జగన్నాథరాజు సహాయర్థం కోసం పడరాన్ని పాట్లు పడ్డారు. మృత్యుతో పోరాడుతున్న జగన్నాథరాజును బతికించేందుకు తమ వంతు సహకారంగా తెలిసిన వాళ్లందర్నీ స్నేహితులను రాజకీయ నాయకులను వ్యాపారస్తులను ఇలా ఎంతోమంది దగ్గర ఫోన్ నెంబర్ సహాయంతో సుమారు ఐదు లక్షల రూపాయలు వాళ్ల కుటుంబ సభ్యులకి అందించి వారు ఔదార్యాన్ని చాటుకున్నారు. చూసిన రాజకీయ ప్రముఖులు తోటి జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు డాక్టర్లు ఎంత శ్రమించారు అదే రీతిలో ఇద్దరు జర్నలిస్టు సేవలు వెల కట్టలేనివని పలువురు ప్రసంచించారు. కానీ వారి ప్రయత్నానికి తోడుగా దైవ సంకల్పం తోడు కాకపోవడంతో జగన్నాథ రాజు ఈ లోకాన్ని విడిచి పోవటం ఈ ఇద్దరు జర్నలిస్టు మనసును కలిసివేసింది. మంచికి మారుపేరుగా ఉన్న జగన్నాథ రాజు సేవలను అన్ని పార్టీ నేతలు దాతలు కొనియాడారు. జగన్నాథరాజు లేకపోయినా వారి కుటుంబ సభ్యులను ఇదే రీతిలో అదుపుకునేందుకు ఆ బాధ్యతను ఇద్దరు జర్నలిస్టులు భుజాలు వేసుకున్నట్లు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది.

# గెలుపునకు ఖమ్మం ఓట్లే కీలకం

**ఖమ్మం మార్చి24, ( నినాదం న్యూస్):**
**(కట్టెకోల నాగార్జున,ఖమ్మం)**
ప్రతిష్టాత్మక ఖమ్మం పార్లమెంటరీ స్థానానికి ధీటైన అభ్యర్థి ఎంపిక గతంలో లేని విధంగా కాంగ్రెస్ అధిష్టానానికిప్పుడు పెద్ద తలనొప్పిగా తయారైంది. రాష్ట్రంలో ఎక్కడలేని బిన్న కుల వాతావరణం కేవలం ఈ ఆంధ్ర సరిహద్దు జిల్లాకే పరిమితమైంది. ఎందు కంటే పార్టీలేవైనా అధికారంలో ఎవరున్నా మెజార్టీ శాతమున్న చౌదరి, కమ్మ కుల సామాజిక వర్గాల ఓటు బ్యాంక్ ఎన్నికలలో విజయాన్ని ప్రభావితం చేసే వాతావరణ మేర్పడింది. ఈ లోకసభ స్థానానికి ప్రధానంగా ఈ జిల్లా మంత్రుల సంబంధితులకు టికెట్లిస్తే తాము గెలిపించుకొని అమ్మ సోనియమ్మకు కానుకిస్తామని వారంటున్నట్లు తెలిసింది. అందుకు ఆ ముగ్గురు అమాత్యులు ఎవరి పట్టుదలలో వారు టికెట్ వేటలో వేరువేరుగా ప్రయత్నాలను ముమ్మరం చేయడం ఆసక్తి కర చర్చనీయాశమైంది. ఎ ఎన్నికలు వచ్చినా, ఈ సామాజిక వర్గ ఓట్ల బలం ఈ జిల్లానే డామినేట్ చేసే ప్రత్యేక పరిస్థితులు దశాబ్ది కాలంగా గెలుపుని శాసిస్తున్నాయి. ఆ సామాజిక వర్గనేతనిక్కడ కాంగ్రెస్ పార్టీ పక్షాన పోటీకి దింపితే ప్రత్యర్థి పార్టీ అభ్యర్థుల పై భారీ మెజార్టీతో గెలుపు సాధ్యమనే పరిస్థితిలున్నాయి. అటువంటి గెలుపు గుర్రమైతేనే భారీ విజయం సాధ్యమని కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తున్నది.పోటీపడే జిల్లా మంత్రుల అనుచరులు జిల్లా నుంచి ప్రాతినిధ్యం



వహించే సీనియర్ మంత్రి తుమ్మల తనయుడు యుగంధర్, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన డిప్యూటీ సీఎం భట్టి సతీమణి నందిని, గృహ నిర్మాణశాఖ మంత్రి రెడ్డి కులానికి చెందిన పొంగులేటి సోదరుడు ప్రసాద్ రెడ్డిలు పోటీ పడుతున్నారు. వారే కాకుండా కమ్మ కులం నుంచి ప్రముఖ పారిశ్రామికవేత్త వివిసి సంస్థల అధినేత వివిసి రాజా (వంకాయలపాటి రాజేంద్ర ప్రసాద్) పేరు కూడా మార్మోగుతున్నది. పోటీపడే వీరందరికీ ఆ నేతల బ్యాగ్రౌండ్ తప్ప రాజకీయంగా వారందరూ కొత్తవారే. కాంగ్రెస్ హై కమాండ్ తో పాటు పిసిసిచీఫ్, సీఎం రేవంత్ రెడ్డి కూడా వీవీసీ రాజా వైపే ఎక్కువగా మొగ్గు చూపే పరిస్థితులున్నట్లు తెలిసింది. అంతేకాక వివాదాతీతుడు, అ%శీ%దరిని కలుపుకుపోయే వివిసి రాజాగా చిరపరిచితుడు, మంచిపేరున్న 30 మెగా కంపెనీలకు ఆదినేతైన ఆయన%శీ%టే, ఈజిల్లాను శాసించే ఆముగ్గురు మంత్రులకు కూడా అంగీకారం, ఆమోదమన్నట్లు తెలిసింది. పైగా చౌదరైన ఆయన, కమ్మ కుల పక్షపాతి కావడమిప్పుడు కీలకమైంది. సుమారు 3లక్షల ఓట్లున్న ఈ ప్రాంతాన్ని కమ్మ, చౌదరీలు మెజార్టీ శాతం శాసిస్తున్నారు. ఆ తరువాతే మిగతావారు. ఓ సర్వే సంస్థ కూడా ఈ విషయంగా జరిపిన తాజా సర్వేలో వివిసి రాజాకు టికెటిస్తేనే దాదాపు లక్ష 50 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు సాధ్యమని హస్తం పార్టీ అధిష్టానానికి సమాచారమ%శీ%దజేసినట్లు తెలిసింది. ఆయన కాకుండా ఆ ముగ్గురు మంత్రుల సంబంధితులకిస్తే అంత కలహాలతో పార్టీ ఓటమి ఖాయమనే వాతావరణమున్నదని చెప్పినట్లు తెలిసింది. అందుకు భిన్నంగా వ్యవహరిస్తే ఇదే కమ్మ కులస్తుడు బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ అభ్యర్థి, ప్రత్యర్థి నామకు ప్రత్యామ్నాయంగా తప్పని స్థితిలో గెలుపు ఖాయమనే ప్రజలంటున్నారు.

**-వివిసి రాజా వైపే మొగ్గు**

అభ్యర్థి ఖరారు విషయంగా అనేక కోణాలు పరిశీలించిన అదిష్టానం అన్ని అర్హతలున్న వివిసి రాజా అభ్యర్థిత్వాన్ని చివరకు ఖరారు చేసే వైపే మొగ్గు చూపే అవకాశాలేక్కువగా ఉన్నట్లు తెలిసింది. ఆ మంత్రుల ఆమోదంతో నేడో రేపో ప్రకటితమయ్యే జాబితాలో రాజా పేరు వెల్లడయ్యే పరిస్థితులు ఉన్నట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావుకు రాజా తండ్రి వెంకట వీరయ్య చౌదరి (వివిసి) ప్రధాన అంచరుడు, మొదటి నుంచి కాంగ్రెస్ కుటుంబమనే బ్యాగ్రౌండ్ కూడా ఆయనకున్నది. ఎన్నికల కోడ్ రావడంతో అన్ని పార్టీల అభ్యర్థులను ప్రకటించింది. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ఆచి తూచి ప్రకటి%శీ%చే ఆ జాబితాలో అధిష్టానం రాజా పేరు వెల్లడించే ముందు జిల్లాలోని మంత్రులు ఎమ్మెల్యేలు, రాజ్యసభ ఎంపీ రేణుకచౌదరి వంటి సీనియర్ నేతల వంటి అభిప్రాయాలను కూడా పరిగణలకు తీసుకుని గెలువు బాధ్యతలను వారికప్పగించే యోచనలో ఉన్నట్లు తెలిసింది. రేవంత్ నాయకత్వంలో అధికారంలోకి వచ్చి మంచి దూకుడు మీదున్న పార్టీకి ప్రతీ స్థానం కీలకమని భావిస్తున్నది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కీలకమైన ఈ సంకుల సమరంలో ప్రతి సీటు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నది. రాష్ట్రంలోని 17 స్థానాలలో ఈ ఎన్నికల్లో 14 సీట్ల గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులతో ముందుకు పోతున్నది. ఈ నేపథ్యంలో అవసరమైన ధీటైన అభ్యర్థులలో ఒకరైన వివిసి రాజాకే దాదాపు ఖమ్మం స్థానం ఖాయమైందన్న సంకేతాలు జిల్లా పార్టీ కందినట్లు తెలిసింది. జిల్లాలోని ఏకైక స్థానమైన ఖమ్మాన్ని రికార్డు స్థాయి మెజార్టీతో గెలిపించుకునేందుకు అమాత్యులు, ఎమ్మెల్యేలు, రాజ్యసభ సభ్యులు, పార్టీ కీలక నేతలు సిద్ధమైనట్లు తెలిసింది. అవకాశాన్ని చేజార్చుకునే పరిస్థితిలో లేదనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.

# అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవు

- **కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**



**కాటారం, మార్చి 24 (నినాదం న్యూస్)**
కాటారం సబ్ డివిజన్ పరిధిలోని లారీలు, ట్రాక్టర్లు మరియు జెసిబి డ్రైవర్లకు ఓనర్లకు కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి హెచ్చరిక జారీ చేశారు కాటారం సబ్ డివిజన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా మరియు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలించినట్లయితే సంబంధిత వాహనం డ్రైవర్ మరియు ఓనర్ పైన చట్టపరమైన కేసులు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసి కోర్టులో డిపాజిట్ చేయడం జరుగుతుందని అన్నారు. కావున ఎవరు కూడా అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా తరలించడం గాని లేదా ఇసుకని ఒక ప్రదేశంలో డంపు చేయడం గాని చేసినట్లయితే ప్రదేశానికి సంబంధించిన భూ యజమానిపై కూడా చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అవసరమైతే ఇలాంటి వ్యక్తులపై పిడి యాక్ట్ కూడా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలో గల ప్రజలందరూ సహకరించి, సరైన పద్ధతిలో ఇసుకను సద్వినియోగం చేసుకోవాలి కానీ ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయకూడదని సబ్ డివిజన్ పరిధిలో గల లారీలు, ట్రాక్టర్లు మరియు జెసిబి డ్రైవర్లకు ఓనర్లకు కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాటారం సిఐ నాగార్జున రావు , మహదేవన పూర్ సిఐ రాజేశ్వరరావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్, మహాదేవపూర్ ఎస్సై కొట్టె ప్రసాద్, కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ పాల్గొన్నారు.

## భారతీయ జనతా యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా భరత్

**మిర్యాలగూడ, మార్చి 24 (నినాదం న్యూస్)**



బిజెపి కీలక విభాగమైన భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెదమాం భరత్ నియమిస్తూ జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖీ ప్రకటించారు, మిర్యాలగూడ నియోజకవర్గంలోని వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన పెదమాం భరత్ బాల్యం నుంచి స్వయంసేవక్‌గా విద్యార్థి దశలో ఏబీవీపీలో మిర్యాలగూడ పట్టణంలో క్రియాశీలకంగా పని చేశారు. బిజెపిలో యువ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ గా మండల అధ్యక్షులు పనిచేశారు. ఈ సందర్భంగా పెదమాం భరత్ మాట్లాడుతూ బిజెపిలో కష్టపడి పని చేసే వారికి తప్పక గుర్తింపు ఉంటుందని తన నియమాపకానికి సహకరించిన రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పజెప్పిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానని పార్టీ బలోపితమే లక్ష్యంగా పనిచేస్తున్నానన్నారు.

## వూరె రాములు మృతి బాధాకరం



**చింతపల్లి, మార్చి 24 (నినాదం న్యూస్)**
మండల కేంద్రానికి చెందిన వూరె రాములు మృతి బాధాకరమని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.ఆదివారం రాములు మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఐదు వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు నట్వ గిరిధర్, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల శంకర్,ధన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు ఇరువైపులా కోళ్ల వ్యర్థాలు

- **నిత్యం దుర్వాసనతో ప్రయాణికులకు ఇబ్బంది**
- **ఎస్సారెస్పీ కాలువలో సైతం కోళ్ల వ్యర్థాలను పడేస్తున్నారు**



**తుంగతుర్తి, మార్చి 24 (నినాదం న్యూస్)**
సూర్యాపేట, జనగాం రహదారి 365 బి మార్గం వెంబడి డి.కొత్తపల్లి నుండి ప్రగతి నగర్ వరకు కొంతమంది చికెన్ స్టాళ్ల నిర్వాహకులు చనిపోయిన బాయిలర్,ఫారం కోళ్ళు వాటి వ్యర్థాలను పడేస్తున్నారు.దీంతో అవి కుళ్లి దుర్వాసన వెదజల్లుతు ఆ మార్గంలో ప్రయాణించే వాహదారులు,పాదచారులు అసౌకర్యానికి గురవుతున్నారు.ప్రధాన రహదారి కావడంతో నిత్యం వందలాది వాహనాలు అటువైపు రాకపోకలు సాగిస్తున్నాయి.దీంతో దుర్వాసన వెదజల్లుతోందని,జబ్బులు కూడా వచ్చే అవకాశం ఉందేమోనని వాహనదారులు పేర్కొంటున్నారు.

**ఎస్సారెస్పీ కాలువలో సైతం కోళ్ల వ్యర్థాలు పడేస్తున్నారు**

ఎస్సారెస్పీ కాలువలో సైతం కోళ్ల వ్యర్థాలను పడేసి పంటలకు అందే నీటిని కలుషితం చేస్తున్నారని మండల ప్రజలు అనుకుంటున్నారు.రైతులు పంటలకు ఉపయోగించే నీటిని కోళ్ల వ్యర్థాలతో కలుషితం చేస్తున్న వారిపై సంబందిత అధికారులు స్పందించి కోళ్ల వ్యర్థాలను రోడ్ల పక్క పోసి ప్రజారోగ్యానికి భంగం కలిగిస్తున్న వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా ప్రజలకు హెూలీ పండగ శుభాకాంక్షలు...

- **జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 24 (నినాదం న్యూస్)**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు పండుగ శుభాకాంక్షలు తెలియచేస్తూ ఈ సందర్భంగా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ.. వసంత ఋతువును స్వాగతిస్తూ జరుపుకునే హెూలీ పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు హెూలి పండుగ జరుపుకునేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని రసాయనాలతో చేసిన రంగులు వాడడం వల్ల ఆరోగ్య సంబంధమైన సమస్యలు వచ్చే అవకాశం ఉన్నదని అందువల్ల సహజ సిద్ధమైన రంగులను వాడాలని తెలిపారు. చిన్న పిల్లలు రంగులు చల్లుకునే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. (రంగోలి ఆడిన) రంగులు చల్లుకున్న తదుపరి పిల్లలు, యువకులు చెరువులు బావులు, కాలువల్లో స్నానాలకు వెళ్లి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని, సంతోషం మాటున ప్రమాదం పొంచి ఉందని, ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు, నియంత్రణ చేయాలన్నారు. ఈ రంగుల హెూళి పండుగ వేళ ప్రతి ఒక్కరి జీవితాల్లో అనందపు రంగులు వెల్లి విరియాలని, ప్రజలందరూ ఆనందంగా, సంతోషంగా హెూళీ పండుగ జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలుగా పసుల విజయ..



**పరకాల, మార్చి 24 (నినాదం న్యూస్)**
పరకాల కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలుగా పసుల విజయను నియమిస్తూ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి నియామక పత్రం అందజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పార్టీ అని పేదల పార్టీ అని కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని పార్టీ కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని శాసనసభ్యులు ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల మహిళా అధ్యక్షురాలు విజయ మాట్లాడుతూ నా పై నమ్మకంతో ఈ పదవి అప్పజెప్పిన శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డికి మరియు జిల్లా మహిళా అధ్యక్షురాలు సరళా దేవికి పరకాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి కి పట్టణ అధ్యక్షులు కోయడ శ్రీను మరియు కౌన్సిలర్ పంచగిరి జయమ్మ పసుల లావణ్య రమేష్ లకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి పార్టీ బలోపేతానికి పార్టీ సిద్ధాంతాల మేరకు పని చేస్తానని అన్నారు.

# గ్రీన్ ఒలంపియాడ్‌లో తేజ విద్యాలయ ప్రతిభ

**కోదాడ టౌన్, మార్చి 24 (నినాదం న్యూస్)**
గ్రీన్ ఒలంపియాడ్ లో తేజ విద్యాలయ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. ది ఎనర్జీ రిసోర్స్ ఆఫ్ ఇండియా మరియు కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పర్యావరణం పట్ల అవగాహన కల్పించడం కోసం ప్రతి సంవత్సరం గ్రీన్ ఒలంపియడ్ పోటీలను నిర్వహించడం జరుగుతుంది.గత సంవత్సరం నవంబర్ 2న నిర్వహించిన గ్రీన్ ఒలింపియాడ్ పోటీల సంబంధించిన ఫలితాలను ది ఎనర్జీ రిసోర్స్ ఆఫ్ ఇండియా ఆదివారం ప్రకటించడం జరిగింది. కోదాడ తేజ విద్యాలయ విద్యార్థులు 15 మంది విద్యార్థులు 100 లోపు ర్యాంకులు సాధించారు. లెవల్ -1 పరీక్షలో 5వ తరగతి విద్యార్థిని ఓరుగంటి లక్ష్మీ దీపిక ప్రథమ ర్యాంకు సాధించడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ సరాసరి లో తెలంగాణ రాష్ట్రం నుంచి తేజ విద్యాలయ ప్రథమ స్థానంలో నిలిచింది. మంచి ప్రతిభ చూపిన విద్యార్థులు 5వ తరగతి విద్యార్థిని నిరంజన ,వీక్ష సహస్ర , 6వ తరగతి హసిని, 7వ తరగతి విద్యార్థులు



నితీశ్ రాజ్, యూఫ్రెన్ , శ్రేష్ఠ, భవజ్ఞ , శ్రీమన , రేఖశ్రీ 8వ తరగతి ఆశ్రిత , జశ్వంత్ లు మరియు 9వ తరగతి వరలక్ష్మి, జీవన్, ఉత్తమ మార్కులతో సాధించి 100 లోపు ర్యాంకులు సాధించారు. వీరికి ప్రతిభా ధ్రువపత్రాలు అందించారు.

## కురుమ కార్పొరేషన్ కోసం వేం నరేందర్ రెడ్డికి వినతిపత్రం



**కేసముద్రం, మార్చ్ 24 (నినాదం న్యూస్)**
మహబూబాబాద్ జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారుడు అయినటువంటి వేం నరేందర్ రెడ్డికి కురుమ కార్పొరేషన్ గురించి ఆదివారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కురుమ కార్పొరేషన్ గురించి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చీర అశోక్ కురుమ, మరియు గౌరవ అధ్యక్షులు ముదిగిరి సాంబయ్య కురుమ, మాట్లాడుతూ కురుమలు మరియు గొల్లలు వేరువేరు కేటగిలో కురుమలు బి.సి-బి-11, గొల్లలు బి.సి-డి-33 ఉన్నందున కురుమలకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వేం నరేందర్ రెడ్డి వినిపించడం జరిగింది. దానికి వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి తప్పకుండా తన వంతు సహకారం అందిస్తానని కార్పొరేషన్‌ను తప్పకుండా ఏర్పాటు అయ్యే విధంగా తను సీఎం రేవంత్ రెడ్డి చెప్తానని వివరించడం జరిగింది. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా కురుమ సంఘం కమ్యూనిటీ హాల్ గురించి కూడా చర్చించడం జరిగింది . కురుమలకు మహబూబాద్ జిల్లాలో తనవంతు సహాయంగా తప్పకుండా కమ్యూనిటీ హాల్ ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు గౌండ్ల యాదగిరి, ఉపాధ్యక్షులు ఏరా ముత్తయ్య, కోరేదేవేందర్, జూకంటి కుమారస్వామి, ముదిరి కుమార్ స్వామి, కంచమొగిలి, బండి వెంకన్న, కంచ కుమార్ స్వామి మరియు కుల బంధువులు పాల్గొన్నారు.

# శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో ఘనంగా హెూలీ ఉత్సవాలు

- **పాఠశాల కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్**

**కేసముద్రం, మార్చి 24 (నినాదం న్యూస్)**
మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు ఒకరినొకరు రంగులు పూసుకొని తారతమ్యం లేకుండా రంగుల ప్రపంచంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక అభివృద్ధి, బిజీ లైఫ్‌తో ఎవరు సహజ రంగులను తయారు చేసుకోకుండా కృత్రిమ రంగులతో హెూలీ వేడుకలు జరుపుకుంటున్నారన్నారు. పండగ మోజులో కెమికల్స్ కలిపిన రంగులను వాడడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, సహజ సిద్ధ రంగులతో వేడుకలు జరుపుకోవాలన్నారు. హెూలీ పండుగ ఆనందాన్ని ఇవ్వాలే కానీ ప్రమాదాలు జరగకుండా విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రంగులను శుభ్రం చేసుకోవడం కోసం చెరువులకు,



బావులకు వెళ్లకుండా ఇంటి వద్దనే స్నానం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద వాహనాలపై నిఘా ఉంచండి




**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 24 (నినాదం న్యూస్)**
అనుమానాస్పద వాహనాల పై నిఘా ఉంచాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, జీ డబ్ల్యు ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.ఆదివారం వరంగల్ (తూర్పు) పరిధి లోని ఎంజీఎం కూడలి అన్ లిమిటెడ్ వద్ద గల ఎస్ ఎస్ టి చెక్ పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి సమర్దవంత నిర్వహణకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఏఆర్ఓ మాట్లాడుతూ ఎస్ ఎస్ టి బృందాలు సమర్థం వంతంగా నిబద్ధతతో విధులు నిర్వహించాలని, ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలను పక్కగా పాటించాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, డబ్బు, మద్యం ఇతర వస్తువుల తరలింపు పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం నిర్వహిస్తున్న రిజిస్టర్ ను కమీషనర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ టి టీమ్ ముఖ్య అధికారి శ్రీనివాస రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపేంద్ర కుటుంబాన్ని ఆదుకునే నాధుడు లేడా..?

- **ప్రభుత్వం ఇచ్చిన స్థలానికి కేటాయింపు లేక, అత్త మృతదేహం తో అవస్థ పాలు**



**కేసముద్రం, మార్చి 24 (నినాదం న్యూస్)**
కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన రాంగోజు ఉపేంద్ర అత్తగారు నిన్నటి రోజున సాయంత్రం మూడు గంటల ప్రాంతంలో రాంగోజు రుక్కమ్మ మరణించగా కేసముద్రం స్టేషన్ లో ఒక కిరాయి ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. రాంగోజు రుత్తమ్మ మరణించగా అద్దె ఇంటి యజమాని డెడ్ బాడీని ఇక్కడ వేయొద్దని అనడంతో దిక్కుతోచని స్థితిలో సొంత ఇల్లు లేక గత ప్రభుత్వం 75 గజాల ఇంటి స్థలంమంజూరు చేసి ఇంటి స్థల నివాస పట్టాను పంపిణీ చేయడం జరిగింది. కీర్తిశేషులు రుక్కమ్మ కోడలు ఉపేంద్ర పేరుపై పట్టా కేటాయించారు కానీ ఇప్పటికీ ఇంటి స్థలంలో ఇంటి నిర్మాణం పర్మిషన్ కేసముద్రం ఎమ్మార్వో ఇవ్వకపోవడంతో ఇంటి నిర్మాణం చేయలేదు. దానితో డెడ్ బాడీని ఎక్కడ పెట్టాలో తెలవగా అయోమయ స్థితిలో కేసముద్రం విలేజ్ స్మశాన వాటికలో డెడ్ బాడీని ఉంచడం జరిగింది. ఇంతకుముందు కూడా ఉపేంద్ర భర్త చనిపోయినప్పుడు కూడా ఇదే పరిస్థితి ఎదుర్కోవడం జరిగింది కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే నిరుపేదలకు పంపిణీ చేసిన ఇంటి స్థలంలో ఇంటి నిర్మాణం చేసేలా చూడవలసిందిగా కోరుతున్నాము.

## మీడియా సెంటరును సందర్శించిన జిల్లా కలెక్టర్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 24 (నినాదం న్యూస్)**



పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణం, గ్రౌండ్ ఫ్లోర్ రూమ్ నెంబర్ 31లో ఏర్పాటు చేసిన మీడియా సెంటరును, మొదటి అంతస్తులో ఉన్న కంట్రోల్ రూమ్లను శనివారం రాత్రి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు సమాచారం అందించడం కోసం, వివిధ రాజకీయ పార్టీల ప్రచార అనుమతుల నిమిత్తం మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ మరియు మీడియా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికలు సజావుగా సాగడంలో మీడియా కీలకపాత్ర వహించాల్సి ఉంటుందని, అందుకు ప్రతి ఒక్క పాత్రికేయుడు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భనలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ సూరినేని శ్రీధర్, ఎంసీఎంసీ నోడల్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, ఏంసిసి నోడల్ ఆఫీసర్ నర్మద, తదితరులు ఉన్నారు.

# భగత్‌సింగ్ రాజ్‌గురు సుఖదేవ్‌లకు విప్లవ జోహార్లు



**కోదాడ టౌన్, మార్చి 24 (నినాదం న్యూస్)**
అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల, 93వ, వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవ యువకిశోరాలు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవులని, భరతమాత స్వేచ్ఛా సంకెళ్లను తెంచడానికి 23 సంవత్సరాల చిన్నవయసులోనే చిరునవ్వుతో ఉరి కొయ్యలు ముద్దాడి పోరాట స్ఫూర్తిని రగిలించిన అరుణ తారలు అని కొనియాడారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో నేటికీ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. కులాల పేరుతో మతాల పేరుతో ప్రజలను విభజించి విద్వేషాలను రెచ్చగొట్టి తాము అధికారంలోకి రావడం కోసం అడ్డదారులు తొక్కుతున్న పరిస్థితి ఉందన్నారు. సంపన్న వర్గాలకు బహుళ జాతి కంపెనీలకు దేశ సంపదను తాకట్టు పెట్టి ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నారని, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక మతోన్మాద ఫాసిస్టు విధానాలపై భగత్ సింగ్ అందించిన స్ఫూర్తితో పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మద్దెల వెంకన్న, ప్రతాప్, కామల్ల సైదులు, జానయ్య, మద్దెల అశోక్, రాజారావు, అనంతరావు, శంకర్, బుచ్చిబాబు, శ్రీను, సింహాద్రి, నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ టికెట్‌లో ఉద్యమకారులకు మొండిచేయి..

- బీఆర్ఎస్‌లో అసమ్మతి రేపిన నల్లగొండ, భువనగిరి టికెట్ల ఖరారు
- సీనియర్లకు మళ్లీ భంగపాటే...

**కోదాడ, మార్చి 24 (నినాదం న్యూస్)**
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడిన వైనం నుంచి గుణ పాఠం నేర్వని బీఆరెస్ అధిష్టానం పార్లమెంటు ఎన్నికల్లోనూ అభ్యర్థుల ఎంపికలో తప్పటడుగులు వేసిందని ఆ పార్టీ కేడర్ అసంతృప్తిని వెళ్లగక్కుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో 12 స్థానాల్లో కనీసం సగం స్థానాల్లోనైనా సిటింగ్లను మార్చి ఉంటే మరిన్ని సీట్లు గెలిచే పరిస్థితి ఉన్నా పట్టించుకోకుండా చేతుల కాలాక ఆకులు పట్టుకున్న చందంగా కేసీఆర్ ఎన్నికల్లో ఓటమి అనంతరం సిటింగ్లను మార్చక తప్పు చేశానంటూ చింత చేశారు. చివరకు సూర్యాపేటలో మాజీ మంత్రి జి.జగదీశ్రెడ్డి ఒక్కరే త్రిముఖ పోటీలో గెలిచామనిపించారు. ఈ నేపథ్యంలో నల్లగొండ, భువనగిరి ఎంపీ అభ్యర్థుల ఎంపికలో కేసీఆర్ గట్టి కసరత్తు చేస్తారనే అంతా భావించారు. చివరదాకా ఈ రెండు సీట్ల అభ్యర్థుల ఖరారుపై కేసీఆర్ సస్పెన్స్ పాటించడం చూసిన కేడర్ ఈ సీట్లలో గెలుపు ఆయన ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్న అంచనాల్లో మునిగారు. తీరా చూస్తే ప్రకటించిన అభ్యర్థులను చూసి పార్టీ కేడర్ సైతం ఖంగుతిన్నారని ఆ పార్టీ వర్గాల్లో అంతర్గతప్రచారం జోరందుకుంది. నల్లగొండ ఎంపీ స్థానానికి బీఆరెస్ మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి, గుత్తా అమిత్ రెడ్డి తో పాటు ఉద్యమకారులు చాడ కిషన్రెడ్డి, చెరుకు సుధాకరౌడ్లు రేసులో ఉన్నారు. వారందరిని కాదని నల్లగొండ అసెంబ్లీ సీటులో ఓడిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్రెడ్డి అన్న కంచర్ల కృష్ణారెడ్డిని అభ్యర్థిగా పెట్టారు. కంచర్ల సోదరులు 2018 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ముందు టీడీపీ నుంచి బీఆరెస్లో చేరారు. వారిద్దరిలో నల్లగొండ నియోజకవర్గాన్ని పట్టుకుని రాజకీయం చేసుకున్న భూపాల్రెడ్డి ఒకసారి ఎలాగోలా 2018అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచారు. ఒక పర్యాయానికే తన దుందురుసు, అహంకార పూరిత వైఖరితో అంతులేని ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుని మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు. ఇక కంచర్ల కృష్ణారెడ్డి మునుగోడు, కొంత నకిరేకల్ నియోజకవర్గం రాజకీయాలకే పరిమితమయ్యారు. హుజూర్నగర్, నాగార్జున సాగర్, నల్లగొండ నియోజకవర్గాలకు పార్టీ ఇంచార్జీలుగా వ్యవహరించినప్పటికి బీఆరెస్లో ఇంచార్జిల పాత్ర నామమాత్రమే. పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని పలు మండలాలు, గ్రామాల కార్యకర్తలతో కృష్ణారెడ్డికి సరైన పరిచయాలు కూడా లేవు. అదిగాక గుత్తా సుఖేందర్రెడ్డితో సహా పలువురు బీఆరెస్ నేతలతో కంచర్ల సోదరులకు విబేధాలున్నాయి. ఉద్యమకారుల్లో, ఉద్యోగ, వ్యాపార వర్గాల్లో వారిని గట్టిగా వ్యతిరేకించేవారు అధికంగానే ఉన్నారు. ఈ పరిస్థితుల్లో పార్టీ సీనియర్లను, ఉద్యమకారులను కాదని కేసీఆర్ నల్లగొండ ఎంపీ టికెట్ను కంచర్లకు కేటాయించడం కేడర్ను ఒకింత విస్మయానికి, అసంతృప్తికి గురి చేసింది. నల్లగొండ పార్లమెంటు స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలో ఉన్న హుజూర్నగర్ బీఆరెస్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డితో పాటు కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్రెడ్డితో కృష్ణారెడ్డి తలపడాల్సివుంది. గతంలో అడ్వకేట్గా పనిచేసిన కాంట్రాక్టర్ కంచర్ల కృష్ణారెడ్డి స్వగ్రామం చిట్యాల మండలం ఉరుమడ్ల. ప్రత్యక్ష రాజకీయాల్లో తొలిసారి ఎన్నికల బరిలోకి దిగి ఎంపీగా పోటీ చేస్తున్నారు. ఇదే గ్రామానికి చెందిన గుత్తా సుఖేందర్రెడ్డి గతంలో 1999, 2009, 2014లలో మూడుసార్లు నల్లగొండ ఎంపీగా ఎన్నికయ్యారు. బీఆరెస్ అధిష్టానం ఇప్పటికే గుత్తాసుఖేందర్రెడ్డిని, ఆయన కుమారుడు అమిత్ రెడ్డి ని పెట్టడంతో వారు ఈ ఎన్నికల్లో కంచర్లగెలుపుకు సహకరించడం అత్యాశే అవుతుంది. అమిత్రెడ్డి ఇప్పటికే సీఎం రేవంత్రెడ్డితో టచ్ఉన్నారు. ఇక బీసీలకు, ఉద్యమకారులకు టికెట్లు ఇవ్వాలంటూ అటు కాంగ్రెస్లో ఉన్నప్పుడు, ఇటు బీఆరెస్లోనూ నినాదమెత్తుకున్న చెరుకుసుధాకరౌడ్ ఇప్పుడేమి చేయబోతారన్నది ఆసక్తికరం. అలాగే మొదటి నుంచి కంచర్ల భూపాల్రెడ్డితో విభేదిస్తున్న ఉద్యమకారులు చాడ కిషన్రెడ్డి, చకిలం అనిల్ కుమార్ వారి నుండి కూడా సహకారం సందేహమేనన్నవాదన కేడర్ నుండి వినిపిస్తుంది. ఇకపోతే నల్లగొండ టికెట్రాకపోవడంతో తేరా చిన్నపరెడ్డి బీఆరెస్కురాజీనామా చేయడంతో ఆ మేరకు పార్టీవిజయవకాశాలకు గండి పడింది.

**భువనగిరి అభ్యర్థి ఎంపికలోనూ అదే తీరు...**

భువనగిరి ఎంపీ సీటు కోసం పార్టీ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్రెడ్డి, మరో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, ఉద్యమనేతలు జిట్టా బాలకృష్ణారెడ్డి, గొర్రెలు, మేకల పెంపకందారుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ లు ప్రయత్నించారు. మునుగోడు



ఉప ఎన్నిక సందర్భంగా పార్టీలో చేరిన భిక్షమయ్య గౌడ్ కు, మొన్నటి అసెంబ్లీ ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన జిట్టా బాలకృష్ణారెడ్డికి పదవుల విషయమై పార్టీ అధినేత కేసీఆర్ ఇచ్చిన హామీ నేపథ్యంలో వారిలో ఒకరికి ఎంపీ టికెట్ ఇస్తారని భావించారు. అయితే అనూహ్యంగా ఈ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గంకు చెందిన క్యామ మల్లేశకు భువనగిరి ఎంపీ టికెట్ ఇవ్వడం కేడర్ను ఆశ్చర్యపరిచింది. గొల్లకురుమ సామాజిక వర్గంకు చెందిన క్యామ మల్లేశ్ 2018ఎన్నికల అనంతరం కాంగ్రెస్ నుంచి బీఆరెస్లో చేరారు. క్యామ మల్లేశ్కు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఇబ్రహీమ్పట్నం మినహా మిగతా నియోజకవర్గా పెద్దగా పట్టులేకపోవడం.. ప్రత్యర్థి బీజేపీ నుంచి బరిలో ఉన్న మాజీ బీఆరెస్ ఎంపీ బూర నర్సయ్యగౌడ్కు బీఆరెస్ కేడర్లో మంచి పట్టుండటం గమనార్హం. మల్లేశ్కు పోటీగా టికెట్ ఆశించిన బూడిద, జిటా, దూదిమెట, ఫైళ్ళతో పాటుఇతర నియోజకవర్గాల నేతల సహకారం అందడంలో అనుమానాలు వినిపిస్తున్నాయి. ఇక్కడ కాంగ్రెస్ నుంచి అభ్యర్థి ఎవరన్నది తేలితేగాని అసలు పోటీ ఎవరి మధ్య ఉండబోతుందో తేలనుంది. బీఆరెస్, బీజేపీలు బీసీ అభ్యర్థిని నిలబెట్టినందునా గెలుపు వ్యూహాల మేరకు కాంగ్రెస్ ఖచ్చితంగా రెడ్డి అభ్యర్థిని పోటీ పెట్టనుందని అంచనా వేస్తున్నారు. కాంగ్రెస్ టికెట్ కోసం చామల ఉదయకిరణ్డి, సినీ హీరో అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్రెడ్డి, బీఆరెస్ ను వీడుతారని భావిస్తున్న గుత్తా అమిత్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి రేసులో ఉన్నారు.

## ఎలిగేడులో హెచ్‌పీ పెట్రోల్ బంకు ప్రారంభించిన ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, మార్చి 24 (నినాదం న్యూస్)**
పెద్దపల్లి జిల్లాఎలిగేడుమండల కేంద్రంలో నూత నంగా ఏర్పాటు చేసిన హెచ్ పి ఆర్యన్ ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంక్ ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు ప్రారంభించారు. అ నంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే సుల్తానాబాద్ మండల కేంద్రంలో నూతనంగా ఏ ర్పాటు చేసిన స్టార్ స్పోర్ట్స్ షాపు ను ప్రారంభిం చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు మిను పాల ప్రకాష్ రావు,అంతటి అన్నయ్య గౌడ్, దు గ్యాల సంతోష్ రావు,గాజుల రాజమల్లు,బిరు దు కృష్ణ,సాయిరి మహేందర్,కుమార్ కిషోర్, కౌ న్సిలర్ దున్నపోతుల రాజయ్య,ఎలిగేడు మాజీ సర్పంచ్,సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ మ్యాచ్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన పొన్నం



**గోదావరిఖని, మార్చి 24 (నినాదం న్యూస్)**
రామగుండం రాజన్నల కుల సంఘ క్రికెట్ మ్యాచ్ లో గెలుపొందిన ..విజేతల కు 48 వ డివిజన్ కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాకేష్ ,సంతు ,సతీష్ ,దూకుడు రవి, శివ గాని వరుణ్, సంతోష్, గాది రాకేష్, జనార్ధన్, మహేందర్ ,నాగరాజు,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## లాలపల్లెలో గురువారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు

**సుల్తానాబాద్, మార్చి 24 (నినాదం న్యూస్)**



పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం లాలపల్లి గ్రా మంలో గురు వారం రెడ్డి సంఘం ఆధ్వర్యం లో పోచమ్మ బోనాలు నిర్వహిస్తున్నామని రెడ్డి సం ఘం చైర్మన్ బద్దం మల్లారెడ్డి తెలియజేశారు. ఈ మేరకు పోచమ్మ బోనాలకు అన్ని రకాల ఏర్పా ట్లు సంఘం సభ్యులతో కలిసి చేసినట్లు తెలి పారు.గ్రామంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఉగాది పండగను పురస్కరించుకొని పోచమ్మ బోనాలు ఆనవాయితీగా నిర్వహిస్తు న్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సం ఘం నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హవాయి కార్చిచ్చు మృతులకు ప్రగాఢ సానుభూతి



**మంథని, మార్చి 24 (నినాదం న్యూస్)**
అమెరికాలో హవాయి కార్చిచ్చు ప్రమాదంలో చనిపోయిన మృతులకు హవాయి మాయి దీవులలో మంథని డివిజన్ రైతు సంఘం నాయకుడు మూల పురుషోత్తం రెడ్డి ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ ప్రమాదంలో ఎందరో అసలు బాషారు. అమెరికా పర్యటనలో ఉన్న మూల పురుషోత్తం రెడ్డి ప్రమాద స్థలికి వెళ్లి మృతి చెందిన వారికి అంజలి ఘటించిప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. భారతీయులు ఎందరో మృతి చెందారు. ప్రమాదంలో మృతి చెందిన వారు ఏ దేశానికి చెందిన వారైనా సానుభూతి సంతాపం తెలపడం భారతీయ సంస్కృతిలో భాగమని ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు.

## ఘనంగా మట్టల ఆదివారం



**మంథని, మార్చి 24 (నినాదం న్యూస్)**
మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలో మట్టల ఆదివారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక సీయోను ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో మట్టల ఆదివారం సందర్భంగా గ్రామంలో మట్టలను పట్టుకుని ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యేసు క్రీస్తు సిలువ మరణం గురించి పాస్టర్ గద్దల రాజేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు మంథని సదానందం, వెంకటేష్, శంకర్,తరుణ్, వరుణ్ పాల్గొన్నారు.

## కిరాణా వర్తక సంఘం ఆధ్వర్యంలో హెూలీ పండుగ సంబరాలు

**సుల్తానాబాద్, మార్చి 24 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలోని కిరాణా వర్తక సంఘం ఆ ధ్వర్యంలో ఆదివారం హెూలీ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఈ మేరకు మండల కేంద్రంలోని కిరాణా షాపు యజమానులు హెూలీ పండుగను పురస్కరించుకొని ఆదివారం సెలవు దినంకావడంతో చిన్న పెద్ద తేడా లేకుండా ఆనం దోత్సవాల మధ్య ఒకరికొకరు రంగులు చల్లుకుం టూ హెూలీశుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్,రవీందర్ గౌడ్ మాట్లాడుతూ హెూలీ పండుగ సంబరాలు జరుపుకోవ డం సంతోషంగా ఉందని,ప్రేమానురాగాలకు ప్రతీకగా ఈపండగ జరుపుకోవడం ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో అ ధ్యక్షుడు పల్ల శ్రీనివాస్,కార్యదర్శి చే పూరి రవీందర్ గౌడ్ తో పాటుకోశాధికారి కొము రవెల్లి సత్యం, కొమురవెల్లి నాగరాజు,అభిలాష్ శ్రీనివాస్, కొమురవెల్లి సుధాకర్,



కొమురవెల్లి ఆంజనేయులు, కేవీ అంజన్న, పెగడ రమేష్, ముత్యం శ్రీనివాస్, సంతోష్, రాఘవులు శంకర్,మునీందర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రమణీయంగా శివపార్వతుల కళ్యాణం..



**డోర్నకల్, మార్చి 24 (నినాదం న్యూస్)**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని భూక్యాతండా శివారులో మల్లికార్జునస్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు.తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా మాఘ శుద్ధ పూర్ణిమ హెూళీ పర్వదినం సందర్భంగా శివ పార్వతుల కళ్యాణం నిర్వహించడం విశేషం.వేకువ జామునే లిఆలయ ధర్మకర్త రామడుగు అచ్యుత్ రావు దంపతులులి శివునికి పంచామృతాలతో అభిషేకించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం శివపార్వతుల కళ్యాణం నిర్వహించగా గ్రామస్తులు, భక్తులు భారీగా హాజరయ్యారు.పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన వితరణ చేశారు.ప్రతి ఏటా శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహిస్తారు.

## అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు

- తొర్రూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ కూచిపూడి జగదీష్
- 24500 కేజీల పిడిఎస్ బియ్యం పట్టివేత

**తొర్రూరు, మార్చి 24 (నినాదం న్యూస్)**
అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని తొర్రూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్.హెచ్.ఓ) కూచిపూడి జగదీష్ హెచ్చరించారు. ఆదివారం ఉదయం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని దుబ్బ తండాలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు గుర్తించి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జగదీష్ మాట్లాడుతూ పట్టణ కేంద్రంలోని దుబ్బ తండ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఎం హెచ్ 37 టి 2176 గల లారీలో 24500 కేజీల పిడిఎస్ బియ్యం తరలిస్తున్నారని దాదాపు ఆ బియ్యం విలువ 4 లక్షల 90 వేల రూపాయలు ఉంటుందని.. మహబూబాబాద్ నుండి మరిపెడ హైవే రోడ్డులో ఈ బియ్యాన్ని లారీలో



లోడ్ చేసి మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు ఆ వాహన డ్రైవర్ మనోజ్ ధర్మదాస్ గులాడే చెప్పిన వివరాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. ఈ వాహన తనిఖిలలో ఎస్సై పిల్లల రాజు, హెడ్ కానిస్టేబుల్ సారయ్య కానిస్టేబుల్ పరమేష్ తదితరులు ఉన్నారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి కూలర్ అందజేత



**సుల్తానాబాద్, మార్చి 24 (నినాదం న్యూస్)**
పేదింటి ఆడబిడ్డ వివాహానికి రిటైర్డ్ ప్రధానోపా ధ్యాయులు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ కూలర్ ను అందజేసి మానవత్వాన్ని నిరూపిం చుకున్నారు.ఈ మేరకు సుల్తానాబాద్ మండలం నారాయణ పూర్ అంబేద్కర్ కాలనీ నిరుపేద కు టుంబానికి చెందిన కల్లేపెల్లి లక్ష్మణ్ కూతురు వి వాహానికి సహాయం కావాలని కల్లేపెల్లి దేవేందర్ కొరగా వెంటనేస్పందించినరిటైర్డ్ ప్రధానోపాధ్యా యులు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ కూ లర్ నువారికుటుంబ సభ్యులకు ఆదివారం అం దజేశారు.

## ముత్తారం ఎంపీఓపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**మంథని, మార్చి 24 (నినాదం న్యూస్)**
ముత్తారం మండలం ఎంపీఓ వేణు మాధవ్ పై త్వరలోనే పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్‌కు ఫిర్యాదు చేస్తానని ఖమ్మంపల్లికి చెందిన బొల్లంపల్లి సంతోష్ గౌడ్ తెలిపారు.. ముత్తారం మండలంలో గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్న వేణుమాధవ్ పంచాయతీరాజ్ చట్టానికి తూట్లు పొడుస్తూ అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడు. మండలంలోని పలువురు పౌరులు గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న అనేక అవినీతి అక్రమాల సెక్రెటర్ల మీద కానీ ప్రభుత్వ స్థలాల అక్రమణ మీద పిర్యాదులు చేసిన పిర్యాదుదార్లకు తెల్వకుండా ఇంక్వయిరీ చేస్తూ అక్రమార్కుల వద్ద డబ్బులు దండుకొంటూ వారికి అండగా నిల్చి లక్షాలాది రూపాయలు దోచుకొన్న అవినీతిపరుడు అని



ఆయన అన్నారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీ ఒకే విదంగా పంచాయతీ రాజ్ చట్టాన్ని వర్తింపచేయకుండా గ్రామానికో విధంగా నిబంధన పెట్టుకొని తనకు నచ్చిన సర్పంచ్లకు నిధులు విధులను దుర్వినియోగం చేశాడు.మండలంలోని దర్యాపూరు గ్రామపంచాయతీలో అనేక అవినీతి అక్రమాలు నిధుల గోల్ మాల్ జరగగా ఆ అక్రమార్కులకు వంతపాడి తూ తూ మంత్రంగా విచారణ జరిపి అక్రమార్కుల అక్రమాలను ప్రోత్సహిస్తున్న ఎంపీఓ వేణుమాధవ్ కాపాడారన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి వేణుమాధవ్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపి అతని అవినీతి బయటపడుతుందని మండలంలోని పారిశుద్ధ్యన్ని ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నాడని అని తెలిపారు.

## కేసముద్రం మండలంలో నూతన ముస్లిం కమిటీ ఎన్నిక

- నూతన అధ్యక్షులుగా షేక్ ఖాదర్

**కేసముద్రం, మార్చి 24 (నినాదం న్యూస్)**
కేసముద్రం మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ముస్లింలు ఈరోజు కేసముద్రం విలేజ్ మసీదు వద్ద సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశంలో ముస్లింలు ప్రధానంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి చర్చించడం జరిగింది. అనంతరం గౌరవ సలహాదారులుగా కేసముద్రం స్టేషన్ కు చెందిన మహమ్మద్ హాఫీజ్ మరియు పెనుగొండ గ్రామానికి చెందిన షేక్ జావిద్ పాషలను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం గౌరవసలహాదారుల మరియు గ్రామ కమిటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో కేసముద్రం మండల ముస్లిం కుల సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా అర్పనపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాదర్ ను ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా షేక్ మైబు సుభాని (అమీనాపురం), సయ్యద్ ఖాదర్ (పెనుగొండ), మహమ్మద్ యాకూబ్ పాషా (ఉప్పరపల్లి), షేక్ సర్వర్ (కేసముద్రం విలేజ్), ప్రధాన కార్యదర్శిగా కేసముద్రం స్టేషన్ కు చెందిన షేక్ నయీం, సహాయ కార్యదర్శులుగా మహమ్మద్ అంకూస్ (రంగాపురం), మహమ్మద్ గఫార్ (కేసముద్రం స్టేషన్), షేక్ బాష్మియా (మహమూద్ పట్నం), మహ్మద్ యాకూబ్ పాషా (కల్వల), కోశాధికారిగా షేక్ అక్బర్ (కేసముద్రం విలేజ్), మరియు సభ్యులుగా సయ్యద్ యాకూబ్ పెనుగొండ, మహమ్మద్ జావిద్ కేసముద్రం విలేజ్, మహమ్మద్ రఫీ కేసముద్రం విలేజ్, మహమ్మద్ నబిసాబ్ అర్పనపల్లి, మహమ్మద్ ఖాజా రంగాపురం, మహమ్మద్ సైదులు కోరుకొండపల్లి, డాక్టర్ మహమ్మద్ తాజుద్దీన్ ఇంటికన్నె, సలీంపాషా ఉప్పరపల్లి, మహమ్మద్ అమీర్



అర్పనపల్లి, షేక్ రఫీ అన్నారం, షేక్ చాంద్ పాషా అర్పనపల్లి, షేక్ సలీం అమీనాపురం గార్లను ఎన్నుకోవడం జరిగింది.

# రైతుల నోట్లో మట్టికొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

**కరీంనగర్, మార్చి 24 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వం పై బురదజల్లే నెపంతో మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగినాయనే సాకును చూపి ప్రాజెక్టులను ఏడారిగా మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నోట్లో మట్టికొడుతుందని కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్‌లోని మానేరు కట్ట వద్ద ఆదివారం ఉదయం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మేయర్ సునీల్ రావు లతో కలిసి మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. అనంతరం నీళ్లు అడుగంటి పోతున్న ఎల్ఎండి ప్రాజెక్టు ను పరిశీలించారు.ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు రైతురాజ్యం తెస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి రాగానే రైతులను కన్నీరు పెట్టిస్తోందని దుయ్యబట్టారు.గోదావరి నదిలో రోజుకు 5వేల క్యూసెక్కుల నీళ్లు వృధాగా పోతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ వంద రోజుల్లో 50 టీఎంసీల వరకు నీరు వృధాగా సముద్రంలో కలిసిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ చివరినాటికి మేడిగడ్డ కుంగిన పిల్లర్ల వద్ద కాఫర్ డ్యాం నిర్మాణం చేసి ఉంటే



ఇప్పుడు ప్రాజెక్టుల్లో నీళ్లు పుష్కలంగా ఉండి పంట పొలాలకు సాగునీళ్లు అందేవని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతతోనే యాసంగి సీజన్ లో పంటలు ఎండిపోయాయని అన్నారు.మేడిగడ్డ వద్దకాఫర్ డ్యాం కట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను గాలికి వదిలేయడంతో సాగునీటితో పాటు కరీంనగర్ పట్టణ ప్రజలకు త్రాగునీటికి కూడా ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. బడి గుడి తేలేని బండి సంజయ్ ఓట్లు ఎందుకు అడుగుతున్నారు.ఐదేళ్లలో బండి సంజయ్ కరీంనగర్ అభివృద్ధి కోసం ఏం చేశాడని ఇప్పుడు ప్రజలను ఓట్లు అడుగుతున్నాడని అన్నారు.ఐదేళ్లలో బండి సంజయ్ ఒక్క గుడి తేలేదు ఒక్క నవోదయ పాఠశాల తేలేదని వేములవాడ, కొండగట్టు ధర్మపురి, కాళేశ్వరం ఆలయాల అభివృద్ధి కోసం నయాపైసా నిధులు తేలేదన్నారు.నేను ,గంగుల కమలాకర్ తో కలిసి అప్పటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దగ్గరకు వెళ్లి కరీంనగర్ లో టీటీడీ ఆలయం నిర్మాణం కోసం 25కోట్ల రూపాయలు మంజూరు చేయించి నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు.2014నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలో మనోహరబాద్ నుంచి కొత్తపల్లి వరకు రైల్వేలైన్ మంజూరి చేయించానని, కరీంనగర్ చుట్టుపక్కల నాలుగు జాతీయ రహదారులు తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు.కరీంనగర్ ను స్మార్ట్ సిటీ జాబితాలో చేర్పించి ?వెయ్యి కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి ఎంపీగా గెలిపించాలని...కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు దిండిగాల మహేష్, బుచ్చిరెడ్డి, అయిలేందర్ యాదవ్, తోట రాములు, సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మాజీ కార్పొరేటర్ ఏవి.రమణ,నాయకులు కర్ర సూర్యశేఖర్, జక్కుల నాగరాజు యాదవ్, శ్రీకాంత్, దూలం సంపత్ గౌడ్,రవినాయక్, సాయి, శ్రీవారి తదితరులు ఉన్నారు.

## జర్నలిస్ట్ బుర్ర ఆంజనేయులుకు పరామర్శ



**కరీంనగర్, మార్చి 24 (నినాదం న్యూస్)**
వి6 జర్నలిస్ట్ బుర్ర ఆంజనేయులు గౌడ్ తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంఘం జనహక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సీనియర్ కమ్యూనిస్టు నేత బుర్ర కొండయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు.కరీంనగర్ లోని వారి నివాసంలో మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాజీ ఎంపీ బి. వినోద్ కుమార్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు పరామర్శించారు.ఆయన మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు .వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆయన గీత కార్మికుల సంక్షేమానికి ఎనలేని కృషి చేశారని..అనేక భూపోరాటాలలో పాల్గొన్నారని గుర్తు చేశారు.

## వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి

- ప్రభుత్వ స్పందన లేకుంటే వేలాది మందితో రాష్ట్రవ్యాప్తంగా ధర్నా
- టీడీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్

**కరీంనగర్, మార్చి 24 (నినాదం న్యూస్)**
తెలంగాణ డిజిటల్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాతర్ల మహేష్ ఆదేశానుసారం ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో టీడీడబ్లూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లేడ నరేష్ కుమార్ మాట్లాడుతూ,నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో వర్కింగ్ లో ఉన్న దళిత జర్నలిస్ట్ ను బాధ్యత గల ఒక ఎస్సై ఫోన్ చేసి ఇష్టానుసారంగా నానా బూతులు తిడుతూ, తుపాకీతో కాల్చి పారేస్తా అని బెదిరిండాన్ని తెలంగాణ డిజిటల్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. విషయానికొస్తే..ఆర్మూర్ లో అక్రమ భవన నిర్మాణం చేపడుతున్న ఓ వ్యక్తిని జర్నలిస్ట్ పురుషోత్తం మరియు మరో ఇద్దరు జర్నలిస్టులు సమాచారం నిమిత్తం అడగగా..అతని మామ అయినటువంటి జగిత్యాల జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై రవీందర్ శెట్టి జోక్యం చేసుకుని జర్నలిస్ట్ పురుషోత్తంకు ఫోన్ చేసి తీవ్రంగా బెదిరించాడు. మీరు జర్నలిస్టులు అయితే ఏందీరా..100 మందిని తీసుకొచ్చి మిమ్మల్ని చంపేస్తా అంటూ తీవ్ర స్థాయిలో బెదిరించాడు.ఆ




విషయం పై శుక్రవారం కరీంనగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర కమిటీ పాల్గొని దళిత జర్నలిస్టులను నానా రకాలుగా తిడుతూ,చంపేస్తా అంటూ బెదిరించినా ఎస్సైజక్కు రవీందర్ శెట్టిని వెంటనే విధుల నుండి తొలగించి,అతని పై ఎస్సీ,ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిజిటల్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.ఈ అంశం పై ప్రభుత్వం ఎలాంటి స్పందన ఇవ్వకుంటే 10 వేల మంది జర్నలిస్ట్ లతో రాష్ట్రం మొత్తం స్థంభించే విధంగా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీడీడబ్లూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లేడ నరేష్ కుమార్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చెట్టి రాజేష్,ప్రధాన కార్యదర్శి అఖిల్, జిల్లా కమిటీ సభ్యులు జగన్, తిరుపతి,నర్సయ్య,కిరణ్, అజయ్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయశాస్త్రంలో 'అనన్య'కు 8 బంగారు పతకాలు



**జగిత్యాల, మార్చి 24 (నినాదం న్యూస్)**
జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ చెందిన కూర్మచలం అనన్య న్యాయ శాస్త్రంలో 8 బంగారు పతాకాలను సాధించింది. ఈ మేరకు అదివారం జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు జడ్జి ప్రియదర్శిని చేతుల మీదుగా న్యాయశాస్త్ర డిగ్రీ పట్టాతో పాటు 8 బంగారు పతకాలను అనన్య అందుకుంది. ఉస్మానియా యూనవర్శిటి పరిధిలోని ఆంధ్ర మహిళా సభ లా కళాశాలలో 2020-2023 వరకు బ్యాచిలర్ ఆఫ్ లా కోర్సు పూర్తి చేసింది. ఈ మేరకు న్యాయ శాస్త్రంలోని లేబర్ లా, కానిస్టిట్యూషనల్ లా, అడ్మినిస్ట్రేటివ్ లా, ఫ్యామిలా, లా ఆఫ్ జూరిస్ప్రిడెన్స్ విభాగాలతో పాటు ఎల్ఎల్బీ ఫస్ట్ ఇయర్, ఎల్ఎల్బి సెకండ్ ఇయర్, 2020-2023 బ్యాచ్ లో అత్యుత్తమ విద్యార్థినిగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు కళాశాల యజమాన్యం 8 బంగారు పతకాలతో సత్కరించింది. అనన్య తండ్రి కూర్మచలం వేణుమాధవ్ జగిత్యాల జిల్లా కోర్టులో సీనియర్ న్యాయవాది కాగా, తల్లి పుష్పలత ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. అనన్య భర్త గౌనెపట్ల అజయ్ రెడ్డి రాష్ట్ర హైకోర్టులో న్యాయవాదిగా పని చేస్తున్నాడు. ఈ సందర్భంగా అనన్య మాట్లాడుతూ, న్యాయశాస్త్రంలో అత్యుత్తమ స్థాయికి ఎదిగేందుకు, సామాన్యుడికి సత్వర న్యాయం కోసం ప్రయత్నిస్తానని చెప్పారు. అనన్యకు బంగారు పతకాలు రావడం పట్ల లక్ష్మీపూర్ వాసులతో పాటు జగిత్యాల కోర్టు న్యాయవాదులు, రాజకీయ ప్రముఖులు హర్షం వ్యక్తం చేసారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

**జగిత్యాల, మార్చి 24 (నినాదం న్యూస్)**
జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు చెందిన పావని కంటి ఆసుపత్రి ఆదివారం ఆపి,జగిత్యాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 17 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వారిని మరోసారి పరీక్షించి కంటి చూపును కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, నాయకులు ఆనంద్



రావు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడండి

- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే గంగుల

**కరీంనగర్, మార్చి 24 (నినాదం న్యూస్)**
వేసవికాలం దృష్ట్యా నగర ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆదివారం లోయర్ మానేరు డ్యాంలో అడుగంటిన నీటి నిల్వలను కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్ మేయర్ యాదగిరి సునీల్ రావు పరిశీలిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ, కరీంనగర్ , మానకొండూర్ తో పాటు నగర చుట్టుపక్కల గ్రామాలకు తాగునీరు అందించే లోయర్ మానేరు డ్యామ్ లో నీటి నిల్వలు పడిపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు.తన 25యేండ్ల రాజకీయ చరిత్ర లో ఎన్నడు కూడా మార్చి మాసంలో నీటి నిల్వలు పడిపోవడం చూడలేదని అన్నారు. ప్రస్తుతం ఎల్ఎండిలో 5,3 టీఎంసీల నీరు నిల్వ ఉందని తమ ప్రభుత్వ హాయంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తాగునీటి అవసరాలు తీర్చిన తర్వాతనే దిగువకు సాగునీరు అందించాలనే జీ.వో ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.. మిషన్ భగీరథ కోసం ఎల్ఏండి లో 13 టీఎంసీ లు ,ఏంఏండి లో 6.5 టీఎంసీ నిల్వలు తగ్గకుండా చూసారని అన్నారు.. మొదటి ప్రాధాన్యత తాగునీటి అవసరాలకు ఇచ్చిన తర్వాతనే సాగునీరు అందించే వారమని అన్నారు.. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాళేశ్వరం జలాలతో లోయర్ మానేరు డ్యామ్, మిడ్ మానేరు రిజర్వాయర్లను కాళేశ్వరం జలాలతో నింపడంతో రెండు రిజర్వాయర్లు నిండు కుండలా ఉండేవని అన్నారు.దీనితో కరీంనగర్ లో, ప్రతి రోజు నీటి సరఫరా తో




పాటు చాలా చోట్ల 24/7 గంటలు నీటి సరఫరా కొనసాగించామ నివెల్లడించారు.. గతంలో మండుటెండల్లో కూడా మత్తడి దునికేవని గుర్తు చేశారు.. నీటి నిలువలు పడిపోవడంతో నగరంలోని బోరింగులు కూడా పనిచేయడం లేదని.. ఇప్పటికే నగరంలో మురికి నీరు సరఫరా అవుతుందని డ్యామ్ లో డెడ్ స్టోరేజ్ కి నీళ్లు చేరుకున్నాయని.. బూస్టర్ల ద్వారా నీరు అందించిన సాధ్యపడటం లేదని అన్నారు. మహిళలు బిందెలు పట్టుకొని రోడ్లకే పరిస్థితి తేవద్దని అన్నారు.జిల్లా మంత్రులు, ముఖ్యమంత్రి స్పందించి వెంటనే దిగువకు నీటి సరఫరా నిలుపుదల చేయాలని డిమాండ్ చేసారు..మానేరు డ్యామ్ లో ఉన్న 5 టీఎంసీ లనీళ్లకు మరో 2 టీఎంసీ ల నీళ్లను ఎస్ఆర్ఆర్ రిజర్వాయర్ నుండి నింపినట్లయితే. కరీంనగర్ ప్రజలకు రోజు ఒక గంట నీళ్ళు ఇవ్వొచ్చని గంగుల కమలాకర్ వెల్లడించారు.

# విలాసాగర్ రూపు నారాయణపేట మధ్య చెక్ డ్యామ్‌ను పునర్నిర్మించండి

- ఎమ్మెల్యే విజయ రమణారావును కోరిన విలాసాగర్ ప్రజలు
- సానుకూలంగా స్పందించిన పెద్దపెల్లి ఎమ్మెల్యే

**జమ్మికుంట, మార్చి 24 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామం పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం రూపు నారాయణపేట గ్రామాల మధ్య మానేరు పై ఉన్న చెక్ డ్యాం గత వర్షాకాలంలో తెగిపోయిందని దానిని వెంటనే మరమ్మత్తులు చేసి నిర్మించాలని విలాసాగర్ గ్రామానికి చెందిన పలువురు రైతులు పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రామారావు కలిసి తమ గోడును విన్నవించుకున్నారు. జమ్మికుంట పట్టణానికి కొన్ని సంవత్సరాలుగా మంచినీటిని అందించిన విలాసాగర్ మానేరుపై అప్పుడు నిర్మించిన చెక్ డాం తెగిపోయి మానేరులో నిలువ నీరు లేకుండా పోయిందని దానితో రానున్న రోజుల్లో వ్యవసాయానికి, తాగడానికి నీరు దొరకని పరిస్థితి ఎదురయ్యే ప్రమాదం



ఉందని ఎమ్మెల్యేగా మీరు చొరవ తీసుకొని విలాసాగర్ గ్రూప్ నారాయణపేట గ్రామాల మధ్యలో నిర్మించాలని వారు కోరారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే విజయరమణారావు అధికారులతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ చెక్ డాం నిర్మాణం చేపడితే రాబోయే వర్షాకాలంలో వచ్చే నీరు నిల్వ ఉంటుందని అంతేకాకుండా కరీంనగర్ మానేరు డ్యాం నుండి విడుదలయ్యే మీరు కూడా స్టోరేజీ అవుతుందని చెక్ డాం తెగిపోవడం వల్ల మానేరులో నీటి నిలువ లేకుండా పోతుందని వెంటనే నిర్మాణం చేపడితే మానేరు లో నీటి నిల్వ ఉంటుందని తద్వారా భవిష్యత్తు కాలంలో భూగర్భ జలాలు అడుగంటి పోకుండా ఉండి తాగునీటికి సాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉంటాయని ఈ విషయంపై ఎమ్మెల్యే విజయ రమణారావు ను కలవడం జరిగిందని వారు తెలిపారు. ఎమ్మెల్యే విజయ రమణారావు ను కలిసిన వారిలో విలాసాగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ రాచపల్లి సమ్మయ్య, రాచపల్లి సాగర్,రాచపల్లి శ్రీనివాస్, వార్డు మెంబర్ గరిగంటి శ్రీధర్, మోరె శివ,రాచపల్లి కుమార్, సిరిసేటి శ్రీను,నెల్లి శ్రీను వేల్పుల రాజయ్య తదితరులు ఉన్నారు.

## మోత్కులగూడెం వాసికి రాష్ట్రస్థాయి అవార్డు




**జమ్మికుంట, మార్చి 24 (నినాదం న్యూస్)**
మోత్కులగూడెం కు చెందిన పొనగంటి సంపత్ పటేల్ రెండవ సారి రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్నారు.పెద్దపల్లి జిల్లా డి ఎం హెచ్ ఓ కార్యాలయంలో టి . బి ల్యాబ్ సూపర్ వైజరగా విధులు నిర్వహిస్తున్న కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ జమ్మికుంట మున్సిపల్ పరిధి మోత్కులగూడెం కు చెందిన పొనగంటి సంపత్ పటేల్ వారు అందించిన సేవలకు గాను ప్రపంచం క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా మార్చి 24న హైదరాబాద్ గాంధీ ఆసుపత్రి ఆవరణములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ ఫెయిర్ అధికారి రవీందర్ నాయక్, మరియు తెలంగాణ రాష్ట్ర ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ సుమలత ఆధ్వర్యములో తెలంగాణ రాష్ట్ర టి. బి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం చేతుల మీదుగా టి. బి ల్యాబ్ సూపర్ వైజరగా పొనగంటి సంపత్ రెండవసారి రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డును అందుకున్నారు. సంపత్ పటేల్ చేస్తున్న సేవకు ఇది నిదర్శనమని, ప్రతి కేసును ఇంటిపేరుతో సహా గుర్తుంచుకొని ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తారని పెద్దపల్లి జిల్లా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ , డా.సుధాకర్ రెడ్డి(ఎన్టీఈపీ) కొనియాడారు.జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యములో వారిని ఘనంగా సన్మానించారు.తమ గ్రామ నివాసి ఇలా రెండవ సారి రాష్ట్రస్తాయి అవార్డు పొందడం చాలా సంతోషదాయకమని, సంపత్ సేవలు ప్రశంస నియమని మోత్కులగూడెం చెందిన డాక్టర్ ఊడ్గుల సురేష్, డాక్టర్ కామిశెట్టి కిషోర్, మరియు పలువురు గ్రామ పెద్దలు,తోటి మిత్రులు,కుటుంబ సభ్యులు సంపత్ పటేల్ కు అభినందనలు తెలిపారు.సంపత్ పటేల్ రెండవసారి రాష్ట్రస్తాయి అవార్డు అందుకోవడం మాలాంటి ఉద్యోగులకు స్ఫూర్తి దాయకమని 'సన్మిత్ర ' ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ సంపత్ పటేల్ కు అభినందనలు తెలిపినారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శించే స్థాయి కౌశిక్ రెడ్డిది కాదు

- నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్, మార్చి 24 (నినాదం న్యూస్)**
పదవికోసం కోవర్ట్ గా మారి అప్పటి అధికార బిఆర్ఎస్ పార్టీలో చేరి ఎమ్మెల్సీ అయిన చరిత్ర కౌశిక్ రెడ్డి ది అని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఎన్నో సందర్భాలలో వివాదాస్పదమైన వాఖ్యలు మాట్లాడిన కౌశిక్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ ను విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్టుందని నరేందర్ రెడ్డి



అన్నారు.కేసిఆర్ నియంత పాలనలో అప్పటి ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కనీస గౌరవం ఇవ్వని వీళ్ళు ఇప్పుడు అధికారం కోసం ఆరాటపడడం విడ్డూరంగా ఉందని నరేందర్ రెడ్డి అన్నారు.స్థాయికి మించి విమర్శలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎవరి సత్తా ఎంటో తేలిపోతుందని పార్లమెంట్ ఎన్నికల తరువాత బిఆర్ఎస్ పార్టీ మనుగడనే ప్రశ్నార్థకంగా మారబోతోందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి శూన్యం

- మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**కరీంనగర్, మార్చి 24 (నినాదం న్యూస్)**



డబుల్ ఇంజన్ సర్కారు అని చెప్పుకునే బీజేపీ ప్రభుత్వం లో అభివృద్ధి శూన్యమని.. బిఆర్ఎస్ హయాంలో నే కరీంనగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని గంగుల కమలాకర్ పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారం లో భాగంగా కరీంనగర్ సప్తగిరి కాలనీ లోని మానేరు వాకింగ్ ట్రాక్ పైన ఎమ్మెల్యే గంగుల కమలాకర్,నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలిసి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బి వినోద్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ,రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ అభివృద్ధి ని చూసి బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ గారిని రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. బిఆర్ఎస్ హయాంలోనే నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని వెల్లడించారు.. కరీంనగర్ కు స్మార్ట్ సిటీ తీసుకువచ్చిన ఘనత వినోద్ కుమార్కి దక్కుతుందని వెల్లడించారు.మానేరు తీరంలో వాకింగ్ ట్రాక్‌ను అద్భుతంగా తీర్చి దిద్దామని వెల్లడించారు .. కరీంనగర్ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నగరవ్యాప్తంగా 14 వాకింగ్ ట్రాక్ లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. పార్లమెంటులోప్రజల పక్షాన కొట్లాడి నిధులు తీసుకొచ్చేందుకు పోరాటం చేసే ఎంపీలు ఉండాలని అన్నారు.. ఇప్పటికే నగరానికి మానేర్ రివర్ ఫ్రంట్ తోపాటు టిటిడి ఆలయం నిర్మాణానికి 25 కోట్ల నిధులు తీసుకొచ్చారని వెల్లడించారు.కేంద్రంలో ఎవరున్నా నిధులు అడుగటోడు తెచ్చేటోడు కావాలి,కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బి వినోద్ కుమార్ ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు కార్పొరేటర్లు తోటరాములు దిండిగాల మహేష్ ఐలేందర్ యాదవ్, చాడగొండ బుచ్చిరెడ్డి మాజీ కార్పొరేటర్ ఏవి రమణ నాయకులు కర్ర సూర్య శేఖర్ జక్కుల నాగరాజు సిద్ధం వేణు దూలం సంపత్ గౌడ్, సాయి తదితరులు ఉన్నారు.

# పిల్లలు మాట వినట్లేదని కొడుతున్నారా?

**పిల్లలు ఏదైనా చెప్పినవి చేయనప్పుడు, మాట విననప్పుడు పేరెంట్స్ తిట్టడం, కొట్టడం లాంటివి చేస్తారు. కానీ, ఇది పిల్లల మనసుపై చాలా పెద్ద ప్రభావం చూపిస్తుంది. పిల్లలు మాట విననప్పుడు అర్థమయ్యేలా చెప్పాలి. కానీ, ఇలా కాదు. పిల్లల్ని శిక్షించేముందు కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటంటే..**







**మిగతా దేశాల్లో...** విదేశాల్లో పిల్లల్ని కొట్టడం నేరం. కానీ, ఇండియాలో పిల్లల్ని సరిదిద్దేందుకు పేరెంట్స్ కొడతారు. భరించలేని కోపమొచ్చినప్పుడు ఓ చెంపదెబ్బ చాలు. అంతేకానీ, పదే పదే అదే పనిగా కొడుతుంటే అది వారి స్టడీస్, మెంటల్ కండీషన్, లైఫ్‌పై చాలా ఎఫెక్ట్ చూపిస్తుంది. దీని వల్ల పెద్దయ్యాక పిల్లలు ఏకాంతంగా ఉండేందుకు ఇష్టపడతారు.

**కోపమొచ్చినప్పుడు...** నిజానికీ పిల్లలు చేసే కొన్ని తప్పుల కారణంగా చాలా కోపం వస్తుంది. అలాంటప్పుడు కాస్తా ప్రశాంతంగా ఉండి ఊపిరి పీల్చుకోండి. పిల్లలతో మాట్లాడండి. వారిని ప్రేమగా దగ్గరికి తీసుకుని అర్థమయ్యేలా చెప్పండి. అదే విధంగా పిల్లలని ఎంతసేపు గ్యాడ్జెట్స్‌కి అతుక్కుపోనివ్వకుండా కాసేపు ఆడుకోనివ్వండి. ఇది ఒక్కసారే జరుగదు. కానీ, నెమ్మదిగా వారిని దగ్గరికి తీసుకుని ప్రేమగా మాట్లాడుతుంటే మెల్లిమెల్లిగా మార్పు వస్తుంది.

**తిట్టడం...** అదే విధంగా, పిల్లలపై అరవడం, తిట్టడం కూడా చేయొద్దు. దీని వల్ల కూడా పెద్దగా ఉపయోగం ఉండదు. పిల్లల్ని సరిగ్గా పెంచడంలో ఫెయిల్ అయ్యామంటూ కొంతమంది పేరెంట్స్ బాధపడతారు. దీని వల్ల నెగెటీవ్ ఎఫెక్ట్ ఉంటుంది. కానీ, పిల్లలు మారరు. కాబట్టి, అలా కాకుండా వారికి మెల్లిగా అర్థమయ్యేలా చెప్పండి.

**గదిలో ఉంచడం...** పిల్లల్ని కొట్టకుండా, తిట్టకుండా చీకటిగదిలో ఉంచొచ్చు. కానీ, దీని వల్ల పిల్లలపై ఎఫెక్ట్ పడుతుంది. నన్ను ఎవరు ఇష్టపడరు. నాకు ఎవరు అవసరం లేదని అనుకుంటారు. అలాంటివి చేయొద్దు. వారికి అర్థమయ్యేలా చెప్పండి చాలు.

**బెదిరించడం...**ఇది నిజానికీ కొట్టడం, తిట్టడం కంటే బెటర్ అనుకుంటారు.. వారు మాట వినకపోతే హాస్టల్‌కి పంపుతానని, ఇంజెక్షన్స్, డాక్టర్స్ అంటే భయపడేవారికి అక్కడికి తీసుకెళ్తానని అంటారు. కానీ, దీని వల్ల పిల్లలకి ఎందుకు ఇంత కఠినంగా ఉంటారు అని రిలేషన్స్ మీదే నమ్మకం పోతుంది. అలా చేయకుండా వారి ప్రవర్తన కారణంగా ఎంతగా విసిగిపోతున్నారో ఎలాంటి నష్టం జరుగుతుందో చెప్పండి.

**పోల్చడం...** అదే విధంగా, చాలా మంది వేరే పిల్లలతో పోలుస్తుంటారు. దీని వల్ల వారిలో ఓ రకమైన తిరస్కరణ భావన వస్తుంది. అలా చేయొద్దు. దీంతో పిల్లలు నమ్మకం కోల్పోతారు. ఏం సాధించలేరు. పిల్లల్ని పోల్చడం మానేసి వారి బలహీనతలపై దృష్టిపెట్టండి.



# ప్రమాదం



## అవని

*రంగుల పండుగ హోలీ వేడుకలకు యావత్ దేశం సిద్ధమైంది. ఆనందో త్సాహాల మధ్య వేడుకల్లో పసైందన వంటకాలు సైతం ప్రత్యేకంగా నిలుస్తాయి. గత కొన్నేళ్లుగా హోలీ రోజున.. మరుసటి రోజున మద్యం సేవించడం అలవాటుగా మారింది.*

## హోలీలో మందుతాగితే ఆరోగ్య సమస్యలు తెచ్చుకున్నట్లు..! కోమాలోకి వెళ్లే ప్రమాదం..!

*రంగుల పండుగ హోలీ వేడుకలకు యావత్ దేశం సిద్ధమైంది. ఆనందోత్సాహాల మధ్య వేడుకల్లో పసైందన వంటకాలు సైతం ప్రత్యేకంగా నిలుస్తాయి. గత కొన్నేళ్లుగా హోలీ రోజున.. మరుసటి రోజున మద్యం సేవించడం అలవాటుగా మారింది. పండుగ రోజున ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య పెరుగుతోందని ఇటీవల గణాంకాలు పేర్కొంటున్నాయి. పండుగ సమయంలో చిన్న పొరపాటు చేసినా తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీసే అవకాశం ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. హోలీ సందర్భంగా ఎంజాయ్‌మెంట్ పేరుతో అతిగా మద్యం సేవించడంతో ఆల్కహాల్ పాయిజనింగ్ రిస్క్ పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. రక్తంలో ఎక్కువ ఆల్కహాల్ ఉండడడంతో శరీరం సరిగా ఫిల్టర్ చేయకపోవడంతో కొన్ని సందర్భాల్లో తీవ్రమైన, ప్రాణాంతక దుష్ప్రభావాలను కలిగిస్తుందని పేర్కొంటున్నారు.*

**తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కారణం..**

ఆల్కహాల్ పాయిజనింగ్ అనేది తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో ఆల్కహాల్ తాగడం ద్వారా ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుందని.. హోలీ సమయంలో ఇలాంటి కేసులు ఎక్కువగా కనిపిస్తాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఆల్కహాల్ పాయిజనింగ్ ప్రమాదం ఎక్కువగా ఆల్కహాల్ తీసుకోవడమే కారణమని స్పష్టం చేస్తున్నారు. అయితే, మధుమేహం, గుండెజబ్బులు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులకు కొద్దిపాటి ఆల్కహాల్ సైతం తీవ్రమైన సమస్యలకు కారణమవుతుందని చెబుతున్నారు. మద్యపానం శ్వాసక్రియ, హృదయ స్పందన రేటు, శరీర ఉష్ణోగ్రత, జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తుంది. కొన్ని సందర్భాల్లో కోమా వంటి సమస్యలు సైతం ఎదురయ్యే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో మద్యపానికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.

**ఆల్కహాల్ పాయిజనింగ్...**

ఆల్కహాల్ ఆరోగ్యానికి అనేక విధాలుగా హాని కలిగిస్తుంది. తక్కువ వ్యవధిలో ఎక్కువ ఆల్కహాల్ తాగడంతో శరీరం సరిగ్గా రక్తాన్ని శుద్ధి చేయలేకపోతుంది. రక్తంలో ఆల్కహాల్ శాతం ఎక్కువ ఉండడంతో వాంతులు, మూర్ఛ, గందరగోళం అనిపించడం, హృదయ స్పందన రేటు తగ్గడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, శరీర ఉష్ణోగ్రత తగ్గడానికి కారణమవుతుంది. ఆల్కహాల్ పాయిజనింగ్ సమస్యను సకాలంలో గుర్తించి చికిత్స చేయకపోతే.. అది కోమాకు కూడా దారి తీస్తుందని హెచ్చరించారు. కొన్ని సందర్భాల్లో ఆరోగ్యంగా ఉన్న ఆల్కహాల్ శరీరానికి ఎంతో హాని చేస్తుందని వైద్యులు పేర్కొంటున్నారు. ఇప్పటికే మధుమేహం, గుండె సమస్యలతో బాధపడుతున్న వారు ఆల్కహాల్ తీసుకున్నారు ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి. ఆల్కహాల్‌తో రక్తంలో షుగర్ లెవల్స్ అకస్మాత్తుగా పెరగడం, తగ్గడం జరుగుతుంది. బీపీ పెరిగితే గుండె సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. ఎక్కువ ఆల్కహాల్ తీసుకోవడం గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో మద్యానికి పూర్తి దూరం పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

**లక్షణాలు కనిపిస్తే...**

ఆల్కహాల్ పాయిజనింగ్ అనేది మెడికల్ ఎమర్జెన్సీ అని వైద్యులు పేర్కొంటున్నారు. ఎవరిలోనైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుని వద్దకు తీసుకెళ్లాలని సూచించారు. విపరీతమైన మద్యపానంతో వాంతులు వస్తాయని.. కొన్నిసార్లు వాంతులు ముక్కు ద్వారా ఊపిరితిత్తులలోకి ప్రవేశిస్తాయని.. దాంతో శ్వాసకోశ సమస్యలు పెంచుతుందని పేర్కొన్నారు. శరీరంలో నీటి శాతం తగ్గి వాంతుల కారణంగా తీవ్రమైన డీహైడ్రేషన్ ప్రమాదం ఉంటుంది. ఈ లక్షణాలు సమస్యను మరింత తీవ్రతరం చేస్తాయి. అయితే, తక్కువ ఆల్కహాల్ తీసుకోవడం శరీరానికి హానికరమేనని వైద్యులు స్పష్టం చేశారు. హోలీ పండుగ సమయంలో ఎవరూ మద్యం వైపు వెళ్లకుండా ఆరోగ్యానికి కాపాడుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## ఎయిర్ ఫ్రైడ్ కోకోనట్ ష్రింప్

**కావలసిన పదార్థాలు...** మైదాపిండి: అర కప్పు, మిరియాల పొడి: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, బ్రెడ్ పొడి: ఒక కప్పు, ఎండు కొబ్బరి తురుము: అర కప్పు, గుడ్లు: రెండు, పచ్చి రొయ్యలు: ఒక కప్పు, మయోనీజ్: అర కప్పు, స్పైసీ చిల్లీ సాస్: ఒక టేబుల్ స్పూన్, థాయ్ స్వీట్ చిల్లీ సాస్: ఒక టేబుల్ స్పూన్. **తయారీ విధానం...** ఒక పెద్ద గిన్నెలో మైదాపిండి, ఉప్పు, మిరియాల పొడి వేసి కలపాలి. మరో గిన్నెలో కొబ్బరి తురుము, బ్రెడ్ పొడి వేసి కలపాలి. మూడో గిన్నెలో గుడ్ల సొన వేయాలి. ఇప్పుడు శుభ్రం చేసుకున్న ఒక్కో రొయ్యను ముందుగా పిండి, తర్వాత కొబ్బరి మిశ్రమం, చివరగా గుడ్డు సొనలో ముంచి పక్కనపెట్టాలి. వాటన్నిటినీ ఎయిర్ ఫ్రైయర్ బాస్కెట్‌లో పెట్టి, 400 డిగ్రీల దగ్గర ఉడికించాలి. దానికి 10-12 నిమిషాల సమయం పడుతుంది. వీటిని మయోనీజ్, చిల్లీ సాస్ మిశ్రమంతో నంజుకుని తింటే రుచిగా ఉంటాయి. చక్కని సాయంకాల ఫలహారం ఇది.

## లెమన్ చికెన్ లాలీపాప్ తయారీకి కావలసిన పదార్థాలు



చికెన్ లాలీపాప్: ఒక కిలో, పసుపు: అర టీ స్పూన్, కారం: రెండున్నర టేబుల్ స్పూన్లు, అల్లం-వెల్లుల్లి పేస్ట్: ఒక టేబుల్ స్పూన్, గుడ్డు: ఒకటి, మక్కజొన్న పిండి: రెండు టేబుల్ స్పూన్లు, మైదా పిండి: మూడు టేబుల్ స్పూన్లు, మిరియాలపొడి: ఒక టేబుల్ స్పూన్, నిమ్మరసం: పావు కప్పు, ఉల్లి ఆకుల తరుగు: అర కప్పు, ఆలివ్ నూనె: రెండు టేబుల్ స్పూన్లు, ఉప్పు: సరిపడా.

**లెమన్ చికెన్ లాలీపాప్ తయారీ విధానం...**ఒక పెద్ద గిన్నెలో చికెన్ లాలీపాప్ ముక్కలు, పసుపు, కారం, ఉప్పు, అల్లం-వెల్లుల్లి పేస్ట్, గుడ్డు సొన, మిరియాల పొడి, నిమ్మరసం కలపాలి. అందులోనే మక్కజొన్న పిండి, మైదాపిండి వేసి ముక్కలకు పట్టేలా కలపాలి. వీటిని పావుగంటసేపు పక్కనబెట్టి, తర్వాత నూనెలో వేయించాలి. ఆపైన వాటిపై కొద్దిగా నిమ్మరసం, ఉల్లి ఆకుల తరుగు చల్లి సర్వ్ చేసుకోవాలి.

## విలేకరులను బూతులు తిట్టిన ఎస్సైని సస్పెండ్ చేయాలి

### చిన్న మరియు మధ్య తరహా పత్రికల సంఘం డిమాండ్

**హైదరాబాద్ ,(నినాదం న్యూస్) :** ఆర్మూర్ పట్టణంలో తన బంధువులు చేపట్టిన అక్రమ నిర్మాణాలను ప్రశ్నించినందుకు తీవ్ర పదజాలంతో విలేకరులను దూషించిన జగిత్యాల సిసిఎస్ సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ శెట్టిని వెంటనే సస్పెండ్ చేయాలని చిన్న మధ్యతరహా పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బిజిగిరి శ్రీనివాస్ సిరికొండ అగస్టీన్‌లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలబడుతున్న మీడియా వ్యక్తులపై ఒక ప్రభుత్వ ఉద్యోగి దూషించడం విచారకరమన్నారు. రాష్ట్రంలో అనేక అక్రమాలపై ప్రత్యేక కథనాలు ప్రచురిస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళుతున్న మీడియాకు రక్షణగా ప్రభుత్వం ఉండాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. వెంటనే ఎస్ఐ రవీందర్‌ను సస్పెండ్ చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు దిగుతామని వారు ప్రభుత్వానికి తెలిపారు.


## రాహుల్ ఎప్పటికీ ప్రధాని కాలేరు.. రేవంత్ మోసం చేస్తున్నారన్న కిషన్ రెడ్డి..!



**హైదరాబాద్ ,(నినాదం న్యూస్) :**కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఈ జన్మలో ప్రధాని కాలేరని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు జీ కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కానీ, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైన సీఎం రేవంత్ రెడ్డి మాట మార్చారని ఆరోపించారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే తెలంగాణలో గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలను రేవంత్ రెడ్డి మోసగిస్తున్నారని అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జాతీయ నేతలు సునీల్ బన్సాల్, తరుణ్ చుగ్, ఎంపీలు లక్ష్మణ్, బండి సంజయ్, సీనియర్ నేతలు డీకే అరుణ, ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై వారు చర్చించారు. తెలంగాణలో తమ పార్టీకి సానుకూల వాతావరణం నెలకొందని కిషన్ రెడ్డి చెప్పారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజల దగ్గరకు వెళ్లాలని అన్నారు.

## గ్రామ గ్రామాన అంబేద్కర్ కమిటీల నిర్మాణం

### తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి మార్చి24 (నినాదం న్యూస్):** తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లాలయ్య, రాష్ట్ర కమిటీ ఆదేశాలు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలతో మండల, గ్రామ కమిటీలు నిర్మాణం చేపట్టినట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ తెలిపారు. ఆదివారం హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని రత్నగిరి గ్రామంలో మండల కన్వీనర్లు బొల్లంపల్లి రాజు, ఎల్తూరి ప్రేమ్ రాజు కో కన్వీనర్ గడిపె అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు వేయడం జరుగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకు పోవాలని అన్నారు. రత్నగిరి అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా చిట్టెంపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా గడిపే పవన్, ఉపాధ్యక్షులుగా పార్నందుల కుమారస్వామి, కార్యదర్శిగా గడిపే రవీందర్, ప్రచార కార్యదర్శిగా చిట్టెంపెల్లి అనిల్, సహాయ కార్యదర్శిగా కడారి రాజేష్, కోశాధికారిగా పారునందుల ఆనందం, కార్యవర్గ సభ్యులుగా గడిపే సంపత్, ఆడెపు ప్రశాంత్, చిట్టెంపల్లి నరేష్, ఇల్లందుల అరుణ్, పారునందుల ప్రభాకర్, విష్ణు, గడపే బిక్షపతి, గౌరవ సలహాదారులుగా గడిపే ఆదాం, ఇల్లందు మధుకర్, చిట్టెంపల్లి చిరంజీవి కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రేణికుంట్ల బిక్షపతి, అంబేద్కర్ సంఘం మాజీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి అశోక్, కో. కన్వీనర్ కొమ్ముల రవీందర్ జేరిపోతుల ఐలయ్య, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు పార్నందుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## టీసీఎస్‌కు భారీ లాస్.. రిలయన్స్‌కు లబ్ధి..

### ఇదీ టాప్-10 సంస్థల ఎం-క్యాప్ స్టేటస్..!




గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,10,134.58 కోట్లు కోల్పోయి, రూ.14,15,793.83 కోట్లకు పరిమితమైంది. టాప్-10 సంస్థల్లో టీసీఎస్‌తోపాటు ఐదు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1.98 లక్షల కోట్లు పతనమైంది. వాటిలో ఇన్ఫోసిస్, ఎఫ్ఎంసీజీ మేజర్ హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఉన్నాయి. ఇన్ఫీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.52,291.05 కోట్లు నష్టపోయి రూ.6,26,280.51 కోట్లకు పరిమితం కాగా, హెచ్‌యూఎల్ రూ.16.834.82 కోట్లు పతనమై రూ.5,30,126.53 కోట్ల వద్ద నిలిచింది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఎం-క్యాప్ రూ.11.701.24 కోట్ల పతనంతో రూ.5,73,266.17 కోట్లకు చేరుకున్నది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.6,996.87 కోట్లు కోల్పోయి రూ.10,96,154.91 కోట్లతో సరిపెట్టుకున్నది. మరోవైపు రిలయన్స్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.49,152.89 కోట్లు పెరిగి రూ.19,68,748.04 కోట్లకు చేరుకున్నది. ఎస్బీఐ, ఐటీసీ, భారత్ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ పుంజుకున్నది. ఎస్బీఐ ఎం-క్యాప్ రూ.12,851.44 కోట్లు పెరిగి రూ.6,66,133.03 కోట్లు, ఐటీసీ ఎం-క్యాప్ రూ.11,108.51 కోట్ల లబ్ధితో రూ.5,34,768.59 కోట్లకు, భారతీ ఎయిర్‌టెల్ ఎం-క్యాప్ రూ.9,430.48 కోట్లు లాభ పడి రూ.6,98,855.66 కోట్లు, ఐసీఐసీఐ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.8,191.79 కోట్లు పుంజుకుని రూ.7,65,409.98 కోట్లకు చేరుకున్నది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో కొనసాగుతున్నది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్ టెల్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), ఇన్ఫోసిస్, ఎల్ఐసీ, ఐటీసీ, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) నిలిచాయి.


## స్కూటీ నడుపుతూ వర్క్ కాల్.. ఈ ఐటీ ఉద్యోగి కష్టం చూడండి..



ఏ ఉద్యోగంలో అయినా పని ఒత్తిడి మామూలే. అయితే ఇది ఐటీ పరిశ్రమలో మరీ ఎక్కువగా కనిపిస్తోంది. బెంగళూరులో ఓ వ్యక్తి ల్యాప్‌టాప్‌లో వర్క్ కాల్‌లో అటెండ్ అవుతూ స్కూటర్ నడుపుతున్న వీడియో వైరల్‌గా మారింది. దీన్ని చూసిన తర్వాత వర్క్-లైఫ్ బ్యాలెన్స్, 70 గంటల వర్క్ వీక్ చర్చ సోషల్ మీడియాలో తిరిగి మొదలైంది. పీక్ బెంగుళూరు అనే హ్యాండిల్‌పై 'ఎక్స్' (ట్విటర్)లో షేర్ చేసిన ఈ క్లిప్ దేశ ఐటీ రాజధాని మూసచిత్రాన్ని చూపించింది. ఇక్కడ టెక్ నిపుణులు బహిరంగ ప్రదేశాల్లో తమ ల్యాప్‌టాప్‌లపై పనిలో నిమగ్నమై ఉండటం సర్వసాధారణమే. అయితే ఈ ఉద్యోగి మాత్రం ఓ వైపు స్కూటర్ నడుపుతూ.. మరోవైపు ల్యాప్‌టాప్‌ను ఒళ్లో పెట్టుకుని వర్క్ కాల్ అటెండ్ అవుతున్న తీరు చర్చనీయాంశంగా మారింది. వైరల్‌గా మారిన ఈ వీడియోపై నెటిజనులు పలు విధాలుగా స్పందించారు. "బ్రో ఐటీ కంపెనీలో ఉండాలంటే పని చేస్తూనే ఉండాలి. వారానికి 70 గంటల సమయం కూడా సరిపోదు" అని ఓ యూజర్ కామెంట్ చేశారు. "క్లయింట్ కాల్, మరణం ఎప్పుడైనా రావచ్చు" అని మరో యూజర్ చమత్కారంగా రాసుకొచ్చారు. "ఈ రోజుల్లో పని ఒత్తిడి చాలా ఎక్కువే. అయినా ఇలా మాత్రం చేయొద్దు" అని ఇంకొక యూజర్ హితవు పలికారు.

## మార్కెట్

### ఆపిల్‌లో లేఆఫ్స్.. వరుసగా ప్రాజెక్టులు మూసేస్తున్న టెక్ దిగ్గజం..?!



గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్.. ఐ-ఫోన్లు అన్నా.. ఆపిల్ వాచ్‌లు అన్నా.. అందరూ ఎగిరి గంతేస్తారు. ఎంతో విలువైన ఆపిల్ కంపెనీలో ఉద్యోగం అంటే ఇక వేరే చెప్పాలా.. కానీ, ఆపిల్ తన ఖర్చులు తగ్గించుకునేందుకు ఉద్యోగులను కుదిస్తోందని వార్తలొచ్చాయి. ఐ-ఫోన్ తయారీ సంస్థ ఆపిల్.. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ప్రాజెక్టును మూసేయాలని నిర్ణయానికి వచ్చింది. దీంతో ఆ ప్రాజెక్టులో పని చేస్తున్న ఉద్యోగులకు లే-ఆఫ్ ఇవ్వనున్నదని తెలుస్తున్నది.కొంత కాలం క్రితం 'సెల్ఫ్ డ్రైవింగ్ కారు' ప్రాజెక్టును మూసేసింది. ఇప్పుడు తమ స్మార్ట్ వాచ్ డిస్ ప్లే డిజైనింగ్ అండ్ డెవలపింగ్ ప్రాజెక్టును మూసేస్తున్నది. కొంత కాలం క్రితం మైక్రో ఎల్ఈడీ టెక్నాలజీతో కూడిన స్క్రీన్ల తయారీని నిలిపేసింది. మైక్రో ఎల్ఈడీ టెక్నాలజీతో కూడిన స్క్రీన్లు, విజువల్స్ ఎంతో మెరుగ్గా ఉండటంతో అందరూ 'ఆపిల్ వాచ్' కొనుక్కునే వారు. అయితే, డిస్ ప్లే తయారీ ఖర్చు ఎక్కువ కావడంతో ఆపిల్ తన డిస్ ప్లే ఇంజినీరింగ్ టీంలో మార్పులు చేస్తున్నదని సమాచారం. ఈ నేపథ్యంలో అమెరికా, ఆసియా ఖండాల్లోని ఆపిల్ యూనిట్లలో డజన్ల కొద్దీ పోస్టులను తొలగిస్తున్నది. దీంతో ఎంత మంది ఉద్యోగులను తొలగిస్తున్నారన్న సంగతి ఆపిల్ వెల్లడించలేదు. ఉద్యోగులు పని చేస్తున్న ప్రాజెక్టులను మూసేయడానికి ముందు వారు ఇతర ప్రాజెక్టుల్లో తమకు వీలైన ఉద్యోగం వెతుక్కునేందుకు అనుమతి ఇస్తుంది. కానీ అందరికీ ఆ అవకాశం రాదు. కనుక మిగతా వారిని ఇంటికి సాగనంపేందుకు ఆపిల్ చర్యలు తీసుకుంటున్నదని బ్లూంబర్గ్ ఓ వార్తా కథనం ప్రచురించింది.

# సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజకవర్గంలో నకిలీ మద్యం జోరుగా విక్రయాలు

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 24 (నినాదం న్యూస్)**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లోని సిర్పూర్ నియోజకవర్గంలో నకిలీ మద్యం ఏరులై పారుతున్నది. నకిలీ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. సిర్పూర్ నియోజకవర్గంలో నకిలీ మద్యం దందా గత కొన్ని సంవత్సరాలుగా నిరాటంకంగా కొనసాగుతున్నది నకిలీ మద్యం అమ్మకాలపై నియోజకవర్గంలో పలు ఫిర్యాదులు వచ్చినప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు, నకిలీ మద్యాన్ని నిరోధించడానికి ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్న ఆరోపణలు వెలు వ డుతున్నాయి.జిల్లా అబ్కారీ అధికారుల అండదండలు, సహకారంతోనే నకిలీ మద్యం మాఫియా చేలారేగిపోతున్నట్లు విశ్వసనీయ సమాచారం. నకిలీ మద్యం నియోజకవర్గం అతడు సరఫరా జరుగుతున్న ఈ విషయంపై బహిరంగంగా మాట్లాడడానికి జంకుతున్నారు. గతంలో లిక్కర్ వ్యాపారంలో కొనసాగిన కొంతమంది వ్యక్తుల వ్యాపార లావాదేవీలలో తేడాలు రావడంతోనే రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లినట్లు సమాచారం. నకిలీ మద్యం వ్యాపారంలో అన్ని రాజకీయ పార్టీల నేతల సంబంధించిన వ్యక్తులు ఈ వ్యాపారంలో ఉన్నారు. అధికార, ప్రతిపక్ష నాయకులకు సంబంధించిన వారు ఈ నకిలీ మద్యం వ్యాపారంలో వ్యాపార భాగస్వాములుగా కొనసాగుతున్నారు.లక్కీ డ్రాలో మద్యం దుకాణాలు ఎవరికి దక్కిన నకిలీ మద్యం వ్యాపారులతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు.అవసరమైన మేరకు ఎటువంటి అనుమానాలకు తేవు లేకుండా నకిలీ మద్యం విక్రయాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. ఎప్పుడైనా వ్యాపార లావాదేవీలలో లేదా ఏదైనా అభిప్రా బేధాలు ఏర్పడినప్పుడు మనస్పర్ధలు వచ్చినప్పుడు రాష్ట్రస్థాయి అధికారులకు ఫిర్యాదులు అందుతున్నాయి.రాష్ట్రస్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు




నిర్వహించినప్పుడు నకిలీ మద్యం ఆనవాళ్లు బయటపడుతున్నాయి.నకిలీ మద్యం ఆనవాళ్లు బహిర్గతం ఐనప్పుడు సంబంధిత వ్యక్తులపై కేసుల నమోదు చేసి వదిలి వేస్తున్నారు.నకిలీ మద్యం విక్రయలు భారీ స్థాయిలో గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న ఇందులో పెద్దవాళ్ల ప్రమేయం ఉన్నదన్న విషయంతో ఎవరు నోరు మెదపడం లేదు. మద్యం ప్రియులు నకిలీ మద్యం పై ప్రతినిత్యం అసహనం వ్యక్తం చేస్తున్న అధికారులు ఉదాసీనంగా ఉంటున్నారు.నకిలీ మద్యం సిరుపూరు నియోజకవర్గంలో భారీ స్థాయిలో విక్రయాలు జరుగుతున్న విషయం అందరికి అన్ని శాఖల అధికారులకు తెలిసిన తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.అదృష్టం ఏమిటంటే ఈ నకిలీ మద్యం వలన నియోజకవర్గంలో ఎటువంటి ప్రాణా నష్టం జరగకపోవడం. నియోజకవర్గంలోని అన్ని వైన్ షాపులలో నకిలీ మద్యం అమ్ముతున్న విషయం అందరికీ తెలుసు అయినా ఈ విషయంపై ఎవరు నోరు మెదపడం పోవడం గమనార్హం! ప్రాణ నష్టం జరిగితే కానీ సంబంధిత ఎక్సైజ్ శాఖ నకిలీ మద్యం అమ్మకాలపై చర్యలు ప్రారంభించేలా లేదు.నకిలీ మద్యం వ్యాపారులు అధికారులకు భారీ స్థాయిలో ముడుపులు చెల్లిస్తున్నందున బెల్ట్ షాపులు, వైన్సులు బాహటంగానే నకిలీ మద్యం విక్రయలు కొనసాగిస్తున్నారు. నకిలీ మద్యం వ్యాపారం వలన మద్యం ప్రియుల ఆరోగ్యాలు చెడిపోవడం మే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి భారిస్థాయిలో గండిపడుతున్నది. గత కొన్ని సంవత్సరాలుగా గుట్టు చప్పుడు కాకుండా కొనసాగుతున్న ఈ అక్రమ వ్యాపారంపై వైన్స్ యజమానులు వాటాదారుల,విభేదాలు వలన అప్పుడప్పుడు నకిలీమద్యం పై పిర్యాదులు వెళుతున్నాయి. ఫిర్యాదుల నేపథ్యంలో స్టేట్ టాస్క్ ఫోర్స్ అధికారులు ఆధ్వర్యంలో తనిఖీలు జరుగుతున్నాయి.మచ్చుకు కొన్ని కేసులు నమోదు అవుతాయి. మళ్లీ తిరిగి ఈ అక్రమ వ్యాపారం యధావిధిగా కొనసాగుతుంది.ఈనెల 23న కాగజ్నగర్ పట్టణంలోని వైన్స్ కు సంబంధించిన పర్మిట్ రూంలో నకిలీ మద్యం లభించింది.కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. స్టేట్ టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో తనిఖీలు జరుగుతున్న విషయం తెలియగానే జిల్లాలోని అన్ని మద్యం షాపుల్లోని నకిలీ మద్యం బాటిళ్లు మాయం చేశారు. నకిలీ మద్యం లభించిన విషయంపై పాత్రికేయులు అడిగితే చాలా మామూలు విషయంగా అబ్కారీ అధికారులు తేల్చివేశారు, సరైన సమాధానాలు ఇవ్వకుండా తమకేమీ పట్టనట్లు స్థానిక ఎక్సైజ్ అధికారుల ప్రవర్తన విస్మయం కలిగిస్తున్నది. ఇకనైనా అబ్కారి అధికారులు స్పందించి నకిలీ మద్యం అక్రమాలు అరికడుతారో లేదో వేచి చూడాల్సిందే...

## ఇంటర్నల్ పరీక్షలు తెలుగులోనే నిర్వహించాలి

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 24 (నినాదం న్యూస్)**
సింగరేణి సంస్థలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న కార్మికులకు నిర్వహించే ఇంటర్నల్ పరీక్షలు తెలుగులోనే నిర్వహించాలని పలువురు కార్మికులు కోరుతున్నారు.ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ ఎగ్జామ్స్ లో కూడా తెలుగులో వ్రాయడానికి అవకాశాలు ఇచ్చారని,సింగరేణిలో సంస్థలో అలాంటి అవకాశాలు కల్పించేందుకు సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులతో వివిధ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసేందుకు చేపట్టే పరీక్షలను తెలుగు మాధ్యమంలో నిర్వహించాలని కార్మికులు కోరారు.సంస్థలో చాలామంది సీనియర్ కార్మికులు తెలుగు మీడియంలో చదివిన వారే అధికంగా ఉన్నారని,వీరికి ఇంగ్లీష్ లో పరీక్షలు నిర్వహించడం ద్వారా నష్టం జరిగే అవకాశం ఉందన్నారు.ఇంటర్నల్ గా నిర్వహించే పరీక్షలను ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ఇంగ్లీష్ తోపాటు తెలుగులో కూడా పరీక్షలు నిర్వహించాలని యాజమాన్యాన్ని కోరారు.

## ఎమ్మెల్యే నానమ్మ మృతి

**సిర్పూర్, మార్చి 24 (నినాదం న్యూస్)**



సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు నానమ్మ ఆండాలమ్మ 24-03-2024 ఆదివారం సాయంత్రం 06-22 నిమిషాలకు మృతి చెందారు. బౌతిక కాయాన్ని రేపు 25-03-2024 సోమవారం ఉదయం 10 గంటలకు కాగజ్ నగర్ సర్ సిల్క్ లోని హరీష్ బాబు నివాసానికి తరలిస్తారు. 11 గంటలకు కాగజ్ నగర్ లోని మోక్షాధామ్ లో అంత్యక్రియలు నిర్వహించడం జరుగుతుందని కుటుంబీకులు తెలిపారు.

## జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 24 (నినాదం న్యూస్)**
బెల్లంపల్లి పట్టణంలోని 31వ వార్డు కాంటా చౌరస్తాలో జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రం ప్రారంబించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ దేవయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ ఆసుపత్రి మేనేజ్మెంట్ డైరెక్టర్ గెల్లి రమాకాంత్ సిఐ ని శాలువా తో ఘనంగా సన్మానించారు.అనంతరం సిఐ మాట్లాడుతు జనహిత సేవాసమితి చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.వేసవికాలంలో ఎంతోమంది దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం గర్వనీయమని ఆయన అన్నారు.నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఇలాంటి స్వచ్ఛంద సేవా సంస్థల నేతృత్వంలో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గెల్లి రాజలింగు యాదవ్,జనహిత సేవాసమితి అధ్యక్షులు ఆడెపు సతీష్,బండారి ప్రవీణ్ కుమార్,ఇముది కరుణాకరన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ 93వ వర్ధంతి వేడుకలు

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 24 (నినాదం న్యూస్)**
బెల్లంపల్లి సిపిఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి సిపిఐ కార్యాలయం నుండి క్యాండిల్ ర్యాలీతో భగత్ సింగ్ విగ్రహం వద్దకు చేరుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కొంకుల రాజేష్ మాట్లాడుతు 3 సంవత్సరాల వయసులో తుపాకి మొక్కలు నాటిన విప్లవ బాలుడు,20సంవత్సరాలలో బ్రిటిష్ వారిని గడగడలాడించిన విప్లవ యోధుడు,23సంవత్సరాలలో భారతమాత దాస్య శృంకనాల నుండి విడిపించడానికి ప్రాణాలు సైతం త్యాగం చేసి ప్రతి భారతీయునిలో విప్లవాగ్ని రగిలించిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని అన్నారు.నాటి తెల్లదొరల పాలిట ధారోధాతుడు,భరతమాత కన్నా మరో ముద్దుబిడ్డ బ్రిటిష్ వారు అంటేనే భగభగ మండే స్వతంత్ర సమరయోధుడు,చిన్న వయసు నుండే బ్రిటిష్ వారిపైన నరనరాన కసి పెంచుకున్న భగత్ సింగ్ భారతదేశ స్వాతంత్ర్యానికి చేయని పోరాటం లేదని అన్నారు.స్వాతంత్ర సమరయోధుల్లోనే అతి చిన్న వయస్కుడు ఆయన తన ప్రాణత్యాగం వలన భారత దేశ ప్రజల్లో స్వాతంత్రోద్యమ నిప్పురవ్వలను రగిలించాడని, అలాంటి ఉద్యమకారుని బ్రిటిష్ వాళ్ళు ఉరి తీయడం దేశ ప్రజలను ఎంతో



కలిచివేసిందని అన్నారు.ఆ సమయంలోను భగత్ సింగ్ తన చిరునవ్వును చెరగనివ్వలేదని ఆయన పోరాటాలను కొనియాడారు.నేటి యువత క్లబ్బులు పబ్బులు అని చెడు మార్గంలో వెళ్లకుండా దేశ భవిష్యత్తుకై,అభ్యున్నతికై పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటస్వామి,పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి,కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య,దాగం మల్లేష్,జిల్లా సమితి సభ్యులు గుండా చంద్ర మాణిక్యం,డిఆర్ శ్రీధర్,అక్కపెల్లి బాపు,రత్నం రాజం,బొంకురి రామచందర్,బండారి శంకర్,సింగారావ్ భరత్,మీనుగు లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు,రత్నం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు

- ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి
- బెల్లంపల్లి ఎసిపి రవికుమార్

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 24 (నినాదం న్యూస్)**
స్వేచ్ఛాయుత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలు జరిగేలా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ అన్నారు.మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో బెల్లంపల్లి డివిజన్ ఎసిపి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది,కేంద్ర బలగాలు ఆదివారం ఎన్నికల కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి ఎసిపి,కేంద్ర బలగాల ఇంచార్జి ఎకె పాండే మాట్లాడుతు.2024 పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా,ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.ప్రజలు తమ అమూల్యమైన ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా రాజ్యాంగబద్ధంగా వచ్చిన తమ అమూల్యమైన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కవాతు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు.ఎన్నికల కోడ్ సమయంలో ఎన్నికల నియమాలు పాటించకుండా ఇష్టానుసారంగా



వ్యవహరిస్తు ప్రజలకు ఇబ్బంది కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుటామని వారు అన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించిన వారిని ఉపేక్షించేది లేదని అన్నారు.ప్రతి ఒక్కరు ఎన్నికల కోడ్ పాటించాలని ఎన్నికల కోడ్ ఉల్లంగించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి,ఎస్ఐ లు ప్రవీణ్ కుమార్, రాజశేఖర్, ఆంజనేయులు రాజశేఖర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలి

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 24 (నినాదం న్యూస్)**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సబ్ జైల్లో ఆదివారం రోజున జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు, బ్రహ్మ కుమారి ల ఆధ్వర్యంలో రాజయోగ మెడిటేషన్ రెండోరోజు తరగతులను నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ న్యాయమూర్తి ఎం వి.రమేష్ హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైదీలు సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలని తెలిపారు. అర్హులైన అవసరమైన వారికి జిల్లా సేవాధికార సంస్థ ద్వారా సేవలు పొందవచ్చునని తెలిపారు. అదేవిధంగా రాజయోగ మెడిటేషన్ ద్వారా శారీరిక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగు



పరుచుకోవచ్చునని అన్నారు. తెలిసి తెలియక చేసిన తప్పులను సరిదిద్దుకొని సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి ఆర్తి జైలు సూపరిడెంట్ ప్రేమ్ కుమార్, జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 24 నినాదం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గడ్డం వంశీ ని ప్రకటిచడం హర్షనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ మతమారి సూరిబాబు,పట్టణ అధ్యక్షులు మల్లయ్య లు అన్నారు.బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం అంటేనే కాక కుటుంబం గుర్తుకువస్తుంది,కాక కుటుంబం పెద్దపెల్లి పార్లమెంట్ లో అనేక అభివృద్ధి పనులు చేసిందని అన్నారు. పార్లమెంట్ సెక్టార్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ఎక్కడ అభివృద్ధి చూసినా కాకా కుటుంబం చేసిన పనులే గుర్తుకొస్తాయి అన్నారు.దాదాపు వందల కోట్లతో జైపూర్ పవర్ ప్లాంట్,గోదావరిఖని ఎఫ్ సి ఐ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వివరించారు.బిజెపి ప్రభుత్వం పేదవాళ్ళందరికీ బ్యాంక్ అకౌంట్ లలో 15లక్షలు వేస్తామని చెప్పి మోసం చేసిందిని,బిజెపి పార్టీ మతం పేరుతో విద్వేషాలు,ఈర్ష అసూయలు పెంచి పోషిస్తుందని అని అన్నారు.ఆ పార్టీ అనుబాంబు కంటే ప్రమాదకరమైన మనుషులను తయారు చేస్తు దేశంలో కుల మతాలకు అతీతంగా కలిసి ఉన్న ప్రజలను విడదీస్తు రాజకీయ లబ్ధి కోసమే పని చేస్తుందని అన్నారు.పదవులు,కుర్చీల కోసం, తప్ప ప్రజల అభివృద్ధికి కోసం పనిచేయడం లేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరిస్వామి,జిల్లా సెక్రెటరీ గెల్లి జయరాం,నాయకులు రొడ్డ శ్యాం,మత్తమారి జగన్,అన్వర్ ఖాన్,మంతెన కొమురయ్య,రామగిరి శ్రీనివాస్,మంతెన మల్లేష్,జనగామ మల్లేష్,రాజరత్నం, వెంకటస్వామి, బండి లక్ష్మణ్,రాజబ్రహ్మం,రేగుంట రాజలింగు,కాసర్ల యాదగిరి,సాయి కిరణ్,కల్వల కేశవ్, బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో 55వ వార్షిక దినోత్సవ వేడుకలు



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 24 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో పాఠశాల 55వ వార్షిక దినోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆట పాటలు వారి ఉపన్యాసాలతో విక్షకులను అలరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మంచిర్యాల జిల్లా శిశుమందిర్ అధ్యక్షులు డాక్టర్ విష్ణు వర్ధన్,జడ్పి వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ విద్యార్థుల భవిష్యత్ ను ఉద్దేశించి మాట్లాడారు.శిశు మందిరాలలో విద్యార్థులకు,విద్యా బుద్ధులతో పాటు క్రమశిక్షణ,యోగ శారీరక,మానసిక దృఢత్వం పెంపొందే విధానాలను నేర్పిస్తుందని తెలిపారు.ఇంట్లో తల్లిదండ్రులకు ఇచ్చే మర్యాద బయటి వ్యక్తులకు కూడా ఇచ్చే మర్యాదను,సంస్కృతిని,సమానత్వాన్ని,దేశభక్తిని ఉపాధ్యాయులు శిశు మందిరాల్లో విద్యార్థులకు బోధిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో విభాగ్ కార్యదర్శి దహెగామ గోవిందరావు,పాఠశాల కార్యదర్శి కొడిప్యాక విద్యాసాగర్,సమితి కార్యదర్శి మద్దెల శ్రీనివాస్,కోశాధికారి పుల్లూరి వెంకటేష్,పూర్వ విద్యార్థి కార్యదర్శి బాల సంతోష్,దాసరి జ్యోతి,సజనపు సంతోష్,రాజులాల్ యాదవ్,కమిటీ సభ్యులు నలుమాస్ సంతోష్,కమల్ కిషోర్ లాహోటి,బాల ప్రసాద్, ప్రిన్సిపాల్ నగేష్,పూదరి సత్యనారాయణ,పాఠశాల ఉపాధ్యాయులు,తల్లి తండ్రులు,పూర్వ విద్యార్థులు,పాఠశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన కార్మికునికి మెరుగైన చికిత్సలు అందించాలి



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 24 (నినాదం న్యూస్)**
ఇటీవల ఎస్ఆర్పి 1 గనిలో జరిగిన ప్రమాదంలో గాయపడిన రూఫ్లేసర్ సాదుల సత్యనారాయణ పూర్తిస్థాయిలో కోలుకునే వరకు సింగరేణి యాజమాన్యమే అతనికి పూర్తి మెరుగైన కార్పొరేట్ వైద్య చికిత్సను అందేవిధంగా చర్యలు తీసుకోవాలని టిఎన్టియుసి నాయకులు డిమాండ్ చేశారు.అతడిని కరీంనగర్ లోని మేడి కవర్ ఆసుపత్రి కి తరలించిన విషయం తెలిసిన వెంటనే సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి టి మని రాం సింగ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు,వైస్ ప్రెసిడెంట్ గద్దెల నారాయణ,కంది చంద్రయ్య పెద్దపల్లి పార్లమెంట్ టిఎన్టిసి అధ్యక్షులు దామోదర్ రెడ్డి,టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొల్లు మల్లయ్య ఎండి ముజ్జు కోశాధికారి పెగడపల్లి రాజనర్సు లు కరీంనగర్ లోని మెడికల్ కవర్ ఆసుపత్రి కి వెళ్లి సత్యనారాయణ ను శనివారం రాత్రి పరామర్శించారు.తను ధైర్యంగా ఉండాలని, తమతో అండగా ఉంటామని తెలిపారు.బాదితునికి మెరుగైన వైద్యం అందించాలని మెడి కవర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ను కోర,అతనికి తోడుగా ఉన్న భార్యకు వసతి గది కల్పించాలని సూచించారు.సింగరేణి పని స్థలాల్లో ప్రమాదాలకు యజమాన్యమే పూర్తిగా బాధ్యత వహించాలని,బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మవోయిస్టులకు సహకరించొద్దు..భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు..

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 24 (నినాదం న్యూస్)**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన వాంకిడి మండలం వెల్గి,లక్ష్మీపూర్ దాని పరిసర ప్రాంతాలలో ఆసిఫాబాద్ డి.ఎస్.పి సదయ్య ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఉదయం 8గంటలకు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టులు తమ ఉనికి కోసం విధ్వంసాలకు పాల్పడే అవకాశం ఉన్నదని, ముందు జాగ్రత్త చర్యగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు డి.ఎస్.పి సదయ్య తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి సదయ్య మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాలలో మావోయిస్టులు సంచరించే అవకాశం ఉన్నదని అపరిచిత వ్యక్తుల మాయమాటలకు లోను కావద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రామాలలోని యువత, ప్రజలు మావోయిస్టులకు సహకరించి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు. ప్రజలకు పోలీసులు అన్ని సందర్భాలలో అందుబాటులో ఉండి సహకరిస్తామని అన్నారు. గిరిజనులకు, ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే ప్రభుత్వానికి, పోలీసులకు తెలిపి పరిష్కరించుకోవాలని అన్నారు. యువత మావోయిస్టులకు ఆకర్షితులు



కావద్దని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా మారుమూల గిరిజన,ప్రాంతాలలో సైతం ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉండి ఆయా గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి నివేదిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో ఎవరైనా అపరిచితులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. లేదా డయల్ 100 కాల్ చేసి విషయాన్ని తెలపాలని అన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల విషయం గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. అలాగే ఇటీవల కాలంలోఅటవీ జంతువుల నుండి పంటలను రక్షించుకోవడానికి, అటవీ జంతువులను వేటాడడానికి అక్రమంగా విద్యుత్ తీగలను ఏర్పాటు చేస్తున్నారని దీనివలన చాలామంది వ్యక్తులు విద్యుత్ షాక్ గురై మరణిస్తున్నారని అటువంటి చర్యలు చేపట్టకూడని అన్నారు. అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే గ్రామాల్లోని యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని, గ్రామాలలో గంజాయి పడించిన,సరఫరా చేసిన అటువంటి వారిపై కూడా కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. చట్ట ప్రకారం శిక్షించడం జరుగుతుందని తెలిపారు.మత్తు పదార్థాలు ఎవరైనా అమ్మిన సరఫరా చేసిన అటువంటి వారి వివరాలను పోలిసలకు అందించాలన్నారు.ద్విచక్ర వాహనా దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.వాహనదారులు తమ యొక్క డ్రైవింగ్ లైసెన్స్ వాహనాల రిజిస్ట్రేషన్ ఇన్సూరెన్స్ తదితర వాహనాలకు సంబంధించిన అన్ని పేపర్లను సక్రమంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాంకిడి సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ సాగర్ కేంద్ర బలగాలు పాల్గొన్నాయి.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆవేశం చూపించిన పొన్నం ప్రభాకర్

## పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్




**కరీంనగర్, మర్చి 24(నినాదం న్యూస్):** హుజూరాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె. సిరాజ్ హుస్సేన్ తో కలిసి నేడు పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు అంజన్ కుమార్ మాట్లాడుతూ,పాడి కౌశిక్ రెడ్డి ఒక రాజకీయ బ్రోకర్ అని పదవుల కోసం అధికార వ్యామోహంతో ఇప్పటికీ మూడు పార్టీలు మార్చిన కౌశిక్ రెడ్డి కేసిఆర్ విసిరిన కుక్క బిస్కెట్ తో సమానమని ఆ నియోజకవర్గానికి చెందిన బీసీ నాయకుని పై తెలంగాణ ఉద్యమ ద్రోహి అయినటువంటి కౌశిక్ రెడ్డిని కెసిఆర్ ఈటల రాజేందర్ పై ఉసిగొలిపిన కుక్కగా అభివర్ణించారు. పొన్నం ప్రభాకర్ ని ఉద్దేశించి ఆవేశం స్టార్ అని కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు స్పందించిన వైద్యుల అంజన్ కుమార్ మా పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో పార్లమెంటు సాక్షిగా తన ఆవేశాన్ని చూపించడం ఆవేశంతో అభివృద్ధి వైపు ఆవేశంతో తిరుపతి రైలు, ఆవేశంతో మాత శిశు హాస్పిటల్, ఆవేశంతో ఎఫ్ఎం రేడియో, ఆవేశంతో కేంద్రీయ విద్యాలయం జనము బస్సులు ఇలా అభివృద్ధి జరిగిందని, ఒకానొక సందర్భంలో పొన్నం ప్రభాకర్ లాంటి నాయకులు పార్లమెంటులో ఉండడం గొప్ప విషయమని యువకుడైన పొన్నం ప్రభాకర్ పార్లమెంటు సాక్షిగా చేస్తున్న పోరాటాన్ని కెసిఆర్ అభినందించిన విషయాన్ని గుర్తు చేశారు.పొన్నం ప్రభాకర్ ప్రజా సమస్యలపై సమాజంలో ప్రజాస్వామ్యంపై దాడి జరిగినప్పుడు ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు, ఉద్దేశపూర్వకంగా కొంతమంది రాజకీయ ప్రత్యర్థులు అభివృద్ధిలో ఆటంకాలు సృష్టించినప్పుడు తన ఆవేశాన్ని చూపిస్తారు తప్ప సామాన్యులపై ఎన్నడూ ఆ విధంగా ప్రవర్తించలేదు. ఎన్ ఎస్ వి ఐ జిల్లా అధ్యక్షునిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి రాష్ట్ర ఎన్ఎస్ఈఐ అధ్యక్షునిగా డీసీఎంఎస్ చైర్మన్గా మార్కెట్ చైర్మన్ గా పార్లమెంటు సభ్యునిగా ఎన్నికై ఎంపీల ఫోరం కన్వీనర్ గా ఎన్నికై కష్ట కాలంలో పార్టీని విడకుండా కార్యకర్తలకు పార్టీకి విధేయుడుగా పనిచేసి నేడు అధిష్టానం ఆదేశాల మేరకు హుస్నాబాద్ నియోజకవర్గం నుండి గెలిచి ప్రజల ఆశీర్వాదంతో మంత్రిగా ఎదిగినారు తప్ప ఏనాడు పార్టీలు మారుస్తూ రాజకీయ బ్రోకరిజం వైపు కన్నెత్తి చూడని మచ్చలేని మనిషి పొన్నం ప్రభాకర్ అని కొనియాడినారు. ఆఖరికి కేసీఆర్ కూడా యూత్ కాంగ్రెస్ సభ్యునిగా కాంగ్రెస్ పార్టీ నుండి, టిడిపి పార్టీ నుండి, ఇప్పుడు టిఆర్ఎస్ పార్టీ వరకు చేరినారని కానీ మా నాయకుడు పొన్నం ప్రభాకర్ ఒకటే పార్టీ, ఒకటే సిద్ధాంతం పేరుతో ఎంతో మంది యువ నాయకులకు స్ఫూర్తిగా రాజకీయాలలో రాణిస్తున్న గొప్ప నాయకుడు అని, ఆయన ఈ జిల్లాకు చెందిన వాడు కావడం ఈ జిల్లా ప్రజలందరికీ ఎంతో గర్వకారణం అని అన్నారు. కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావాలనే కుతూహలంతో మా పార్టీ నాయకుల ఇండ్ల చుట్టూ ప్రదక్షిణలు చేసింది నిజం కాదా. పార్లమెంటు ఎన్నికల ముందర నియోజకవర్గంలో తన ఉనికిని, తన పార్టీ ఉనికిని చాటుకునే ప్రయత్నంలో భాగంగానే, అభివృద్ధిలో, రాష్ట్ర రాజకీయాలలో రోజురోజుకీ పొన్నం ప్రభాకర్ గారు చేస్తున్న కృషిని ప్రజలలో వారికి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే కౌశిక్ రెడ్డి ఈ విమర్శలు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. 35 సంవత్సరాల రాజకీయ జీవితంలో అవినీతి మచ్చలేని మా నాయకుడు పొన్నం ప్రభాకర్ గురించి మరొకసారి పిచ్చికూతలు కూస్తే నాలుక చీరేస్తామని వైద్యులు అంజన్ కుమార్ పాడి కౌశిక్ రెడ్డి ని తీవ్రంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు పాండురాల లింగమూర్తి, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టులను బెదిరించిన ఎస్సైని

# విధుల నుండి తొలగించాలి

## టీడీడబ్ల్యూజేఎఫ్ కార్యదర్శి కె నరేష్ కుమార్




**కరీంనగర్, మార్చి 24 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా, ఆర్మూరుకు చెందిన పలువురు జర్నలిస్టులను బెదిరించిన జగిత్యాల జిల్లాకు చెందిన ఎస్సై రవీందర్‌ను విధులనుండి తొలగించాలని టి, డి, డబ్ల్యూ జేఎఫ్ నాయకులు డిమాండ్ చేసారు. రాష్ట్ర అధ్యక్షులు సాతర్ల మహేష్ ఆదేశానుసారం, ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లేడ నరేష్ కుమార్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ కు చెందిన దళిత వర్కింగ్ జర్నలిస్ట్ ను బాధ్యత మరిచి సదరు ఎస్సై ఫోన్ చేసి ఇష్టానుసారంగా నానా బూతులు తిట్టినట్లు పేర్కొన్నారు. తుపాకీతో కాల్చి పారేస్తా అంటూ తీవ్ర స్థాయిలో భయబ్రాం తులకు గురిచేయడాన్ని బెదిరిండాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఆర్మూర్ లో అక్రమ భవన నిర్మాణం చేపడుతున్న ఓ వ్యక్తిని జర్నలిస్ట్ పురుషోత్తం, మరో ఇద్దరు జర్నలిస్టులు సమాచారం నిమిత్తం ప్రశ్నించారు. దానికి పర్యావసానంగా సదరు వ్యక్తి, జగిత్యాల జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న తన మామ అయిన ఎస్సై రవీందర్ శెట్టి ని రంగంలోకి దింపాడు. సదరు ఎస్సై జోక్యం చేసుకుని జర్నలిస్ట్ పురుషోత్తంకు ఫోన్ చేసి తీవ్రంగా బెదిరించాడు. మీరు జర్నలిస్టులు అయితే ఏందిరా?.. 100 మందిని తీసుకొచ్చి మిమ్మల్ని చంపేస్తా అంటూ తీవ్ర స్థాయిలో బెదిరించాడని నరేష్ తెలిపారు. ఆ విషయంపై కరీంనగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర కమిటీ పాల్గొని దళిత జర్నలిస్టుల ను నానా రకాలుగా తిడుతూ, చంపేస్తా అంటూ బెదిరించిన ఎస్సై రవీందర్ శెట్టిని వెంటనే విధుల నుండి తొలగించి, అతని పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దీని పై ప్రభుత్వం స్పందించకపోతే 10 వేల మంది జర్నలిస్ట్ లతో రాష్ట్రం మొత్తం స్థంభించే విధంగా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీడీడబ్ల్యూజేఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చెట్టి రాజేష్, ప్రధాన కార్యదర్శి అఖిల్, జిల్లా కమిటీ సభ్యులు జగన్, తిరుపతి, నర్సయ్య, కిరణ్, అజయ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి మీ బిడ్డగా అండగా ఉంటాను



**అల్వాల్, మార్చి 24 (నినాదం న్యూస్):** ఆదివారం అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం 133 డివిజన్ పరిధి విబి సిటీ, హెచ్ఎంటి ఆఫీసర్స్ కాలనీ బతుకమ్మ పార్కులో పలు కాలనీ వాసులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 32ఏళ్ల నుండి మీకు సుపరిచితునిగా ఉంటూ మీలో ఒకడిగా ఉంటున్నాని, మీ మద్దతు అవసరమని తెలిపారు. పేర్కొన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత దేశానికి ప్రపంచంలో గుర్తింపు వచ్చిందని తెలిపారు. శత్రు దేశాలను భయభ్రాంతులకు గురిచేసిన మహా నాయకుడు నరేంద్ర మోడీ అన్నారు. మోడీ ప్రధాని అయిన తర్వాత దేశంలో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయని, అవన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. భారతదేశం సస్యశ్యామలంగా ఉండాలంటే ముచ్చటగా మూడోసారి కమలం గుర్తుకు ఓటు వేసి బిజెపి ప్రభుత్వం, మోడిని ప్రధానమంత్రి గా చేసుకోవాలని, దానికి మనమందరం పట్టుదలతో కృషిచేసి తెలంగాణ రాష్ట్రం నుండి అత్యధిక పార్లమెంట్ సీట్లను గెలిపించుకొవాలని పేర్కొన్నారు. కరోనా మహమ్మారి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నుండి పేద ప్రజలకు ఉచిత ఐదు కిలోల బియ్యం అందించి, ప్రపంచానికి కరోనా వ్యాక్సిన్ అందజేసిన ఘనత భారతదేశానికి బిజెపి ద్వారా దక్కిందని వెల్లడించారు. డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా ద్వారా ఎంతో అభివృద్ధి చేశారని స్పష్టం చేశారు. మల్కాజిగిరి గడ్డపై బీజేపీ అభ్యర్థిని గెలిపించి మల్కాజిగిరి గడ్డ పై బిజెపి కాషాయపు జెండాను రెపరెపలాడించేలా ప్రతి ఒక్కరూ ప్రేమ ఆదరణ చూపాలని ఈటల రాజేందర్ కోరారు. భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి ఈటల రాజేందర్ హెచ్ఎంటి ఆఫీసర్స్ కాలనీ, అల్వాల్ హిల్స్, సాయిబాబా నగర్ కాలనీ, మంజీరా కాలనీ, గంగపుత్ర కాలనీ వాసులతో మమేకమయ్యారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వానికి వచ్చే 400 సీట్లలో మల్కాజ్గిరి నియోజకవర్గం ఉంటుందని కాలనీవాసుల అండదండలు ఉంటాయని ఆయన వివరించారు. ఈ సమావేశంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ, కే సురేందర్ రెడ్డి, ఈ శ్రీనివాస్ రెడ్డి, కమల్ రాజ్, మహేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మహిపాల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, మల్లారెడ్డి, రమేష్ రావు, యాదగిరి, వీరారెడ్డి, శ్యామ్ రావు, స్థానిక నాయకులు మల్లికార్జున గౌడ్, చింతల మాణిక్య రెడ్డి, అజయ్ రెడ్డి, దండగుల వెంకటేష్, గోపి, వినయ్, ఆనంద్, దివ్యారెడ్డి, మోయి సుజాత, స్రవంతి, కరుణశ్రీ, అనురాధ, పద్మిని, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కొండగట్టు 12వ గిరి ప్రదక్షిణ

## పాల్గొన్న బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్



**మల్యాల మార్చి 24(నినాదం న్యూస్)** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ సన్నిధానం చుట్టూ చేస్తున్న గిరిప్రదక్షిణ ఆదివారం ఘనంగా జరిగింది. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సురేష్ ఆత్మరామ్ మహారాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన కొండగట్టు గిరి ప్రదక్షిణ ఆదివారం తో 12 మార్లు పూర్తయింది. ఆదివారం జరిగిన గిరి ప్రదక్షణలో కరీంనగర్ మాజీ ఎంపీ బిఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ పాల్గొని గిరి ప్రదక్షిణ వివరాలను సురేష్ ఆత్మరాం మహారాజ్ ని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో పలువురు ఆధ్యాత్మిక గురువులు, భక్తులు పాల్గొన్నారు.

# చాలా ఇబ్బంది పడ్డ:సమంత



త్వరలో సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ తో అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో సందడి చేయనుంది. టాలీ వుడ్ బ్యూటీ సమంత రూత్ ప్రభు.. ప్రస్తుతం మూవీ లకు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. విజయ్ దేవరకొండ ఖుషీ సినిమా తర్వాత.. మయోసైటిస్ కారణంగా విదేశాల్లో ఫుల్ రెస్ట్ తీసుకుంది సామ్. ఇప్పుడు ఇండియా తిరిగొచ్చేసి.. తన వర్క్ స్టార్ట్ చేసిం ది. వరుస చిత్రాలకు సిద్ధమైనట్లు ఇటీవల చెప్పింది. త్వరలో సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ తో అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో సందడి చేయనుంది. కొద్ది రోజుల నుంచి పాడ్ కాస్ట్ ద్వారా హెల్త్ కు సంబం ధించిన విషయాలు పంచుకుంటోంది హీరోయిన్ సమంత. పలు ఆరోగ్య విషయాల్లో జాగ్రత్తలు చెబు తోంది. మై జర్నీ విత్ ఆటో ఇమ్యూనిటీ పేరుతో ఈ విషయాలను యూట్యూబ్‌లో కూడా పోస్ట్ చేస్తోంది. తాజా పాడ్ కాస్ట్ ఎపిసోడ్‌లో ప్రముఖ న్యూట్రీషనిస్ట్ అల్కోశ్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చింది. ఆ సమయంలో మయోసైటిస్ గురించి మాట్లాడింది. అయితే ఖుషి మూవీ తర్వాత సిటాడెల్ వెబ్ సిరీస్ చేయడానికి తాను ఒప్పుకున్నట్లు సమంత చెప్పింది. షూటింగ్ సమయంలో తాను ఎంతో బాధపడినట్లు తెలి పింది. చాలా యాక్షన్ సీన్స్ ఉంటాయని తెలిసినా ఒప్పుకున్నట్లు పేర్కొంది. కొన్ని యాక్షన్ సన్నివేశాలను షూట్ చేస్తున్నప్పుడు చాలా ఇబ్బందిపడ్డానని చెప్పింది. షూట్ మధ్యలో తన టీమ్ న్యూట్రీషనిస్ట్ కు కాల్ చేసిం దని గుర్తు చేసుకుని ఎమోషనల్ అయింది. ఓసారి సిటాడెల్ సెట్స్‌లో తీవ్ర అస్వస్థతకు గురయ్యానని, మొత్తం టీమ్ అంతా అప్సెట్ అయిందని చెప్పింది సమంత. ఇప్పుడు సిటాడెల్ సిరీస్ కోసం ఎంతో ఎదు రుచూస్తున్నట్లు తెలిపింది. ఇటీవల అమెజాన్ ప్రైమ్ పోస్ట్ చేసిన వీడియోలో అల్ట్రా స్టైలిష్ స్పై గా సమంత అదరగొట్టింది. మెయిన్‌గా యాక్షన్ సీన్స్ లో గన్ పట్టుకొని పోరాడే షాట్స్‌లో సామ్ అదిరిపోయిందని నెటిజన్లు చెబుతున్నారు. కొన్ని సీన్లలో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రాను మించి సామ్.. ఎంతో అందంగా కనిపించిందని అంటున్నారు. సిటాడెల్ ఇంగ్లీష్ వెర్షన్‌లో ప్రియాంక నటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం సిటాడెల్ ఇండియన్ వెర్షన్ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. సమంత ఈ సిరీస్ కోసం మార్షల్ ఆర్ట్స్ కూడా నేర్చుకుంది. రాజ్ అండ్ డీకే దర్శ కత్వం వహించిన ఈ వెబ్ సిరీస్‌లో సమంతతోపాటు బాలీవుడ్ హీరో వరుణ్ ధావన్ నటించారు. మరి ఈ సిరీస్ ఎలాంటి హిట్ అవుతుందో చూడాలి.

# అక్కడ రాశీ చాలా బిజీ గురూ!



టాలీవుడ్ టూ కోలీవుడ్..బాలీవుడ్ రాశీఖన్నా జర్నీ గురించి తెలిసిందే. తొలుత బాలీవుడ్ లోనే లాంచ్ అయినా అక్కడ కలిసి రాకపోవడంతో టాలీవుడ్ కి వచ్చింది. అటుపై కొన్నాళ్ల పాటు ఇక్కడ అమ్మడు బాగానే రాణించింది. కానీ సక్సెస్ లు కన్నా వైఫల్యాలే ఎక్కువ కనిపిస్తాయి. అటుపై కోలీవుడ్ లో కూడా ఇదే తరహా జర్నీని కొనసాగించింది. అందం..అభినయంతో అవకాశాలు అందుకుంది తప్ప! విజయాలు ఎన్ని అంటే? చెప్పలేని సన్నివేశమే ఎదురవుతుంది. రెండేళ్ల క్రితం వరకూ అమ్మడు జర్నీ ఇలాగే సాగింది. అయితే ఇప్పుడు ట్రయాంగిల్ స్టోరీని తెరపైకి తెచ్చింది. ఏ భాషని వదలకుండా మూడు భాషల్లోనూ సినిమాలు చేయడం ప్రారంభించింది. అవకాశం చిన్నదా..పెద్దదా? అన్నది పక్కనబెట్టి ముందు కమిట్ అయిపోతుంది. గత ఏడాది ఒక్క సినిమాతో కూడా ప్రేక్షకుల ముందుకు రాని రాశీఖన్నా కొత్త ఏడాది లో మాత్రం బాగా జోరు పెంచినట్లే కనిపిస్తుంది. మిగతా రెండు భాషలకంటే హిందీలో ప్రత్యేకంగా ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది. ఇటీవలే యోధ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. కానీ ఫలితం ఆశించిన విధంగా రాలేదు. గోద్రా రైలు దహనకాండ నేపథ్యంలో తెరకెక్కిన ది సబర్మతి రిపోర్ట్ లోనూ నటించింది. ఈ సినిమా త్వరలో రిలీజ్ కానుంది. విక్రాంత్ మాస్సే ఇందులో హీరోగా నటించాడు. అలాగే టీఎమ్ ఈ అనే మరో సినిమాలో కూడా నటించింది. ఈ రెండు షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉన్నాయి. వీటిని అమ్మడు సోషల్ మీడియాలో బాగానే ప్రచారం చేస్తోంది. ఏ తెలుగు సినిమాని....తమిళ సినిమాని ప్రచారం చేయనంతగా ప్రత్యేకంగా దృష్టి పెట్టి మరీ తన వ్యక్తిగత ఖాతాల ద్వారా ప్రచారం చేస్తోంది. ఇంకా హిందీలో మరో మూడు సినిమాలకు కమిట్ అయిందని సమాచారం. వాటి అవివరాలు త్వరలోనే రివీల్ చేయనుందిట. తెలుగు..తమిళ్ లో ఓ రెండు సినిమాలు చేస్తోంది. కానీ వాటిని ఎక్కడా ప్రచారం చేయలేదు. దీన్ని బట్టి రాశీఖన్నా దృష్టంతా బాలీవుడ్ సినిమాలపైనే ఉందని మరోసారి స్పష్టమవుతోంది.

## దిల్ అన్న వారసుడు సోలో డేట్ పట్టేశాడుగా



బేబీ సినిమాతో లైమ్ లైట్ లోకి వచ్చిన వైష్ణవి చైతన్య.. ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాత దిల్ రాజు సోదరుడి కుమారుడు, యంగ్ హీరో ఆశిష్ ప్రస్తుతం లవ్ మీ మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. బేబీ సినిమాతో లైమ్ లైట్ లోకి వచ్చిన వైష్ణవి చైతన్య.. ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది. డైరెక్టర్ అరుణ్ భీమవరపు తెరకెక్కిస్తున్న ఈ సినిమాను దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్ పై హర్షిత్ రెడ్డి, హన్షితా రెడ్డి, నాగ మల్లిడి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్ సినీ లవర్స్ ను బాగా ఆకట్టుకున్నాయి. చిత్రంపై భారీ అంచనాలు పెంచాయి. సినిమాలో ఆడియన్స్ ను కట్టిపడేసే స్టోరీ తో పాటు భయాన్ని కలిగించే హారర్ ఎలిమెంట్స్ ఉన్నట్లు టీజర్ చూస్తే అర్థమవుతుంది. ఈ సినిమాతో ప్రేక్షకులకు ఎప్పటికీ మర్చిపోలేని సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ మేకర్స్ ఇస్తారని టీజర్ బట్టి చెప్పవచ్చు. తాజాగా ఈ సినిమా రిలీజ్ గురించి అప్డేట్ ఇచ్చారు. వేసవి కానుకగా ఏప్రిల్ 25వ తేదీన లవ్ మీ మూవీ ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతోపాటు పోస్టర్ ను కూడా రివీల్ చేశారు. అందులో ఆశిష్, వైష్ణవి చైతన్య ప్రేమగా హగ్ చేసుకున్నట్లు కనిపిస్తున్నారు. ఇక దిల్ రాజు వారసుడు సోలో డేట్ పట్టేశాడని, కరెక్ట్ టైమ్ కే వస్తున్నాడని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అయితే ఏప్రిల్ 5వ తేదీన భారీ బడ్జెట్ చిత్రం జూనియర్ ఎన్టీఆర్ దేవర రిలీజ్ కావాల్సి ఉంది. కొన్ని కారణాల వల్ల అక్టోబర్ నెలకు వాయిదా పడింది. దీంతో యువ హీరోలంతా ఆ నెలలో వచ్చేస్తున్నారు. ఏప్రిల్ 5వ తేదీన విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్ రిలీజ్ కానుంది. ఈ సినిమా కూడా దిల్ రాజే నిర్మిస్తున్నారు. అంటే ఒకే నెలలో దిల్ రాజు బ్యానర్ పై రూపొందిన రెండు సినిమాలు వస్తున్నాయన్నమాట.

నినాదం సినిమా

## ఇంతకు మించి దిగజారకండి ప్లీజ్!



సోషల్ మీడియాలో ఈ మధ్య కాలంలో సెలబ్రిటీల గురించి రకరకాల పుకార్లు షికార్లు చేస్తూ ఉన్నాయి. చిన్న విషయాన్ని కూడా చాలా పెద్దగా చేసి చూపించి పుకార్లు అల్లేస్తున్న వారు చాలా మంది ఉన్నారు. ముఖ్యంగా హీరోయిన్స్ సోషల్ మీడియా కారణంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గాలి వార్తలను ప్రచారం చేయడమే పనిగా కొంత మంది సోషల్ మీడియాలో పని చేస్తున్నారు. వారందరికి సీనియర్ హీరోయిన్ మీనా సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఆమె గురించి గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో మరియు కొన్ని మెయిన్ స్ట్రీమింగ్ మీడియాలో కూడా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. భర్తను కోల్పోయిన మీనా ప్రస్తుతం ఒక హీరోతో రిలేషన్ లో ఉందనేది ఆ పుకార్ల సారాంశం. ఆమె రెండో పెళ్లి కి సిద్దం అవుతుంది అని కూడా గత కొన్ని రోజులుగా ఎవరికి ఇష్టం వచ్చినట్లు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయమై ఆమె చాలా సీరియస్ గా స్పందిస్తూ అసహనం వ్యక్తం చేసింది. మీనా మాట్లాడుతూ... డబ్బు కోసం ఎంతకైనా దిగజారుతారా? సోషల్ మీడియాలో కొందరు రోజు రోజుకు దిగజారి ప్రవర్తిస్తున్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఊహించేసుకుంటూ కథనాలు అల్లుతున్నారు. ఇంతకు మించి దిగజారకుండా ఉంటే మంచిది అంటూ ఆమె హెచ్చరించారు. ప్రస్తుతం తాను సింగిల్ మదర్ గానే ఉన్నాను. దేశంలో ఎంతో మంది ఒంటరి మహిళలు ఉన్నారు. ప్రస్తుతం నా తల్లిదండ్రులు, కూతురు భవిష్యత్తు నాకు ముఖ్యం. 2022 లో మీనా భర్త విద్యాసాగర్ మృతి చెందారు. ఆయన మృతి చెందిన సమయంలో కూడా మీనా గురించి సోషల్ మీడియాలో కొందరు తప్పుడు రాతలు రాశారు. ఒంటరి మహిళ పై ఇలాంటి రాతలు ఏమాత్రం సబబు కాదని ఆమె అభిమానులు కూడా మద్దతుగా నిలుస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741